అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
ఆదివారం 17-9-2023
సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 9 సంచిక : 207
Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar
12 పేజీలు + సోపతి (వెబ్‌లో) వెల: 8.00



దేశ రక్షణే కమ్యూనిస్టుల ధ్యేయం

- వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో తన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ ఇండియా కూటమిలో ఉందనే పేరుతో.. కమ్యూనిస్టులతో పొత్తు ధర్మానికి బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు తూట్లు పొడిచారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బీజేపీ ప్రమాదకరంగా పరిణమిస్తున్న దశలో కమ్యూనిస్టుల సహాయంతో మునుగోడు ఎన్నికల్లో గట్టెక్కిన కేసీఆర్ ఆ విషయాన్ని మరిచారన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్ బలోపేతం అవుతున్న దృష్ట్యా బీజేపీకి దగ్గరయ్యేందుకే కమ్యూనిస్టులకు దూరమ య్యారని విమర్శించారు. 'అసెంబ్లీలో నిన్ను రక్షిస్తా.. పార్లమెంట్లో నన్ను రక్షించు' అనే రీతిలో బీజేపీ, బీఆర్ఎస్ ఏకమవుతున్నాయన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో తమ్మినేని ప్రసంగించారు.

మునుగోడు ఎన్నికల ఆసరాతో తెలంగాణలో రాజ్యాధికారం కోసం బీజేపీ వ్యూహం పన్నిందని తెలిపారు. ఈ ప్రమాదాన్ని గుర్తించే కమ్యూనిస్టులు కేసీఆర్ విజ్ఞప్తి మేరకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చారని చెప్పారు. భవిష్యత్తులోనూ ఈ పొత్తు ధర్మాన్ని కొనసాగించాలన్న కేసీఆర్.. ఆ తర్వాత కాంగ్రెస్ ఉన్న ఇండియా కూటమిలో కమ్యూనిస్టులు ఉన్నారనే సాకుతో తమకు దూరమయ్యారని తెలిపారు. కమ్యూనిస్టులకు ఓట్లు, సీట్లు ప్రధానం కాదన్నారు. కేరళలో కాంగ్రెస్‌తోనే కమ్యూనిస్టులు పోరాడు తున్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలో కాంగ్రెస్ కమ్యూనిస్టులతో పొత్తును కాంక్షిస్తోందని చెప్పారు. త్వరలో చర్చలు కొలిక్కి వస్తాయన్నారు.

అఖండ భారత పోరాట స్ఫూర్తిని దెబ్బతీసే సిద్ధాంతం బీజేపీదన్నారు. సనాతన ధర్మాన్ని వదలాలన్న ఉదయనిధి స్టాలిన్‌పై బీజేపీ సాగిస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. సనాతన ధర్మం అంటే మనుధర్మం, కుల ధర్మం అన్నారు. భూమి సమస్య సామాజిక అణచివేత, ప్రజాస్వామ్య హక్కుల హరింపుకు వ్యతిరేకంగా సాగిన పోరాటమే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమన్నారు.

సాయుధ పోరాటంతో బీజేపీకి సంబంధం ఏమిటి? : పోతినేని

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో బీజేపీకి సంబంధం ఏమిటని? సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రశ్నించారు. మత వైషమ్యాల కోసం నీచ ప్రయత్నాలు చేస్తోందన్నారు. సాయుధ రైతాంగ పోరాటాన్ని ముస్లిం రాజుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శిం చారు. 38 ఈ కౌలుదారు చట్టాలు, భూ పంపిణీ తదితర చట్టాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితమేనని చెప్పారు. అంతకు ముందు ఖమ్మం నలు మూలల నుంచి ర్యాలీగా ప్రజలు సభా ప్రాంగణానికి చేరు కున్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) సీనియర్ నాయ కులు పి.సోమయ్య, ఎం.సుబ్బారావు, అఫ్రోజ్ సమీన, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై. విక్రమ్, భూక్యా వీరభద్రం, చింతలచెర్వు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నలుగురు పిల్లలను కాల్వలో విసిరేసిన తల్లి

- ముగ్గురి మృతదేహాలను బయటకు తీసిన స్థానికులు

నవతెలంగాణ- మొఫసిల్

ప్రేమించి పెండ్లి చేసుకున్నారు.. నలుగురు పిల్లలను కన్నారు.. ఆ తర్వాత భార్యాభర్తల మధ్య జరిగిన గొడవలతో విసిగిపోయిన భార్య పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాక.. బయటికెళ్లి నలుగురు పిల్లలను కాలువలో విసిరేసి చంపేసింది. ఈ హృదయ విదారక ఘటన నాగర్‌కర్నూలు జిల్లా బిజినేపల్లి మండలంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

బిజినేపల్లి మండలం మంగనూరు గ్రామానికి చెందిన శరబంద, వసూరతండాకు చెందిన లలిత ఎనిమిదేండ్ల కిందట ప్రేమించి పెండ్లి చేసుకున్నారు. వీరికి మహాలక్ష్మి(5), సాత్విక (4), మంజుల(3), మారుకొండయ్య (ఏడు నెలలు) సంతానం. కాగా, పది రోజుల కిందట దంపతుల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ గొడవ ముదరడంతో భర్త శరబందపై శనివారం బిజినేపల్లి పోలీసు స్టేషన్‌లో లలిత ఫిర్యాదు చేసింది. అనంతరం స్టేషన్ నుంచి బయటకొచ్చిన లలిత నలుగురు పిల్లలతో కలిసి బిజినేపల్లి మండల కేంద్రానికి సమీపంలోని ఎంజీకేఎల్ఐ కాల్వ వద్దకు వెళ్లింది. పిల్లలను ఆ కాల్వలో విసిరేసింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే కాల్వలోకి దూకి పిల్లల కోసం గాలింపు చేపట్టారు. కానీ లాభం లేకపోయింది. ముగ్గురు చిన్నారులు మహాలక్ష్మి, సాత్విక, మంజుల మృతదేహాలు లభ్యమయ్యారు. ఏడు నెలల పిల్లాడి ఆచూకీ దొరకలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏ పార్టీ చేయని విధంగా పార్టీ సభ్యులకు ఇన్సూరెన్స్ : పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో ఏ రాజకీయ పార్టీ అమలు చేయని విధంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ సభ్యులకు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టారని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబాలకు శనివారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిదేండ్లుగా ప్రాణాలు కోల్పోయిన వేలాది పార్టీ సభ్యుల కుటుంబాలకు రూ.రెండు లక్షల చొప్పున అందించినట్టు తెలిపారు. సభ్యుల ఇన్సూరెన్స్ కోసం రూ.100 కోట్లను బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం ద్వారా చెల్లించిందని తెలిపారు. ఆయా వర్గాల వారీ కోసం కూడా బీమా పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 60 లక్షల మంది సభ్యుల కోసం 2023-24 ఏడాదికి రూ.25.54 కోట్లు ప్రీమియం చెల్లించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్సురెన్స్ ఇన్ ఛార్జీ సోమ భరత్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, అజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





దళిత సమస్యలపై

డిసెంబర్ 4న పార్లమెంట్ మార్చ్

దేశవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరణ

- వ్యవసాయ కార్మిక, దళిత సంఘాల నేతల పిలుపు



న్యూఢిల్లీ: దేశంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై డిసెంబర్ 4న పార్లమెంట్ మార్చ్‌కు వ్యవసాయ కార్మిక, దళిత సంఘాల నేతలు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఆగస్టు 26, 27తేదీల్లో జరిగిన నేషనల్ దళిత్ సమ్మిట్ రూపొందించిన మ్యానిఫెస్టోను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరిస్తామన్నారు. అన్ని రాష్ట్రాల్లో రాష్ట్ర స్థాయి సదస్సులు నిర్వహించాలని అన్నారు. శనివారం నాడిక్కడ ఏఐఏడబ్ల్యుయూ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నేతలు దళిత్ సమ్మిట్ ఆమోదించిన డిక్లరేషన్‌ను విడుదల చేశారు. ఏఐఏడబ్ల్యుయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. విజయరాఘవన్, బి.వెంకట్, దళిత్ శోషణ్ ముక్తి మంచ్ ఉపాధ్యక్షురాలు సుభాషిణి అలీ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని ప్రతి రంగంలో దళితులపై జరుగుతున్న దాడులను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ముఖ్యమైన అంశంగా లేవనెత్తుతామని తెలిపారు. సంక్షేమ పథకాలను ధ్వంసం చేస్తూ ప్రయివేటీకరణ విధానాల అమలు వేగాన్ని పెంచిన మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలు దళిత వర్గాలను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయన్నారు. దేశంలో వ్యవసాయ కూలీల్లో 60 శాతం మంది దళితులేనని, భూమిలేని వ్యవసాయ కార్మికులను మోడీ ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తున్నదని అన్నారు. ఉపాధి హామీ పథకానికి ఆటంకం కలిగిస్తున్నదని, బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలవల్ల ఉన్నత విద్యారంగంలో దళిత విద్యార్థులు తీవ్ర వేధింపులను ఎదుర్కోవాల్సి వస్తున్నదని విమర్శించారు. దళితులు, ఇతర పేద వర్గాలకు నూతన జాతీయ విద్యా విధానం విద్యావకాశాలను మరింత దూరం చేస్తుందని, మనువాదం, హిందూయిజంపై ఆధారపడిన బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపు నిచ్చారు. దేశంలోని దళితుల డిమాండ్లను ఉమ్మడి ఎజెండాగా రూపొందించాలని కూడా హైదరాబాద్ సదస్సు నిర్ణయించిందన్నారు. కుల గణన కోసం డిమాండ్ బలంగా పెరుగుతుందని, మిగులు భూమిని దళితులకు పంచాలని డిమాండ్ చేశారు. దళితులకు కేటాయించిన భూమిలో ఆక్రమణలపై విచారణ జరిపి రికవరీ చేసేందుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో కమిషన్‌ను నియమించాలని నాయకులు డిమాండ్ చేశారు.

విలేఖరుల సమావేశంలో డీఎస్ఎంఎం ప్రధాన కార్యదర్శి రామచంద్రడోమ్, గుల్జార్ సింగ్ గోరియా (బీకేఎంయూ), ఎస్. సాయి బాలాజీ (ఏఐఏఆర్ఎల్ఏ), రామ్ మూర్తి (ఏఐడీఆర్ఎం), అసిత్ గంగూలీ (ఏఐఎస్‌కేఎస్), ధర్మేందర్ (ఏఐఏకేఎస్ యు), ఆదికందా (ఎన్సిడిహెచ్ఆర్), విక్రమ్ సింగ్ (ఏఐఏడబ్ల్యుయూ) తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచేలా ..

నేడు తుక్కుగూడ రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో కాంగ్రెస్ విజయ భేరీ సభ

- వేదికపై సీడబ్ల్యూసీ సభ్యులు, అగ్రనాయకులు
- 50 ఎకరాల్లో సభ ప్రాంగణం, 100 ఎకరాల్లో పార్కింగ్, 5 ఎకరాల్లో మూడు సభావేదికలు
- 700 మంది పోలీసులతో భారీ బందోబస్తు
- టీపీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ నిర్వహించే విజయభేరి సభ వేదిక కాంగ్రెస్ చరిత్రలోనే నిలిచిపోనుంది. ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో సీడబ్ల్యూసీ, ఏఐసీసీ సభ్యులు ఒకే వేదికపై కూర్చున్న సందర్భాలు లేవు. ఈ అద్భుత ఘట్టానికి రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో నిర్వహించే విజయభేరి సభ వేదిక కానుంది. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, యువ నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఒకే వేదికపై కన్పించనున్నారు. సుమారు 50 ఎకరాల్లో సభ ప్రాంగణం, వంద ఎకరాల్లో పార్కింగ్, ఐదెకరాల్లో మూడు సభావేదికలు ఏర్పాటు చేశారు. టీపీసీసీ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఈ సభకు భారీ సంఖ్యలో జన సమీకరణ చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ అగ్ర నాయకులు సమాయత్తం చేశారు. ఈ సభ వేదికగా ఆరు గ్యారంటీలను సోనియా గాంధీ ప్రకటించనున్నారు. అవి ఏంటివి అనే దానిపై రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

సీడబ్ల్యూసీ నేతలతో పాటు నలుగురు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, పీసీసీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నేతలు ఇప్పటికే నగరానికి చేరుకున్నారు. సీడబ్ల్యూసీ సమావేశాలకు హాజరైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ముఖ్య నేతలకు శంషాబాద్ విమానాశ్రయంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఏఐసీసీ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, ఇతర సీనియర్ నాయకులు ఘనస్వాగతం పలికారు. వీరంతా ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రత్యేక బస్సులో ర్యాలీగా తుక్కుగూడ సభాస్థలికి చేరుకోనున్నారు. సభకు వచ్చే ముఖ్య నేతలకు దారి పొడవునా ఘన స్వాగతం పలకాలని పార్టీ నాయకులు నిర్ణయించారు. దీనికి తగ్గ ఏర్పాట్లు చేయాలని కింది స్థాయి నాయకులు ఆదేశాలు ఇచ్చారు.

5 ఎకరాల్లో వేదిక.. 500 మందికి అవకాశం

సభ ప్రాంగణంలో ప్రధానంగా మూడు వేదికలు ఏర్పాటు చేశారు. ప్రధాన వేదికపై సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక సహా హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్‌సింగ్ సుఖు, కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ భగేల్‌తో పాటు 84 మంది సీడబ్ల్యూసీ సభ్యులు, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కూర్చుంటారు. సభ ప్రాంగణానికి కుడి వైపున ఏర్పాటు చేసిన వేదికపై కేంద్ర మాజీ మంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, పీసీసీ అధ్యక్షులు కూర్చోను న్నారు. ఎడమ వైపున ఏర్పాటు చేసిన మూడో వేదికపై డీసీసీలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కళాకారులకు కేటాయించారు. ఈ మూడు వేదికల పై సుమారు 500 మందికి పైగా ముఖ్య నేతలు ఉంటారు. కార్యకర్తలకు సోనియా గాంధీ అభివాదం చేసేందుకు ప్రధాన వేదిక నుంచి మీడియా గ్యాలరీ వరకు సుమారు 600 ఫీట్ల పొడవు ర్యాంపు ఏర్పాటు చేశారు. వర్షానికి వేదిక కుంగిపోకుండా కింది భాగంలో కాంక్రీట్ వేశారు. సభా వేదికపై సోనియా, రాహుల్, ఖర్గే సహా తెలంగాణ నుంచి టీపీసీసీ చీఫ్ రేవంత్, సీఎల్పీ నేత భట్టి విక్రమా ర్కలు మాత్రమే ప్రసంగించే అవకాశం ఉన్నట్టు సమాచారం.

సోనియాగాంధీని సన్మానించనున్న నాయకులు

ప్రత్యేక తెలంగాణ కలను సాకారం చేసిన సోనియాగాంధీ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఈ సభ వేదికపై పార్టీలకు అతీతంగా ఆమెను ఘనంగా సన్మానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ నాయకులు, విద్యార్థి సంఘాలు, జేఏసీ నాయకులు, పలు ఇతర పార్టీల నాయకుల ఆధ్వర్యంలో సోనియా గాంధీని సత్కరించనున్నట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

700 మందితో బందోబస్తు

సభ ప్రాంగణం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. సభకు కాంగ్రెస్ ముఖ్య నేతలంతా హాజరు కానుండటంతో పోలీసులు అప్రమత్తమ య్యారు. ఇప్పటికే ఆ సభా ప్రాంగణాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

తుక్కుగూడకు వచ్చి, వెళ్లే నాలుగు ప్రధాన రహదారులపై భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముగ్గురు డీసీపీలు, ఐదుగురు అదనపు డీసీపీలు, ఎనిమిది మంది డీఎస్పీలు, 27 మంది సీఐలు, 61 మంది ఎస్ఐలు, 600 మంది కానిస్టేబుల్స్ విధులు నిర్వహించనున్నారు.

అసోం సీఎం భార్యకు అడ్డగోలుగా లబ్ది

- కేంద్ర పథకం కింద రూ.10 కోట్ల సబ్సిడీ
- హిమంత రాజీనామాకు ప్రతిపక్షాల డిమాండ్

గువహటి : బీజేపీ అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తన భార్యకు ఆయాచిత లబ్ధి కలిగించే నిర్ణయాలు తీసుకోవడం రాష్ట్రంలో చర్చనీయాంశమైంది. కేంద్ర ప్రభుత్వ పథకం కింద రినికి భుయాన్ శర్మ రూ.10కోట్లు సబ్సిడీ పొందారు. దాంతోపాటు నాగన్ జిల్లా కలియాబార్ ఏరియాలో వంద బీఘాలకు పైగా భూమిని వ్యవసాయ భూమిగా కొనుగోలు చేసి, పారిశ్రామిక భూమిగా మార్చుకుని కోట్లాది రూపాయల ప్రయోజనం పొందారు. స్థానిక మీడియాలో ఇందుకు సంబంధించిన కథనం ప్రచురితమైంది. రినికి భుయాన్ శర్మ నేతృత్వంలోని ప్రైడ్ ఈస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.10 కోట్ల ప్రభుత్వ సబ్సిడీని పొందింది. కలియాబార్ ఏరియాలో మరో 50 బీఘాల స్థలాన్ని కూడా ఆమె పొందారు. ఇదంతా జరిగింది 2022లో. అప్పుడు ఆ భూమిని వ్యవసాయ భూమిగా వర్గీకరించారు. ఆ తర్వాత ఆ భూమి కేటగిరీ పారిశ్రామిక భూమిగా మారిపోయింది.

సీలింగ్ చట్టం కింద ఒక వ్యక్తి లేదా కంపెనీ 49.5 బీఘాల కన్నా వ్యవసాయ భూమిని కలిగివుండరాదని క్రాస్ కరంట్ రిపోర్ట్ పేర్కొంది. పైగా ఈ ఏడాది జులై 1న మరో 56 బీఘాల భూమిని ముఖ్యమంత్రి భార్య కొనుగోలు చేశారు. రినికి శర్మ నేతృత్వంలోని మీడియా హౌస్ వంద బీఘాలకు పైగా భూమిని కొనుగోలు చేయడమే కాకుండా ఆ ప్రాంతంలో అగ్రో పరిశ్రమను నెలకొల్పుతున్నామంటూ ఆహార ప్రాసెసింగ్ శాఖ నుంచి రూ.10 కోట్లు సబ్సిడీకూడా పొందింది. కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ దీని గురించి ట్వీట్ చేయడంతో ఈ వివాదం బయటకు వచ్చింది. కేంద్ర సబ్సిడీ కింద రూ.10కోట్లు అందుకోవడానికి సంబంధించిన పత్రాన్ని కూడా ఆయన చూపించారు. కేంద్ర ప్రభుత్వం నుండి తాము ఎలాంటి సబ్సిడీ పొందలేదని ముఖ్యమంత్రి చెబుతూ వచ్చారు. పైగా ఈ ఆరోపణలు రుజువైతే ఆ మరుసటి రోజే రాజీనామా చేస్తానని అన్నారు. తొలుత స్థానిక మీడియా ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. రాన్రానూ పెద్ద వివాదంగా మారడంతో ఇక దానిపై దృష్టి పెట్టింది.

రూ.10 కోట్ల పరువు నష్టం దావా వేస్తా : రినికి శర్మ

కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, బిజెపి ఎంపి దాస్ పేర్లు కూడా పెట్టండి : గొగోయ్

ఈలోగా గౌరవ్ గొగోయ్ చేస్తున్న రగడకు ఆయనపై రూ.10 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని రినికిశర్మ హెచ్చరించారు. అదే గనుక జరిగితే ఆ పరువు నష్టం దావా పత్రంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, అస్సాం బిజెపి ఎంపి పల్లవ్‌లోచన్ దాస్‌ల పేర్లు కూడా పెట్టాల్సిందిగా గొగోయ్ కోరారు. పార్లమెంట్‌లో దాస్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ గోయల్ ఈ విషయాన్ని బయటపెట్టారని తెలిపారు.

ఆదివాసీల పేరుతో ఆస్తుల విస్తరణ ?

ఆదివాసీల పేరుతో ఆస్తులను విస్తరించుకోవాలని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ భావిస్తున్నారని అంకాలిక్ గణమోర్చాకు చెందిన రాజ్యసభ సభ్యుడు అజిత్ భుయాన్ విమర్శించారు. అక్కడ వున్న ముస్లిములతోపాటు హిందువులు, గిరిజనులు అందరినీ బలవంతంగా తరలించి, తన కుటుంబ సభ్యుల ఆస్తులను విపరీతంగా పెంచుకున్నారని చెప్పారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా తరలింపులు వుంటే ఆమోదయోగ్యమే కానీ హిమంత ప్రభుత్వం న్యాయానికి సంబంధించిన అన్ని చట్టాలను దారుణంగా ఉల్లంఘించిందన్నారు. హిమంత సిఎం అయ్యాకా... ఆయన ఆస్తులు కలియాబార్‌లోనే కాకుండా అనేక ప్రదేశాల్లో రిసార్ట్‌లు, వాణిజ్య సముదాయాలు, టీతోటలు విపరీతంగా పెరిగాయని చెప్పారు. గౌహతి హైకోర్టుతోసహా ప్రభుత్వ కార్యాలయాలను ఉత్తర గౌహతికి మార్చాలని ప్రతిపాదించారని చెప్పారు. ఆ ప్రాంతాన్ని అర్బన్ సెక్టార్‌గా వర్గీకరించారని, తమ కుటుంబ లబ్దికోసమే సిఎం ఇదంతా చేస్తున్నారని చెప్పారు.

అసెంబ్లీలో చర్చకు స్పీకర్ నిరాకరణ... ప్రతిపక్షాల వాకౌట్

సిఎం భార్యకు ఆయాచిత లబ్దికి సంబంధించి వచ్చిన కథనాలపై చర్చించాలంటూ ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును 14న స్పీకర్ బిశ్వజిత్ డైమరీ నిరాకరించారు. దీనిని నిరసిస్తూ అస్సాం అసెంబ్లీ నుంచి ప్రతిపక్ష కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, స్వతంత్ర ఎమ్మెల్యే అఖిల్ గొగోయ్, సిపిఎం ఎమ్మెల్యే మనోరంజన్ తాలూక్దార్ వాకౌట్ చేశారు.

సీఎం రాజీనామా చేయాలి : కాంగ్రెస్ ఎంపీ

ఈ సబ్సిడీ వివాదంపై ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ సబ్సిడీలనేవి వాస్తవంగా అవసరమున్న రైతులకు, స్థానిక పారిశ్రామికవేత్తలకు అందజేయాలి, కానీ ఇక్కడ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులే తీసుకున్నారని ఆయన విమర్శించారు.

కార్మికులందరి నినాదం 'ఐక్యత- పోరాటం'

రాష్ట్రవ్యాప్తంగా టీఎస్ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) నినాదం 'ఐక్యత-పోరాటం' అనేది ఇప్పుడు కార్మికులందరి నినాదంగా మారిందని ఆ సంఘం రాష్ట్ర కమిటీ తెలిపింది. శనివారం ఎస్‌డబ్ల్యూఎఫ్ 45వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. అన్ని ఆర్టీసీ డిపోలు, యూనిట్ల వద్ద సంఘం పతాకాన్ని నాయ కులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐక్య కార్మికో ద్యమ నిర్మాణంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ కృషిని ప్రస్తావిం చారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ వ్యవస్థాపకులు, మాజీ రాష్ట్ర కార్యదర్శి వీ రాములు వనపర్తి డిపో వద్ద పతాకావి ష్కరణ చేసారు. నూతన ఆర్థిక విధానాల అమలుకు వ్యతిరేకంగా, ఆర్టీసీ పరిరక్షణ కోసం 2001 లో 24 రోజుల సమ్మె, 2005లో జరిగిన ఐదు రోజుల సమ్మె, అంతకు ముందే జరిగిన రాయలసీమ సమ్మె, కరీంనగర్ జోన్ సమ్మెల్లో ఎస్‌డబ్ల్యూఎఫ్ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ విశేష కృషి ఫలితంగా, కార్మికుల ఒత్తిడిలో నుంచే 2019లో 55 రోజుల చారిత్రాత్మక సమ్మె జరిగిందని గుర్తు చేసారు. ప్రభుత్వంలో టీఎస్ ఆర్టీసీ విలీనం, దానికి ముందు పరిష్కరించాల్సిన కార్మిక సమస్యలపై ఎస్‌డబ్ల్యూఎఫ్ ఎప్పటిక ప్పుడు గళమెత్తుతూ, కార్మికుల్ని చైతన్యవం తుల్ని చేస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వీఎస్ రావు తెలిపారు. ఫెడరేషన్ ఉపాధ్యక్షులు బిక్షపతి తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ఎదుట పతా కావిష్కరణ చేశారు. సీఐటీయూ నాయకులు సుధా కర్, సోమన్న, ఏఐఆర్ టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, ఎస్‌డబ్ల్యూఎఫ్ కోశాధికారి గంగాధర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం... జనస్వరం


www.navatelangana.com

నవతెలంగాణ

ఆదివారం 17-9-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 207 | Published from Rangareddy, Hyderabad, Khammam, Karimnagar | 12 పేజీలు + సోపతి (వెబ్‌లో) | వెల : 8.00





దేశ రక్షణే కమ్యూనిస్టుల ధ్యేయం

భారత స్ఫూర్తికి బీజేపీ విఘాతం

- సనాతన ధర్మం అమలే దాని లక్ష్యం
- 'ఇండియా' సాకుతో పొత్తు ధర్మానికి కేసీఆర్ తూట్లు
- బీజేపీకి దగ్గరయ్యేందుకే..కమ్యూనిస్టులకు దూరం
- వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

వివరాలు 2లో..

పాలమూరుకు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలు ప్రారంభం

కృష్ణా జలాలు

నార్లాపూర్ పంపుహౌస్ వద్ద మోటార్లను ఆన్‌చేసిన సీఎం కేసీఆర్

తెలంగాణ సిద్ధించిన నాడు నా మనసు ఎంత పులకరించి పోయిందో.. ఈ రోజు పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు పైకి ఉబికి వస్తుంటే అంతే పులకరించిపోయిందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. సెప్టెంబర్ 16 సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని అన్నారు. తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నీటి ఎత్తిపోతలను సీఎం కేసీఆర్ శనివారం ప్రారంభించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. సీఎం కేసీఆర్ నార్లాపూర్ పంప్‌హౌస్ వద్ద 145 మెగావాట్ల సామర్థ్యమున్న మోటర్లను కంప్యూటర్‌పై మీట నొక్కి ఎత్తిపోతలను ప్రారంభించారు. అనంతరం అంజనగిరి రిజర్వాయర్‌లోకి చేరిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జలహారతి పట్టారు.

- గత పాలకుల వైఫల్యమే పాలమూరు వెనుకబాటు అని విమర్శ
- కృష్ణా వాటా తేల్చమని మోడీనడగాలని వ్యాఖ్య
- కొల్లాపూర్, మహబూబ్‌నగర్‌కు వరాల జల్లు

వివరాలు 11లో







చరిత్రా చైతన్యం

ప్రజా ఉద్యమ చరిత్ర ఎప్పుడూ చైతన్యాన్ని నింపుతూనే ఉంటుంది. ఎందుకంటే అది దుర్మార్గంపై, దోపిడీపై, అన్యాయంపై తిరగబడే పోరాట చరిత్ర కావున. ఒక సంఘటితమైన జన సమూహపు సజీవ సంఘర్షణాంశం కనుక. బతుకు పోరాట మెప్పుడూ ప్రేరణాత్మకమే. అసలు చరిత్రంతా పోరాటాల ఫలితంగా ఏర్పడినదే. అందుకే సెప్టెంబర్ 17 వినపడగానే ఒక మహోత్తర ప్రజా సమరగాథ ప్రతిధ్వనిస్తుంది. అందుండి విద్యుత్తులా చైతన్యం మన హృదయంలోకి ప్రవహిస్తుంది. తమను తాము విముక్తం చేసుకోవటానికి సాయుధ పోరాటంలోకి ప్రజలు దుమికిన చారిత్రక ఘటనా జ్ఞాపిక అది. 'ఒక వ్యక్తిని మరొక వ్యక్తీ, ఒక జాతిని వేరొక జాతీ పీడించే సాంఘిక ధర్మం ఇంకానా? ఇకపై సాగదు' అంటూ మార్క్స్ సిద్ధాంతం ఆచరణాత్మకంగా రుజువు చేసిన పోరాటపు ఆనవాలు అది. సాంస్కృతిక అణచివేతపై ఎగసిన నిరసన, తిరుగుబాటుతో ఆరంభమై, దోపిడీపై సాయుధ పోరుగా పరిణమించిన సామాన్యుల చరిత్ర అందించే చైతన్యాలు కూడా. అలాంటి చరిత్రను మసిపూయాలని యత్నిస్తే వాస్తవాలు తూటాలై పేలుతాయి. వక్రబుద్ధులను దునుమాడుతాయి.

ప్రపంచ చరిత్రలోనే అరుదైన పోరాటంగా పేరొందిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, 1940కు ముందు భారతదేశంలో ఎక్కడా జరగని మహోత్తర విప్లవ పోరాటం. ఇది మొదట భాషా సాంస్కృతిక ఉద్యమంగా ఆరంభమయింది. తమ సంస్కృతీ పరమైన భాష, విద్య, సంప్రదాయాలు, జీవన విధానంలోని వ్యవహారాలు అణచివేయబడటంతో, వాటి పరిరక్షణకు తెలంగాణ నేల తిరుగుబాటుకు బీజం వేసింది. ఈ సాంస్కృతిక చైతన్యోద్యమం భూమి సమస్యను తీసుకుని 'దున్నేవాడికే భూమి' నినాదంతో భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు జెండాను ఎగరవేసింది. ఇది భారతదేశంలోని వర్గ సమస్యను ప్రధాన ఎజెండాలోకి తీసుకువచ్చింది. భారతావని సాధించాల్సిన విప్లవ కార్యాచరణకు ప్రాతిపదికను ఏర్పరచింది. అశేష ప్రజానీకంలో విప్లవ చైతన్యాన్ని నింపి, దిశానిర్దేశం చేసింది. భాషా సాంస్కృతిక ఉద్యమంగా మొదలైన ఈ ఉద్యమం, విప్లవోద్యమంగా మారటంలో కమ్యూనిస్టులు నిర్వహించిన పాత్ర ప్రధానమైనది. చరిత్ర విస్మరణకు తావులేనిది. ఈ రోజు ఎవరు ఎన్ని తీరులుగా దాన్ని వివరించాలనుకున్నా ఎర్రని జెండా రెపరెపలే చరిత్ర పొడుగునా త్యాగాలనద్దుకుని మెరుస్తాయి. సామాన్యుడు సాయుధుడై యోధుడై నిలిచినా, మట్టి చేతుల మనుషులు మహారచయితలుగా ఉద్యమానికి ఉత్తేజాన్ని నింపినా అది అరుణ పతాకకు మాత్రమే సాధ్యమయిన పని. అందుకే 'నీ బాంచన్ కాల్మొక్తా' అన్న అణగారిన వర్గాలు నీ గోరీ కడ్తం కొడకా అని నినదించగలిగారు.

ప్రజలను కదిలించడానికి, చైతన్య పరచడానికి సాంస్కృతికమైన అంశాలు చాలా ఉపయోగపడతాయని ఈ పోరాటం ద్వారా మనం తెలుసుకోవచ్చు. వర్గ పోరాటాన్ని విజయవంతంగా ముందుకు తీసుకుపోవటానికి సాంస్కృతిక అంశాలను జోడించాల్సిన అవశ్యకత నేడు చాలా ఉన్నది. తెలంగాణ సాయుధ పోరాటంలో సకల జనులను కదిలించడానికి ముందు ఈ సాంస్కృతిక ఉద్యమం చాలా పాత్ర నిర్వహించింది. 'ఆంధ్ర మహాసభ' ఒక విశాల ప్రాతిపదికన ప్రజలను జాగరూకపరిచిన సంస్థగా నిలిచింది. నైజాం పాలనలో అందరికీ విద్య అందుబాటులో లేదు. అక్షరాస్యత కేవలం 5శాతం మాత్రమే. ఉర్దూ ఆధిపత్యం రుద్దబడింది. అందుకే గ్రంథాలయోద్యమం, భాషా ఉద్యమం ప్రజలను కదిలించింది. రావిచెట్టు రంగారావు కొమర్రాజు లక్ష్మణరావు, వెంకట రంగారావులు, సురవరం ప్రతాపరెడ్డి, కొండా వెంకటరంగారెడ్డి, మాడపాటి హనుమంతరావులు ఈ కృషిలో ముందున్నారు. 1930లో ఏర్పడిన ఆంధ్రమహాసభ, 1944లో రావినారాయణరెడ్డి అధ్వర్యంలో భువనగిరిలో జరిగిన సభ సాయుధ పోరాట చైతన్యాన్ని పొందింది. ఆనాడు జానపద కళలు, సామాన్య కళారూపాలే ప్రజా ఉద్యమానికి, విప్లవ ప్రచారానికి దోహదం చేశాయి. అందులో పాట ప్రధాన ఆయుధంగా తెలంగాణ సాయుధ పోరులో నిలిచింది. ఒక చేతితో గన్నూ, పెన్నూ పట్టిన రచయితలు ఎందరో ప్రజలను ఉత్తేజ పరిచి ఉద్యమంలోకి ప్రేరేపించారు. యాదగిరి, తిరునగరి, సుద్దాల హనుమంతు, మఖ్దూం మొహియుద్దీన్ లాంటి కలం యోధులు ఎందరో... జైలు గోడలపైనే నిజాము నిరంకుశత్వాన్ని ఎదిరించిన దాశరథి, వట్టికోట, ప్రజల జీవనాన్ని బాధలను నాటకం చేసిన సుంకర, వాసిరెడ్డి, కొన్ని ఉదాహరణలు మాత్రమే. ప్రపంచ కవులను, కళాకారులను ప్రేరేపించిన పోరాటం ఇది. ఆరుద్ర 'త్వమేవాహం', సోమసుందర్ 'వజ్రాయుధం', దాశరథి 'అగ్నిధార' కావ్యాలను చదువుతుంటే, హరీంద్రనాథ్ చటోపాధ్యాయ పద్యాలను ఉచ్చరిస్తుంటే తెలుస్తుంది సమర తెలంగాణకు సారథులెవ్వరనేది. ఫకీరు సాబు కళారూపంలో బందగీ చరిత్రను విను, 'వేయ్, వేయ్, దెబ్బకు దెబ్బ' అనే సుద్దాల గానం చేసి పల్లవిని అడుగు ఈ నేలను పొంగిన చైతన్యమెవ్వరిదని. ఇప్పటికీ తెలంగాణ వారసత్వంగా మనలోకి ప్రవేహించేది చైతన్యధారనే. అందుకు కారణం వీర తెలంగాణ విప్లవ పోరాటమే.

సంపాదకీయం

సాయుధ పోరాట లక్ష్యం ఇంకా మిగిలేవుంది...

హైదరాబాద్ సంస్థాన విలీనం లేక విమోచనతో గానీ ఏమాత్రం సంబంధం లేని సంఘ్ పరివార్, దాని రాజకీయ సంస్థ అయిన బీజేపీ 'విమోచనదినం' గురించి అదేపనిగా గొంతుచించుకుంటున్నాయి. సెప్టెంబర్ 17 గురించి వీరు చేస్తున్న హడావిడి జుగుప్స కలిగిస్తున్నది. ఎవరినుండి ఎవరు విమోచన పొందారు? విమోచన ఉద్యమానికి పూనుకున్నవారెవరు? దానికి త్యాగాలు చేసినవారెవరు? అని అంటే గుటకలు మింగుతాయి. వారివద్ద ఒక్కటే సమాధానం ఉంటుంది. నిజాం నవాబు ముస్లిం కాబట్టి, సంస్థానంలోని ప్రజలు అత్యధికులు హిందువులు కాబట్టి, సెప్టెంబరు 17న నిజాం పాలన అంతమయినందున ముస్లిం రాజు నుండి హిందూ ప్రజలకు విమోచన జరిగినట్లు చెపుతున్నది. ఇది ఎంత చవకబారు వాదనో వేరే చెప్పనవసరం లేదు. ఆగస్టు 15 రోజును ఇంగ్లండు రాణి విక్టోరియా పాలననుండి హిందూ ప్రజలు విమోచన పొందిన దినంగా ప్రకటిస్తే ఎంత వికృతంగా ఉంటుందో తెలంగాణ విమోచన గురించి బీజేపీ వాదన కూడా అలాగే ఉంది.

ఫ్యూడల్ నైజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రను అంగీకరించడానికి బీఆర్ఎస్‌కుగాని, కాంగ్రెస్‌కుగాని ఇష్టంలేదు. అవి భూస్వాములకు వత్తాసునిచ్చే పార్టీలు. పోరాట కాలంలో గ్రామసీమలలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్‌దార్ల భూములు వేల ఎకరాలను తీసి రైతాంగానికి కమ్యూనిస్టులు పంచిపెట్టారు. కౌల్దార్ల బేదఖళ్ళను అరికట్టారు. వెట్టిచాకిరీని తుదముట్టించారు. ఆడబాపలు, దేవదాసీ వ్యవస్థలను తుదముట్టించారు. కులవివక్షను అడ్డుకున్నారు. ప్రజా ఉద్యమానికి భయపడి పట్టణాలకు పారిపోయిన భూస్వాములు టోపీలు మార్చి సెప్టెంబర్ 17 తర్వాత ధైర్యం తెచ్చుకుని, మిలిటరీ సహాయంతో రైతులనుండి భూమిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు గ్రామాలకు వచ్చారు. రైతాంగం సాధించుకున్న హక్కుల రక్షణ కోసం కమ్యూనిస్టులు 1951 దాకా ప్రతిఘటన కొనసాగించారు. వారి సహాయంతో రైతులు ప్రతిఘటించారు. బడా భూస్వాముల నుండి లక్షలాది ఎకరాలను కాపాడుకోగలిగారు.

సెప్టెంబరు 17న ప్రధాన రాజకీయ పార్టీలన్నీ సభలు, ఇతర కార్యక్రమాలు జరపడానికి సన్నద్ధం అవుతున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ రోజును జాతీయ సమైక్యదినంగా విస్తృతంగా వేడుకలు జరపాలని పిలుపు నిచ్చింది. విమోచన దినోత్సవం పేరుతో బీజేపీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యఅతిథిగా బహిరంగసభను నిర్వహించనున్నది. కాంగ్రెస్ పార్టీ కూడా ఇదేరోజు ఎన్నికల శంఖారావంగా భారీ సభ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నది. ఈ సభలో సోనియాగాంధీ తదితర నాయకులు పాల్గొంటారని ప్రకటించింది. ఈ పార్టీలు ఇంత హడావుడి చేయడం వెనక నైజాం ఫ్యూడల్ పాలన నుండి తెలంగాణకు విముక్తి జరిగిన సందర్భాన్ని నెమరు వేసుకోవడం కన్నా, రాబోయే శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందాలన్న యావ ఎక్కువగా కనిపిస్తున్నది. అందుకే ఈ పార్టీలు ఎవరి రాజకీయ, ఎన్నికల అవసరాలకు తగినట్టు వారు సెప్టెంబరు 17 చారిత్రాత్మక సందర్భాన్ని వ్యాఖ్యానిస్తూ, వక్రీకరిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఇందులోను బీజేపీ, సంఘ్ పరివార్ శక్తులు ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత ప్రజాపోరాటానికి మతం రంగు పులిమి దానిని ముస్లిం రాజుకు వ్యతిరేకంగా హిందువులు చేసిన తిరుగుబాటుగా అబద్దాలతో, వక్రీకరణతో చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. వీటికి భిన్నంగా కమ్యూనిస్టులు మాత్రమే నిజాం పాలన నుండి హైదరాబాద్ రాజ్య విముక్తి కోసం జరిగిన వీరోచిత రైతాంగ పోరాట వారసత్వాన్ని, వాస్తవాలను ప్రజల ముందుంచుతున్నారు.


బి.వి. రాఘవులు

సెప్టెంబరు 17ను విలీనదినమని, విమోచనదినమని, నవాబు లొంగిపోయిన దినమని... ఎవరి దృక్పథాలను, అవసరాలను బట్టి వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ వ్యాఖ్యానాలన్నింటిలో కొన్ని వాస్తవాలు ఉండవచ్చు. సెప్టెంబర్ 17న నైజాం సైనికులు యూనియన్ సైన్యాలకు లొంగిపోయాయి. హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం జేయడానికి నిజాం అంగీకరించాడు. ఆ రకంగా నిజాం పాలననుండి హైదరాబాద్ ప్రజలకు విమోచన కలిగింది. ఈ వివరాలతో ఎవరికీ పేచీ ఉండదు. ఈ వివరాలు మాత్రమే ప్రస్తావించుకుంటే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గొప్పతనాన్ని మరుగుపరిచే ప్రయత్నమే అవుతుంది. ఇంకాస్త ముందుకుపోయి బీజేపీ, సంఘ్ పరివార్ శక్తులు సెప్టెంబర్ 17 ప్రత్యేకతను ఆసరా చేసుకుని చేస్తున్న దుష్ప్రచారాలు, వక్రీకరణలు తెలంగాణ రైతాంగ త్యాగాలను అవమానపరుస్తున్నాయి.

హైదరాబాద్ సంస్థాన విలీనం లేక విమోచనతో గానీ ఏమాత్రం సంబంధంలేని సంఘ్ పరివార్, దాని రాజకీయ సంస్థ అయిన బీజేపీ 'విమోచనదినం' గురించి అదేపనిగా గొంతుచించుకుంటున్నాయి. సెప్టెంబర్ 17 గురించి వీరు చేస్తున్న హడావిడి జుగుప్స కలిగిస్తున్నది. ఎవరినుండి ఎవరు విమోచన పొందారు? విమోచన ఉద్యమానికి పూనుకున్నవారెవరు? దానికి త్యాగాలు చేసినవారెవరు? అని అంటే గుటకలు మింగుతాయి. వారివద్ద ఒక్కటే సమాధానం ఉంటుంది. నిజాం నవాబు ముస్లిం కాబట్టి, సంస్థానంలోని ప్రజలు అత్యధికులు హిందువులు కాబట్టి, సెప్టెంబరు 17న నిజాం పాలన అంతమయినందున ముస్లిం రాజు నుండి హిందూ ప్రజలకు విమోచన జరిగినట్లు చెపుతున్నది. ఇది ఎంత చవకబారు వాదనో వేరే చెప్పనవసరం లేదు. ఆగస్టు 15 రోజును ఇంగ్లండు రాణి విక్టోరియా పాలననుండి హిందూ ప్రజలు విమోచన పొందిన దినంగా ప్రకటిస్తే ఎంత వికృతంగా ఉంటుందో తెలంగాణ విమోచన గురించి బీజేపీ వాదన కూడా అలాగే ఉంది. హైదరాబాద్ సంస్థానం కన్నా ముందే 1947 అక్టోబర్ 26న కాశ్మీర్ సంస్థానం దేశంలో విలీనమైంది. కానీ బీజేపీ కాశ్మీర్‌లో విమోచన సంబరాలను చేయదు. ఎందుకంటే అక్కడ హిందూ రాజు నుండి ముస్లిం ప్రజలు విమోచన పొందినట్లుగా చెప్పాల్సివస్తుంది. కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన సమరశీల పోరాటం వలన ట్రావెంకూర్ సంస్థానం 1947 జూన్ 30న యూనియన్‌లో విలీనమయ్యింది. బీజేపీ భాష్యం ప్రకారం అయితే అక్కడ హిందూ రాజుకు వ్యతిరేకంగా హిందూ ప్రజలు పోరాటంలో పాల్గొన్నారని చెప్పాలి. త్రిపుర సంస్థానం 1949 సెప్టెంబర్ 9న కమ్యూనిస్టుల నాయకత్వాన జరిగిన సాయుధ పోరాటం ప్రభావంతో దేశంలో విలీనమైంది. అక్కడ గిరిజన రాజరికానికి వ్యతిరేకంగా గిరిజన ప్రజలు కమ్యూనిస్టుల నాయకత్వాన తిరుగుబాటు చేసారని చెప్పాలి. బీజేపీ వీటి గురించి మాట్లాడదు. ఎందుకంటే మత వక్రీకరణలతో వ్యాఖ్యానించడం కుదరదు కాబట్టి.



నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి త్యాగాలు చేసినవారిలో హిందువులున్నారు. ముస్లింలున్నారు. అన్ని మతాలవారున్నారు. గ్రామీణ సమాజంలోని అన్ని కులాలు, వర్గాలవారున్నారు. అన్నిరకాల భాషల వారున్నారు. నిజాం ఫ్యూడల్ పాలన అన్యాయాలు, అక్రమాలు ఏ తరగతినీ వదిలిపెట్టలేదు. సామాజిక వ్యత్యాసాలన్నింటినీ మర్చిపోయి అందరూ ఐక్యంగా ప్రతిఘటించారు.

ఈ ఐక్యతను సాధించడంలో దేశవ్యాపితంగా ప్రజ్వరిల్లిన స్వాతంత్ర్యోద్యమంతో ప్రభావితమైన జాతీయవాదులు, ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు ముఖ్యపాత్రను పోషించారు. ఈ పోరాటంలో ఆర్ఎస్ఎస్ ఎక్కడా కనిపించదు. అది దేశంలో పెల్లుబికిన జాతీయోద్యమానికి దూరంగా ఉంది. బ్రిటిష్ ప్రభుత్వానికి బాసటగా నిలిచింది. దేశంలో ఉన్న సంస్థానాధీశులకు అండగా నిలిచింది. అటువంటి ఆర్ఎస్ఎస్ రాజరిక నిజాం వ్యతిరేక పోరాటంలో ఎక్కడా కనిపించకపోవడం యాధృచ్ఛికం కాదు. ఆనాడు కాంగ్రెస్ కూడా జమీందారీ, సంస్థానాధీశుల ప్రాంతాలలో ఉద్యమాలను



నిరుత్సాహపరిచింది. కాంగ్రెస్ పాల్గొన కూడదని నిర్ణయించింది. అందుకే తెలంగాణ పోరాటంలో కాంగ్రెస్ చురుకుగా వ్యవహరించలేకపోయింది. ఒక రాజకీయ సంస్థగా కమ్యూనిస్టు పార్టీ, అలాగే మరికొన్ని అభ్యుదయ శక్తులు నైజాం ఫ్యూడల్ వ్యతిరేక పోరాటాన్ని నిర్వహించాల్సి వచ్చింది. తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని, అశేష త్యాగాలు చేసి ఆ బాధ్యతను నిర్వర్తించింది. ఈ వీరోచిత పోరాట ఫలితమే సెప్టెంబరు 17న నిజాం లొంగుబాటైనా, హైదరాబాదు సంస్థానం విలీనమైనా!

కమ్యూనిస్టులను ఖాశీం రజ్వీ నిజాం రజాకార్లకన్నా దుర్మార్గులుగా సంఘ్ పరివార్ శక్తులు చిత్రీకరిస్తాయి. వారికి రైతులు, కూలీలు, వృత్తిదారులు, దళితులు, మహిళలపై భూస్వాములు, వారి గూండాలు చేసే దౌర్జన్యాలు కనిపించవు. నిజాం ఫ్యూడల్ పాలనలో జమీందార్లు, జాగీరుదార్లు అత్యధికులు హిందువులేనన్న విషయాన్ని వారు చెప్పరు. ఫ్యూడల్ దోపిడీకి మతం రంగు అంటదు అని తెలిసినా, గమనించనట్టు నటిస్తారు. ఎందుకంటే ఫ్యూడల్ దోపిడీకి, అణచివేతకు వత్తాసు పలికే వీరు భూస్వాముల రక్షణకు మత వైషమ్యాలే సమర్ధమైన సాధనమని నమ్ముతారు.

నైజాం పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు కాదు, ఆర్య సమాజం పోరాడిందని చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేసారు. ఆర్య సమాజ్ హైదరాబాద్ సంస్థానంలో మరాట్వాడా ప్రాంతాలలో ఎక్కువగా పనిచేసింది. శుద్ధి కార్యక్రమాలను, హిందూమత హక్కులకోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ హిందూమత పునరుద్ధరణ కార్యక్రమాలను నిర్వహించింది. ముస్లిం మత ఛాందస శక్తులు కూడా రజాకార్ల మద్దతుతో చురుకుగా ఉండేవి. ఈ పరిస్థితి మత వైషమ్యాలకు దారితీసేదిగా ఉండేది. సెప్టెంబర్ 17 అనంతరం ఈ వాతావరణం తీవ్ర మతఘర్షణలకు దారితీసింది. సుందర్‌లాల్ కమిటీ నివేదిక ప్రకారం ఈ ఘర్షణల్లో 40వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

ఆర్యసమాజ్ ఎప్పుడూ భూస్వాముల జోలికి పోలేదు. వెట్టిచాకిరీ గురించి, ఆడబాపలు, జోగినీ వ్యవస్థ గురించి మాట్లాడలేదు. హిందూ ముస్లిం వ్యత్యాసాన్నే ముందుకు తెచ్చింది. దీనికి పూర్తి భిన్నంగా తెలంగాణలో ప్రజలు కులమతాలతో నిమిత్తం లేకుండా ఐక్యమై ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడినందునే ఎటువంటి మత కలహాలు జరగలేదు. మారణకాండ లేదు. ఇప్పటికి కూడా ఆ మతసామరస్య వాతావరణం కొనసాగడానికి ఆ వారసత్వమే కారణం. అప్పుడు సృష్టించలేని వైషమ్యాలను ఇప్పుడు సృష్టించాలనే దురుద్దేశంతోనే సంఘ్ పరివార్ శక్తులు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్నది.


ఫ్యూడల్ నైజాం నవాబుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రను అంగీకరించడానికి బీఆర్ఎస్‌కుగాని, కాంగ్రెస్‌కుగాని ఇష్టంలేదు. అవి భూస్వాములకు వత్తాసునిచ్చే పార్టీలు. పోరాట కాలంలో గ్రామసీమలలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్‌దార్ల భూములు వేల ఎకరాలను తీసి రైతాంగానికి కమ్యూనిస్టులు పంచిపెట్టారు. కౌల్దార్ల బేదఖళ్ళను అరికట్టారు. వెట్టిచాకిరీని తుదముట్టించారు. ఆడబాపలు, దేవదాసీ వ్యవస్థలను తుదముట్టించారు. కులవివక్షను అడ్డుకున్నారు. ప్రజా ఉద్యమానికి భయపడి పట్టణాలకు పారిపోయిన భూస్వాములు టోపీలు మార్చి సెప్టెంబర్ 17 తర్వాత ధైర్యం తెచ్చుకుని, మిలిటరీ సహాయంతో రైతులనుండి భూమిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు గ్రామాలకు వచ్చారు. రైతాంగం సాధించుకున్న హక్కుల రక్షణ కోసం కమ్యూనిస్టులు 1951 దాకా ప్రతిఘటన కొనసాగించారు. వారి సహాయంతో రైతులు ప్రతిఘటించారు. బడా భూస్వాముల నుండి లక్షలాది ఎకరాలను కాపాడుకోగలిగారు. అటువంటి భూస్వామ్య శక్తులకు అండగా ఉండే పార్టీలకు ఈ పోరాటం నచ్చుతుందని చెప్పలేము. అందుకే ఈ పార్టీలు కమ్యూనిస్టుల పాత్రను గుర్తించడానికి నిరాకరిస్తాయి.

నైజాం ఫ్యూడల్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం ఆనాడు దేశవ్యాపితంగా ప్రారంభమైన పోరాటాల వెల్లువలో అగ్రభాగాన ఉన్నది. ముఖ్యంగా పున్నప్రవాయిలార్, తెభాగా, వర్లీ, త్రిపుర పోరాటాలు ఈ కోవలోకి వస్తాయి. వీటన్నింటిలో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన పాత్ర పోషించింది. ఈ పోరాటాలు, సంస్థానాలన్నీ దేశంలో విలీనం కావాల్సిన భూమికను సృష్టించాయి. భూసమస్యను, సమాఖ్య రూపం అవసరాన్ని, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, కౌల్దారీ రక్షణ చర్యల అవసరాన్ని రాజకీయ అజెండాలోకి తెచ్చాయి. ఇటువంటి ముఖ్యపాత్ర కమ్యూనిస్టు పార్టీ పోషించినందునే దేశంలో మొదట జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కమ్యూనిస్టులకు బ్రహ్మరథం పట్టారు. అత్యధిక మెజార్టీలతో ప్రజాప్రతినిధులుగా గెలిపించారు. తెలంగాణలో సైతం అత్యధిక స్థానాలు కమ్యూనిస్టులు పోటీ చేసిన పీడీఎఫ్‌కు దక్కడం యాధృచ్ఛికం కాదు. కమ్యూనిస్టుల గురించి అవాకులు చవాకులు మాట్లాడేవారు, ఇప్పుడు సెప్టెంబర్ 17 వారసత్వం గురించి వెంపర్లాడుతున్న పార్టీలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవడం మంచిది.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నైజాం ఫ్యూడల్ పాలన అంతమొందించి యూనియన్‌లో విలీనం కావడంలో ముఖ్యపాత్ర నిర్వహించి పాక్షిక విజయాన్ని సాధించింది. రైతాంగం పొందిన భూమి అత్యధికం తిరిగి భూస్వాముల స్వాధీనం కాకుండా నిరోధించగలిగింది. అయితే భూస్వామ్య వ్యవస్థ కూకటివేళ్ళతో పెకలించి వేయాలన్న లక్ష్యం తెలంగాణలోను, దేశంలో ఇంకా మిగిలే ఉంది. ■

సనాతన జపంతో మోడీ ఎన్నికల పాచిక

రాజకీయ ప్రత్యర్థులను దెబ్బకొట్టడానికి ఇంకా చెప్పాలంటే వారి... దాడినీ, ధాటినీ తట్టుకోవడానికి ఎప్పుడు ఏ అస్త్రం దొరికితే దాన్ని ప్రయోగించడం గొప్ప వ్యూహంగా, సమర్థనీయంగా చలామణి చేస్తుంటారు పాలక నేతలు, మీడియా పండితులు. ప్రతిపక్ష ఇండియా వేదిక సనాతన ధర్మాన్ని నాశనం చేయడానికే పుట్టిందని ప్రధాని నరేంద్రమోడీ మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచార సభలో ప్రకటించడం అలాంటిదే. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో రగులుతున్న ఈ వివాదం నిజానికి మోడీ ప్రాథమిక విధానం, నినాదం. ఆ మాట చెప్పడానికి తిలక్‌నూ, గాంధీజీని, వివేకానందుడినీ అడ్డు పెట్టుకోవడం అలాంటి కుటిల నీతి. ఎందుకంటే భారత రాజ్యాంగం 20 శతాబ్దపు రాజకీయ పత్రమే తప్ప సనాతన ధర్మ పునరుల్లేఖన కాదు. అంతెందుకు మోడీజి ప్రధానిగా దానిపైన లేదా భగవంతుడిపైన అంతఃకరణపైన ప్రమాణం చేయగలరే గాని సనాతన ధర్మంపైన ప్రమాణం చేసే అవకాశమే లేదు. భగవాన్ అని ప్రమాణం చేసినప్పుడు కూడా ఫలానా సనాతన మత విశ్వాస దేవుడిపైన అనే పరిస్థితి అంతకన్నా లేదు. ఇదే ప్రమాణం ఒక సిక్కు లేదా ముస్లిం లేదా క్రైస్తవ ప్రజా ప్రతినిధి చేసినప్పుడు అది వారిదేవుడు లేదా విశ్వాసం ఏదైనా కావచ్చు. మరో హేతువాది చేస్తే అంతఃకరణతో ఆగొచ్చు... రాజ్యాంగమే సనాతన ధర్మాన్ని కొలబద్దగా ఎప్పుడో తిరస్కరించింది. కనుక ఇందుకు పెద్ద చర్చ అవసరమే లేదు. ఇక గాంధీజి, తిలక్ వంటివారి వారసత్వాన్ని మోడీ ప్రస్తావించడం విషయానికి వద్దాం. నిజంగా తిలక్ మహాశయుడు గాంధీకన్నా ముందుతరంలో అగ్రనాయకుడు. కార్మికులను సంఘటిత పరిచినవాడు. ఆయన అరెస్టుపై ముంబాయి కార్మికులు సమ్మె చేస్తే లెనిన్ అభినందిస్తూ లేఖ రాశారు. తిలక్ గణేష్ ఉత్సవాలను దేశభక్తి రగిలించేందుకు ఉపయోగించారు. భగవద్గీత తనను కర్తవ్యనిర్దేశానికి ఉత్తేజపరిచిందని చెప్పారు. కానీ ఎక్కడా ఆయన కులాల వివక్షను సమర్థించిన దాఖలాలు లేవు. గాంధీజి కూడా అంతే... పైగా గీతలో చెప్పిన చాతుర్వర్ణ సిద్ధాంతానికి తనవైన భాష్యాలు చెప్పిన గాంధీ అస్పృశ్యత నివారణ ఉద్యమం ఒక గొప్ప లక్ష్యంగా చేసుకున్నారు. సంస్కరణ కోణంలో మరుగుదొడ్లు శుభ్రపరిచే కార్యక్రమం, దళితుల ఆలయ ప్రవేశం వంటివి స్వాతంత్ర పోరాటంలో కీలక భాగంగా చేశారు. సనాతన ధర్మం మార్చాల్సిన అవసరాన్ని ఆ విధంగా ఆచరణలో చూపించారు. భగత్‌సింగ్ ప్రవేశానికి ముందు జాతీయ సాయుధ విప్లవవాదులు దుర్గాదేవి ముందు ప్రతిజ్ఞ చేస్తుంటే దాన్ని మార్పించారు. ఇందులో ఎక్కడా సనాతన ధర్మ ప్రసక్తిలేదు. స్వాతంత్ర పోరాటం తప్ప.


తెలకపల్లి రవి

మోడీ మాట మార్గం వేరే

స్వాతంత్రం కన్నా సనాతన ధర్మం ఇంకా చెప్పాలంటే హిందూమతమే ముఖ్యమని భావించడం వల్లనే మోడీ మాతృసంస్థ ఆరెస్సెస్ అందుకు దూరంగా ఉండిపోయింది. అందుకు ముస్లిం వ్యతిరేకిత ప్రధాన ప్రేరణ అయింది. మతసామరస్యం బోధించిన గాంధీజీ ఆగర్భశత్రువు అయ్యాడు. రామనామస్మరణ చేస్తూనే గాంధీజీ ప్రాణం విడిచాడని చెబుతున్న మోడీ ఆయన మామూలగా చనిపోయినట్టు మాట్లాడటం దారుణం. జీవితమంతా రామనామస్మరణ చేసిన గాంధీజీ గాడ్సేకు సనాతన వ్యతిరేకిగా కనిపించాడు గనక దారుణంగా కాల్చి చంపేశాడు. అది కూడా ప్రార్థన చేయబోతుండగా ఆపేసి మరీ చంపాడు. మోడీ అన్నట్టు గాంధీజీ రామనామస్మరణతో ఆగలేదు మరి! ఈశ్వర్ అల్లా తేరేనాం అన్నారే? సనాతన ధర్మం కన్నా పరమత ద్వేషం ఎక్కువైన గాడ్సే ఎలా సహిస్తాడు? ఆయన గురువైన వినాయక్ దామోదర్ సావర్కార్ చెప్పింది అదే కదా! గాంధీ, తిలక్ పేర్లు చెప్పే ప్రధాని ఈ వాస్తవాన్ని ఎందుకు మరుగు పరుస్తున్నారు? బీజేపీ నేతలు గాడ్సే దేశభక్తి గురించి మాట్లాడటం, సావర్కార్‌ను పోటీ జాతిపితగా పార్లమెంటులో ప్రతిష్ఠించడం యాధృచ్ఛికం కాదు. ఈ మతద్వేష భావన కారణంగానే ఉదయనిధి స్టాలిన్ మాటలు అంత తప్పుగా కనిపిస్తున్నాయి. నిజానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత భోజన పథకం సందర్భంగా ఒక దేవాలయంలో వివక్ష చూపి దళితులను రానివ్వకుండా దౌర్జన్యం చేసిన ఘటన ఆయనతో ఈ మాటలనిపించిందని తెలుస్తున్నది,

సనాతనం అంటే ఏమిటి? పురాతనం అంటే పాతది. అధునాతనం అంటే ఆధునికమైంది. కానీ సనాతనం అంటే శాశ్వతత్వం లాంటిది. అనాది. కృష్ణుడిని పూజించేటప్పుడు సనాతన అనే పదం కూడా వాడతారు. ఆ కృష్ణుడు కూడా ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే అన్నాడే గాని శాశ్వతంగా ఒకటే ఉంటుందనలేదు. అసలు ధర్మమంటే దుష్టశిక్షణ శిష్ట రక్షణ అని కర్తవ్యం చెప్పాడు. దుష్టం అంటే మనుషులే కాదు పద్ధతులు కూడా. ఆచారాలను పాటించాలనుకున్నా అన్నీ మంచివి కావు, దుర్మార్గమైనవి ఉన్నాయి గనకే దురాచారాలు అన్నారు. వివేకానందుడిని ఉటంకించిన మోడీజీ ఆయన మతాల మధ్య శాఖల మధ్య విభేదాలు ఎంత విపత్కరమో చెప్పిన మాట దాటేశారు. విజ్ఞానశాస్త్రంలో పురోగమనం లేకుండా మూఢాచారాల వెంట పరుగుపెట్టడం వల్లనే భారత దేశం వెనకబడిపోయిందని వివేకానందుడే చెప్పాడు. ఆయన్ను కూడా తమ జాబితాలో చేర్చుకుంది సంఘ్ పరివార్. మోడీ అదే చేశారు. ఇక మరీ కీలకమైంది రాజరామ్మోహనరాయ్ వారసత్వం, దేశ పునరుజ్జీవనంలో అగ్రగణ్యుడైన రామ్మోహన్‌రాయ్ సతీసహగమనంపై వీరోచితంగా పోరాడారే గాని సనాతనమని నెత్తిన పెట్టుకోలేదు. దురాచారాల దురాగతాలను తుదముట్టించిన అగ్ని తరంగం వీరేశలింగం కూడా అదే కోవ. ఈ స్వాతంత్ర యోధులు సంస్కర్తల్లో ఎవరైనా సనాతనం గొప్పదని చెప్పారేమో దేశాధినేత చూపించగలరా? 'భూతకాలపు సరీసృపాలను/ పాత రాతియుగంలో పాతెయ్' అన్న శ్రీశ్రీ



మాటలను నిజం చేశారు. 'రాజుకట్టిన కోట/ రాణి మెట్టిన తోట/ జిల్లేడు మొలచిందిలే/ పల్లేరు పాకిందిలే అని తొలినాటి సంద్రాలు ఇంకిపోతున్న వైనాన్ని చూపారు.(పురిపండా అప్పలస్వామి) వెనకబడితే వెనకేనోయ్ అని గురజాడ అంటే పదండి ముందుకు అని శ్రీశ్రీ పరిగెత్తించారు. ఆ సంస్కర్తల ఆశయరంగం నీవు నిలిచిన ఈ సంఘం అని నారాయణరెడ్డి వంటివారు గానం చేశారు. కాలం ముందుకు పోతుంది తప్ప వెనక్కు నడవదు. అనుమానమున్నవారు గడియారం చూసి తెలుసుకోవచ్చు. ముల్లు వెనక్కుపోదని. ఏ సనాతనం అంటూ శాశ్వతంగా ఉండదని. అరనిమిషం గడిచేసరికదే నాకు గతశతాబ్ది అన్న మహాకవి మాట అదే. సంఘ సంస్కరణ, స్వాతంత్రం పోరాటం, సామ్యవాద భావజాలం త్రివేణీ సంగమంలా ఈ దేశ ప్రజల వికాసానికి విముక్తికి బాట వేశాయి. చంద్రమండలానికి పయనించే స్వావలంబనకు కారణమైనాయి. ఇస్రో శాస్త్రజ్ఞులు వ్యక్తిగతంగా పూజలు చేసి ఉండొచ్చు గానీ అది కూడా విమర్శలను ఎదుర్కొన్నది.

చందమామపై చంద్రమౌళి పేరా?

బీజేపీ ఎంపి జీవిఎల్ నరసింహారావు నాతో ఒక టీవీ చర్చలో ఇస్రో వారి పూజలు సనాతనానికి ఆమోదంలాగా చెప్పడం హాస్యాస్పదమైంది. అయితే అందులోనూ మరో విడ్డూరముంది. పురాణాలు ఈశ్వరుణ్ణి చంద్రమౌళిగా అభివర్ణించాయి. అంటే తలలో చంద్రుడు కలిగివున్నాడని. కాని మానవ చోదిత... నౌకద్వారా చంద్రునిపై దిగిన స్థలానికి మోడీ శివస్థల్ అని నామకరణం చేస్తారు. తలపై ఉన్నవారు కాలూనడం ఏమిటి? ఇక్కడేమన్నా పొంతన కనిపిస్తుందా? పైగాదేశం తరపున జరిపిన ప్రయోగాన్ని ఒక మతానికే ఎలా ఆపాదిస్తారు? సనాతనం పేరిట హిందూత్వను రుద్దడమే ఇక్కడ రహస్యం. ఇంతకూ సనాతనంలో హిందూత్వ పదం ఉందా? సావర్కార్ దాన్ని 1927లో కదా కనిపెట్టింది? అంతా రాజకీయమే. కసిరి బుసకొట్టునాతని గాలి సోక నాల్గుపడగల హైందవ నాగరాజు అని గుర్రం జాషువా హెచ్చరించింది అందుకే. మోడీ సనాతన సమర్థనలో రాజకీయ కోణమదే. మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో దాన్ని రెచ్చగొట్టడానికే ఆయన ఈ ప్రస్తావన తెచ్చారు. దాన్ని సూటిగా తిరస్కరించకపోతే దేశంలో ప్రజాస్వామ్యం సామాజిక చైతన్యం మానవత్వం వంటి మాటలకు అర్థమే ఉండదు .రాజకీయంగా నేరుగా ఖండించడం నష్టమని సన్నాయి నొక్కులు నొక్కే కొందరు మేధావులు దాన్ని నిరాఘాటంగా అనుమతిస్తే మరెంత ఘోరం జరుగుతుందో తెలుసుకోలేని అజ్ఞానంలో చిక్కుకున్నారు. పరోక్షంగా ఆ శక్తులకు పావులవుతున్నారు మోడీని విశ్వగురువుగా కీర్తించేవారు. ఈ మధ్యనే ఆయన కోరి నెత్తునెత్తుకున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా ఢిల్లీలో జరిపిన చర్చలలో కూడా మానవ హక్కుల రక్షణ గురించి క్లాసు పీకారంటే ఏమనాలి? ఇక్కడ చెప్పకుండా వియత్నాంలో మీడియాకు ఆయన ఈ విషయాలు వెల్లడించారు. ఇక అమెరికాలో మతస్వాతంత్ర్యా పరిరక్షణకు పనిచేసే యుఎస్‌సిఆర్ఎఫ్ నేరుగానే భారత దేశంలో మతస్వాతంత్రంపై దాడులు జరుగుతున్న పరిస్థితిని ప్రస్తావించింది. మత మార్పిడి నిషేధం, గోరక్షణపై వివాదాలు, బిల్లులు, పౌరసత్వ చట్టాల సవరణలు, స్వచ్ఛంద సంస్థలపై మత కోణంలో ఆంక్షలు వంటి పరిణామాలను కూడా పేర్కొంది. ఇండియాను ప్రత్యేకంగా ఆందోళన కలిగించే దేశంగా పరిగణించాలని సిఫార్సు చేసింది. ఇతరులకు నీతులు చెప్పే హక్కు అమెరికాకు ఉందా అనే ప్రశ్న ఒకవైతే, పెరిగిన విద్వేష వాతావరణం అంతర్జాతీయంగా

చివరగా రాజకీయ కోణానికి వస్తే డిఎంకె నాయకుడైన జూనియర్ స్టాలిన్ మాట్లాడిన దానిపై 'ఇండియా' వేదికలో రకరకాల అభిప్రాయాలుండొచ్చు. ఉదాహరణకు ఆప్ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాను సనాతనవాదాన్ని సమర్థిస్తానన్నారు. ఈ విషయంలో ఏ విధమైన తీర్మానాన్ని గాని, విధానాన్ని గాని ప్రకటించింది లేదు. మతసామరస్యం కోసం మతోన్మాదానికి వ్యతిరేకంగా పనిచేయడం అన్న ఆశయం లౌకిక పక్షాలను ఈ వేదికపై కలిపింది. సమస్యలు పరిష్కరించుకుంటూ సీట్ల పంపిణీపై అవగాహన దిశలో నడుపుతున్నది. ఈ కార్యాచరణే బీజేపీని, మోడీని భయపెడుతున్నది.

భారతీయులకు తలవంపులు తెస్తున్న వాస్తవం మాత్రం నిజం. వివేకానందుడు అమెరికాలోని చికాగోలోనే దేశ ఔన్నత్యాన్ని చాటి సామరస్య సందేశం ఇస్తే మోడీ సర్కారు ఆ వారసత్వాన్ని తలకిందులు చేస్తున్నది. దీన్ని విమర్శనాత్మకంగా ఎదుర్కోకుండా సన్నాయి నొక్కులు నొక్కితే ప్రయోజనం ఉండదు. ఆలోచనా పరులందరికీ శాంతి ప్రియతములందరికీ ఇది నేటి కర్తవ్యం.

ఇండియాకు ఆపాదించనేల?

చివరగా రాజకీయ కోణానికి వస్తే డిఎంకె నాయకుడైన జూనియర్ స్టాలిన్ మాట్లాడిన దానిపై 'ఇండియా' వేదికలో రకరకాల అభిప్రాయాలుండొచ్చు. ఉదాహరణకు ఆప్ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తాను సనాతనవాదాన్ని సమర్థిస్తానన్నారు. ఈ విషయంలో ఏ విధమైన తీర్మానాన్ని గాని, విధానాన్ని గాని ప్రకటించింది లేదు. మతసామరస్యం కోసం మతోన్మాదానికి వ్యతిరేకంగా పనిచేయడం అన్న ఆశయం లౌకిక పక్షాలను ఈ వేదికపై కలిపింది. సమస్యలు పరిష్కరించుకుంటూ సీట్ల పంపిణీపై అవగాహన దిశలో నడుపుతున్నది. ఈ కార్యాచరణే బీజేపీని, మోడీని భయపెడుతున్నది. అందుకే ప్రతిపక్షాలు సనాతన ధర్మాన్ని నాశనం చేయాలనుకుంటున్నాయని అస్త్రం వదిలి మతపరమైన విభేదాలు పెంచాలనుకుంటున్నారు. మతఛాందసాలను మూఢనమ్మకాలను దురాచారాలను తప్పక వ్యతిరేకించాల్సిందే గాని ఏ మత విశ్వాసంపైన 'ఇండియా' దాడి చేసే ప్రసక్తి ఉండదు. ప్రతిపక్షాల లౌకిక పార్టీల సమైక్య కదలికతో హడలెత్తిన మోడీ వేసిన పాచిక ఇది. దురాచారాలతో పాటు ఈ దుస్తంత్రాలను కూడా తిప్పికొట్టి ముందుకు సాగడమే ఇందుకు సరైన సమాధానమవుతుంది. ఈ దేశ ప్రజలూ ఆ విధమైన సమాధానమే ఇస్తారని ఆశించాలి. ■

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రోడ్డుపై ఆడుకుంటుండగా కిందపడిన బాలుడిపై ట్రాలీ ఆటో వెళ్లడంతో బాలుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్‌కు చెందిన బినీత్ కుమార్ కోల్ తన కుటుంబంతో కలిసి బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌కి వచ్చాడు. మైలార్‌దేవ్‌పల్లి కాటేదాన్ పారిశ్రామికవాడలో పనిచేస్తూ మధుబన్ కాలనీ మండల ప్రజా పరిషత్ స్కూల్ వద్ద నివసిస్తున్నాడు. బినీత్ కుమార్ కోల్‌కు ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు. శనివారం చిన్న కుమారుడు వికాస్ కుమార్ (4) రోడ్డుపై ఆడుకుండా కింద పడిపోయాడు. అదే సమయంలో ట్రాలీ ఆటో వేగంగా వచ్చి బాలుడు పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే బాలుడు అక్కడికక్కడే చనిపోయాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శంషాబాద్ మున్సిపల్ ఉద్యోగుల సమ్మె



నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్ మున్సిపా లిటీ ఉద్యోగులు శనివారం మున్సిపల్ కౌన్సిల్ కార్యాల యం వద్ద శాంతియుత సమ్మె నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లా డుతూ మున్సిపల్ కార్మికు లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సీని యార్టీ ప్రకారం అర్హత ఉన్న వారందరికీ పదోన్నతి కల్పించాలని కోరారు. తమ న్యాయమైన డిమాం డ్లను పరిష్కరించాలని లేని పక్షంలో విధులు బహిష్కరించి ఆందోళన కార్యక్రమాలు చేస్తా మని హెచ్చరించారు. సంఘం సలహాదారు డి.నాగేష్, వై.నరసింహ, బాబురావు, దశరథ్, శివ, మొయి నుద్దీన్, నరేందర్, రవి ఈశ్వర్, సాయిరాజ్, రమాదేవి, లతా, సుహాసిని, పద్మ పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకట్‌రాములు

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

తెలంగాణ సాయిధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్‌రాములు అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్‌లో పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల జిల్లా సభ నిర్వహించారు. ఈ సభకు వెంకట్‌రాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు నిజాం రాజరిక పాలనకు, వ్యతిరేకంగా పోరా టం జరిగిందన్నారు. పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని గుర్తు చేశారు. భూస్వాములకు ఎదురు తిరిగిన చాకలి ఐలమ్మ నేటి మహిళ లోకానికి స్ఫూర్తి అని కొనియాడారు. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి పది లక్షల ఎకరాలు పంచారని తెలిపారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని తెలిపారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఎలాంటి పాత్ర లేని బీజేపీ, బీఆర్ఎస్,కాంగ్రెస్ విద్రోహం, విమోచనం అనే అనేక పేర్లతో తెలంగాణ రైతంగా పోరాట చరిత్రను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు వాస్తవ చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.మహిపాల్, బుస చంద్రయ్య సుభాష్, సతీష్, రవి, మంగమ్మ లాలయ్య, సత్యయ్య భారతి, సునీత, మాంజిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- డీఎంఅండ్‌హెచ్‌ఓ సమ్మె నోటీసు
- ఆశావర్కర్స్ యూనియన్ రంగారెడ్డి

జిల్లా అధ్యక్షురాలు జి.కవిత



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాష్ట్రంలో ఆశావర్కర్లు ఎదు ర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆశావ ర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కవిత అన్నారు. ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 25 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని రంగారెడ్డి డీఎంఅండ్‌హెచ్‌ఓకి శనివారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశావర్కర్లు గిరిజన ప్రాంతాల్లో 32 ఏండ్ల నుంచి మైదాన ప్రాంతంలో 18 ఏండ్ల నుంచి పనిచేస్తున్నారని అన్నారు. సుమారు రాష్ట్రంలో 28 వేల మంది ఆశావర్కర్లు పనిచేస్తున్నారని తెలిపారు. వీరంతా ప్రతిరోజూ ఉదయం 9 గం టల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సబ్ సెంటర్స్, బస్తీ దవా ఖానాల్లో పని చేయాలని ఆశాలకు ప్రభుత్వం చెబుతున్నదని, ఇంత చేస్తున్న వారికి కేవలం రూ. 9,750 పారితోషకాలు మాత్రమే ఇవ్వడం దారుణమని అన్నారు. వారి సమస్యలు వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. లేదంటే సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్, ఆశావర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి శ్రీలలిత, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కలను స్టెరిలైజేషన్ కోసం పంపిన అధికారులు

- వీధి కుక్కలు చిన్నారులను కరిచిన ఘటనపై స్పందించిన అధికారులు




నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్‌లో సుమారు 90 వీధి కుక్కలను శనివారం పట్టుకున్నామని శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య తెలిపారు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో వీధి కుక్కలు స్వైర విహారం చేసి నలుగురు చిన్నా రులను తీవ్రంగా కరిచి గాయపరిచాయి ఈ విషయంలో వార్డు కౌన్సిలర్ మస్రత్ జహాన్ తాజ్ బాబా శుక్రవారం అధికారులకు ఫిర్యాదు చేశారు దీంతో స్పందించిన అధికారులు వీధి కుక్కలను పట్టుకొని ప్రత్యేక వాహనంలో నగరాని కి తరలించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శంషాబాద్ లో వీధి కుక్కలు కరిచిన ఘటనపై వెంటనే స్పందించి కుక్కలను వేరే ప్రాంతానికి తరలించమని తెలిపారు అక్కడ కుక్కలకు స్టెరిలైజేషన్ చేయడంతో పాటు వ్యాక్సినేషన్ కూడా చేస్తారని తెలిపారు అనంతరం వాటిని ఇక్కడ వదిలి వెళ్తారని చెప్పారు.



వెట్టిపై రగల్ జెండా తిరుగుబాటు



- భూమి, భుక్తి, బానిసత్వం విముక్తికై పోరుబాట
- కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం
- దొరల గడీలను బద్దలు కొట్టిన ఎర్రదండు
- రైతాంగ సాయుధ పోరుకు వీరతిలకం దిద్దిన రంగారెడ్డి జిల్లా
- భీంరెడ్డి రాంరెడ్డి, కాసం కృష్ణమూర్తి, పోచమోని జంగయ్యల నాయకత్వంలో ఉద్యమం
- రాచకొండ కేంద్రంగా నిజాం, రజాకార్లపై పోరాటాలు
- అమరుల త్యాగాలతో నెత్తురోడిన నేల
- లక్షల ఎకరాల్లో భూ పంపిణీ
- నేడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినోత్సవం

నిజాం నిరంకుశ పాలనపై రగల్ జెండా తిరగబడింది. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరుబాట సాగించింది. బాంఛన్ కాల్మొక్త అని దొర దగ్గర బానిసత్వం చేసిన ప్రజలతోనే బంధూక్ పట్టించింది. మట్టి మనుషులను ఐక్యం చేసి దొరల, భూస్వాముల గడీలను కూలగొట్టి.. రజాకార్లను మట్టి కరిపించింది. 'దున్నే వాడిదే భూమి' అనే నినాదంతో లక్షల ఎకరాలను పంచి పెట్టింది. గడీల పునాదులను పెకిలించి, భూ స్వాములను పల్లెల్లో నుంచి పరుగులు పెట్టించింది. ఎందరో వీరుల త్యాగాలకు సాక్ష్యంగా నిలిచింది. వారి త్యాగాన్ని స్థూపాల్లో కొలిచింది. వీటన్నింటికి సాక్ష్యంగా నేటికీ కండ్ల ముందే కదలాండుతోంది నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం. ఆ పోరాటమే నిజాం రాచరిక పాలనను కూలదోసి ఈ ప్రాంత ప్రజలకు విముక్తి కల్పించింది. ఈ పోరాటంలో రంగారెడ్డి జిల్లా కేంద్ర బిందువుగా నిలిచింది. నాటి వీరుల త్యాగాలను స్మరిస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంపై ప్రత్యేక కథనం.

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నాయకత్వం కీలక భూమికి పోషించింది. రాంచకొండ ప్రాంత కేంద్రంగా పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వ స్ఫూర్తితో బీంరెడ్డిరాంరెడ్డి, చంద్ర రాజేశ్వర్, కా సం కృష్ణమూర్తిలు సాయుధ పోరాటానికి నాయకత్వం వ హించారు. అక్కడి నుంచే తమ దళానికి పెంచుకుంటూ రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో ఉద్యమాన్ని విస్తరించారు. కౌలు రైతులు, కూలీలు, సబ్బండ వర్గాలపై అనాటి భూ స్వాములు, పెత్తందార్లు వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరే కంగా పోరాటం చేస్తూ.. వారి ఆగడాలను తిప్పికొట్టేందుకు విరోచిత పోరాటం చేశారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల వేలాది మంది ఉద్యమ నాయకులను, కౌలు రైతులు, పేద ప్రజలను నిజాం సైన్యం పొట్టన పెట్టుకుంది. భూ పోరాటంలో భాగంగా ఆరుట్ల గ్రామంలో కోమటి లింగయ్య, చెన్నరెడ్డిగూడెనాకి చెందిన హనుమంతు కౌలు రైతులను రజకారులు చిత్ర హింసలు పెట్టి చంపారు.. ఇలాంటి ఘటనలు జిల్లాలో ఎన్నో జరిగా యి. మంచాల మండలం నోముల గ్రామానికి చెందిన హనుమంతును జైల్లో పెట్టి కనీసం తాగునీరు కూడా ఇవ్వకుండ జైల్లోనే మరణించే విధంగా కఠినమైన శిక్షలు విధిస్తూ ప్రాణాలు పోయే వరకు జైల్లోనే బంధించారు. ఇలాంటి ఎందరో మహనీయులు సాయుధ పోరాటంలో అమరులయ్యారు. అమరుల త్యాగం, వారి పటిమ, నిజాం పాలన అంతమొందించి వెట్టి చాకిరీ విముక్తికి నాంది పలికింది. అనాటి సాయుధ పోరాటం, అ నాటి నాయకుల ఉద్యమ స్ఫూర్తి నేటి ఉద్యమాలకు ఊతమిస్తున్నాయి.

శివన్న గూడెం కేంద్రంగా ఉన్న రజాకారుల క్యాంపుల్లో కౌలు రైతులును బంధించి చిత్ర హింసలకు గురిచేస్తున్న సందర్భంలో కమ్యూనిస్టు దళాలు రజాకారుల క్యాంపుపై మెరుపు దాడులు చేసి రజాకారుల వద్ద బందీగా ఉన్న కౌలు రైతులు సోమయ్య, మల్లయ్యలను రక్షించారు. కానీ భూస్వాములకు ఎదురు తిరిగినా కౌలు రైతులను రజాకారులు సజీవ ఖననం చేశారు. బోడకొండ ఖిల్లా ప్రాంతంలో కౌలు రైతులను తమతోనే బొంద తీయించి.. అదే గోతిలో సజీవంగా పాతిపెట్టిన ఘటనలు చేటుచేసుకున్నాయి.

ఈ ఘటనతో జిల్లాలో ఉద్యమం ఉధృతంగా సాగిం ది. ఇబ్రహీంపట్నం.. మంచాల, యాచారం, మాడ్గుల, ధారుర్, ప్రాంతాల్లో యువత ఉద్యమంలో పాల్గొని ఆయా ప్రాంతాల్లో భూస్వాములకు ముచ్చేమటలు పట్టించారు. బర్ల శివయ్య, పోచబోయిన జంగయ్య, అడివయ్య, పోచాయ్య, అరుట్ల గ్రామానికి చెందిన దానయ్యలు సాయుధ పోరాటంలో కీల భూమిక పోషిస్తూ ఈ ప్రాంత ప్రజల్లో చైతన్యాన్ని నింపారు. శివన్నగూడెం రజాకారుల క్యాంప్‌పై దాడి చేశారు. భూస్వాముల భూములను పేద లకు పంపిణీ చేశారు. లోయపల్లి, అందోడ తాండ, ఎల్లమ్మ తాండలో దున్నే వాడిదే భూమి అన్న నినాదంతో భూస్వాముల భూముల్లో ఎర్రజెండాలు పాతి వేల ఎకరాలు నిరుపేద దళిత, గిరిజన ప్రజలు పంపిణీ చేశారు.

గెరిల్లా పోరాటం ..

లెవీ ధాన్యాన్ని వసూలు చేయకుండా అడ్డుకోవడం, పటేల్, పట్వార్‌ల వద్ద గల రికార్డులను లాక్కోవడం, పన్ను వసూలు నిరాకరించడం, పన్నులు చెల్లించకుండా ఉండ టం పెద్ద ఎత్తున సాగింది. ఒక వెల్లువలా ప్రజలు కదిలా రు. దీంతో ప్రభుత్వం గడగడలాడిపోయింది. ఈ నేపథ్యం లో 1947లో ఆయుధాల సేకరణకు పార్టీ పిలుపునిచ్చింది. జాగీరుదార్లు, దేశ్‌ముఖ్‌ల గడీల మీద పడి ఆయుధాలు లాక్కోవడం సాయుధ గెరిల్లా పోరాటం ప్రారంభమైంది. నిజాం రజాకారుల క్యాంపులను తుడిచిపెట్టేంది. ఈ ప్రాంతంలో ఉండి కార్యకలాపాలు సాగించాలని, రాచకొండ గుట్టల్లో రక్షణ తీసుకోవాలని కృష్ణమూర్తికి సుందరయ్య చెప్పారు. ఆయన సూచన మేరకు కృష్ణమూర్తి రంగారెడ్డి జిల్లా రాచకొండ ప్రాంతానికి వెళ్ళి అక్కడ దళాలను సిద్ధం చేశాడు. గ్రామాల్లోకి వెళ్ళి ప్రదర్శనలు చేస్తూ ఆ ప్రాంతంలో ప్రజలు కమ్యూనిస్టులంటే భయపడేవారు. అలాంటి ప్రజల దగ్గరకు వెళ్ళి సంఘం అంటే ఏమిటి.. కమ్యూనిస్టు పార్టీ ఏం చెబుతుంది... ఎవరి కోసం పోరాడుతుంది.. మిలటరీ దాడుల నుంచి రక్షణ తీసుకోవడం కోసం వచ్చాం మాకు వ్యతిరేకంగా పెత్తందారులు చెప్పింది వినకండి అని ప్రజలందరిని ఒప్పించేందుకు కృషి చేశారు. గ్రామాల్లో ఒక నిర్మాణ యంత్రాంగాన్ని సృష్టించారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగిన విరోచిత సాయుధ పోరాటం ఎన్నో విజయాలను సాధించింది. లక్షల ఎకరాల్లో భూ పంపిణీ చేసింది. వేల గ్రామాలకు విముక్తి కల్పించింది. నిజాం నవాబు రాచరిక వ్యవస్థను కూలదోసింది.

రాచరిక పాలనను మట్టుపెట్టింది కమ్యూనిస్టులే..

ఫ్యూడల్ వ్యవస్థ నుంచి ప్రజలను విముక్తి పరిచిన చరిత్ర ముమ్మమాటికి కమ్యూనిస్టులదే. ఎవరెన్ని కల్పిత కథలు రాసుకున్న ప్రజలు నమ్మరు. ఆ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నేటి ఉద్యమాలకు స్ఫూర్తి. ప్రస్తుతం దేశం, రాష్ట్రంలో కొనసాగుతున్న నిర్భంద పాలనకు వ్యతిరేకంగా భవిష్యత్‌లో ఉద్యమాలు చేపట్టి ప్రజలకు విముక్తి కల్పించడమే, నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ.. అమరత్వం పొందిన నాయకులకు అర్పించే నిజమైన నివాళి.

– కాడిగళ్ల భాస్కర్, సీపీఐ(ఎం)
రంగారెడ్డి జిల్లా కార్యదర్శి

దేశ నిర్మాతలు ఉపాధ్యాయులే..



- ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి
- ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం
- పలువురు ఉపాధ్యాయులకు అవార్డులు

నవతెలంగాణ-శంషాబాద్

దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల శ్రమను వెలకట్టలే మని ఉపాధ్యాయులు లేనిదే సమాజం అభివృద్ధి చెందడం సాధ్యం కాదని రంగారెడ్డి జిల్లా ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డి, కోశాధికారి మిలిందర్‌రావు అన్నారు. దేశం నాశనం కావాలంటే అక్కడ నాసిరకమైన విద్యను ప్రవేశపెడితే సరిపోతుందని ఆదేశం తానంతటతానే నాశనం అవుతుందని తెలిపారు నాణ్యమైన విద్య ప్రభుత్వాలతో పాటు ప్రయివేట్ స్కూల్ యాజమా న్యాలు కూడా అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. శనివారం శంషాబాద్ మండల ప్రయివేట్ స్కూల్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో అమ్మపల్లిలో డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయ దినోత్స వం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి ఉపాధ్యాయ పురస్కారాల(అవార్డు ప్రధానోత్సవ) కార్యక్రమం నిర్వహించారు. చక్కని విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను గుర్తించి వారికి మండల స్థాయి పురస్కారాలు ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు నర్కూడ ట్రినిటీ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ పి.చంద్రశే ఖర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడా రు. ఏ రకమైన దండన, దూషణ లేకుండా విద్యాబోధన చేస్తూ విద్యార్థులను ఉన్నతమైన స్థితికి తీసుకురావాలని ప్రభుత్వ సంకల్పిస్తుందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమై బోధన చేయాల్సి ఉంటుందన్నారు. తరగతి గదిలో విద్యార్థి సామర్థ్యాలను గుర్తించి వారిలో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలికితీయాలన్నారు. మంచి ఉపాధ్యాయులను ఎక్కడున్నా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. టీచర్ వృత్తి గురించి తల్లిదండ్రులకు అవగా హన కల్పించాలన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొం దిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో రంగారెడ్డి జిల్లా ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌గౌడ్, మండల స్కూల్ అసోసియేషన్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి అసోసియేషన్ నాయకులు హరిప్రసాద్, లైజు థామస్, వెంకటరమణ, సంతోష్, శ్రీధర్, నిరంజన్, రాజేశ్వర్‌రెడ్డి, కపిల్ దేవ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌ డ్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అంగన్‌వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఇంటి ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను తన వంతుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారా నికి కృషి చేస్తానని తెలిపారు. సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉ ద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరిం చాల్సిన అవసరం ఉందన్నారు. కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో సీఎం కేసీఆర్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవే ర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు శంషాబాద్ మండల కన్వీనర్ మల్లేష్, గండిపేట్ మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్, సీఐటీయూ రాజేంద్రనగర్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి వెంకటయ్య, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాజేంద్రనగర్, గండిపేట, శంషాబాద్ మండలాల నాయకురాలు సుధా, ఇందిరా, మాధవి, సుమలత, మీనా,సారా బేగం, స్వరూప, రాజేశ్వరి, స్వాతి, నాగలక్ష్మి, జ్యోతి, శోభ, సులోచన, సుకన్యసారా, రాణి సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

విజయభేరికి సర్వం సిద్ధం

- కాంగ్రెస్ ఫ్లెక్సీలతో నిండిన తుక్కుగూడ
- వంద ఎకరాల్లో సభ
- లక్షల్లో జన జనసమీకరణకు ఏర్పాట్లు
- సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర నాయకత్వం
- హాజరుకానున్న పార్టీ అగ్రనేతలు
- 6 గ్యారంటీల ప్రకటనపై ఉత్కంఠ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తుక్కుగూడ రాజీవ్‌గాంధీ ప్రాంగణం వేదికగా ఆదివారం నిర్వహించనున్న కాంగ్రెస్ విజయభేరి సభకు సర్వం సిద్ధమైంది. ఫ్యాబ్‌సిటీ సమీపంలోని యాభై ఎకరాల విస్తీర్ణంలో భారీ సభా వేదికను ఏర్పాటు చేశారు. కాం గ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, యువనేత రాహు ల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు సీడబ్ల్యూసీ ముఖ్యులు, అన్ని రాష్ట్రాలకు చెందిన పీసీసీ అధ్యక్షులు, డీసీసీలు, అనుబంధ సంఘాల నేతలు హాజరు కానుం డటంతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఈ సభను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. నియోజకవర్గాల వారిగా భారీగా జనాన్ని సమీకరించాలని నిర్ణయించింది. ఆ మేరకు ఇప్పటికే ఆయా నేతలకు టార్గెట్లు ఇచ్చింది. ఇందు కోసం 300 బస్సులను కూడా సిద్ధం చేసింది. పోలింగ్ బూతులు, బస్తీలు, గ్రామాల వారిగా బస్సులను పంపింది. నియోజకవర్గ ముఖ్య నేతలు సైతం ప్రత్యేక వాహనాల్లో కాకుండా కార్యకర్తలతో పాటే ఆయా బస్సులు, డీసీఎంలలోనే సభాస్థలికి చేరుకోనున్నారు.

ప్రత్యేక ఏర్పాట్లు..

భారీ వర్షానికి సైతం నేతలు తడవకుండా ఉండేం దుకు రెయిన్ ప్రూఫ్ టెంట్లను వేశారు. సభాస్థలిపై ఆసీ నులైన ముఖ్యనేతల ముఖాలతో పాటు వారి ప్రసంగాలు స్పష్టంగా విన్పించేందుకు సభాస్థలికి నాలుగు వైపులా భారీ ఎల్‌ఈడీ స్క్రీన్లు, లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణం చుట్టూ పెద్ద సంఖ్యలో ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. తుక్కుగూడకు వచ్చిపోయే ప్రధాన మార్గాలతో పాటు ప్యాబ్‌సిటీలోకి ప్రవేశించే ప్రధాన దారి వెంట స్వాగత తోరణాలు, భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ మూడు వేదికలపై సుమారు 500 మంది ఆసీనులు కానున్నారు. ప్రధాన వేదికకు ముందు భాగంలో మీడియా గ్యాలరీ సహా మహిళలు, ముఖ్య నేతల కోసం గ్యాలరీలు ఏర్పాటు చేసి, వాటి చుట్టూ భారీ క్రేడ్లు ఏర్పాటు చేశారు. సభకు వచ్చే ముఖ్య నేతల వాహనాలను ప్రధాన వేదిక వెనుక భాగంలోనే పార్కింగ్ చేయించనున్నారు. ఇతర నేతలు, కార్యకర్తల వాహనాల కోసం సర్వీసు రోడ్డుతో పాటు ఆ ప్రాంగణానికి ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాలను కేటాయించారు.

ట్రాఫిక్ ఆంక్షలు

విజయభేరి సభకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలంతా హాజరు కానుండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే ఆ సభా ప్రాంగణాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తుక్కుగూడకు వచ్చి వెళ్లే నాలుగు ప్రధాన రహదారులపై భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ బందోబస్తులో ముగ్గురు డీసీపీలు, ఐదుగురు అదనపు డీసీపీలు, ఎనిమిది మంది డీఎస్పీలు, 27 మంది సీఐలు, 61 మంది మంది ఎస్ఐలు, 600 మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వహించనున్నారు. ఇదిలా ఉంటే రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సభావేదికకు నలువైపులా నాలుగు పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సాయంత్రం ఐదు గంటలకు తాజ్‌కృష్ణ హోటల్ నుంచి బయలు దేరే ముఖ్య నేతల వాహనాలు శంషాబాద్ నుంచి ఓఆర్ఆర్ మీదుగా తుక్కుగూడకు చేరుకుంటాయి. అటు నుంచి ర్యాలీగా ప్రధాన వేదిక వెనుకభాగంలోని ప్యాబ్‌సిటీ నుంచి సభాప్రాంగణానికి అనుమతించను న్నారు. మిగిలిన వారహనాలను ప్రధాన రహదారి నుంచి అనుమతించనున్నారు.





రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా ఏబీవీపీ విద్యార్థుల ర్యాలీ

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏబీవీపీ విద్యార్థులు శనివారం మియాపూర్ మదీనా గూడ నుండి గంగారం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వందలాది మంది కాలేజీ విద్యార్థులతో పాటు జాతీయ కార్యవర్గ సభ్యుడు శ్రావణ్, కూకట్‌పల్లి విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ తరుణ్, మియాపూర్ కార్యదర్శి అనూక్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని కుల్కచర్ల పీఆర్టీయూ మండలాధ్యక్షులు వెంకటయ్య ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వ రాజ్ జిల్లా బాధ్యులు ప్రవీణ్, శేఖర్ శనివారం సందర్శించి వారికి మద్దతు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ...20 ఏండ్ల నుండి ఎస్ఎస్ఏ పరిధిలో ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారని వారిని రెగ్యులరైజ్ చేయాల్సిందేన్నారు. **నవతెలంగాణ-కుల్కచర్ల**

'ప్రభుత్వ పాఠశాలో మెరుగైన విద్యా బోధన'



నవతెలంగాణ-పెద్దేముల్

ప్రభుత్వ పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని సీపీఎస్ ప్రధానోపాధ్యాయులు నరసింహయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎస్ పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న వెంకటలక్ష్మికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహయ్య మాట్లాడుతూ..పాఠశాలలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, నఫీస్ సుల్తానా, రాధా, సంగీత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై మధుసూదన్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-తాండూరు రూరల్

కరణ్ కోట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐగా పదోన్నతి పొందిన పవన్ కుమార్ ఎస్సై మధుసూదన్ రెడ్డిని శనివారం మల్కాపూర్ గని కార్మిక సంఘం మాజీ వైస్ చైర్మన్ పండరి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెద్దేముల్ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు, వెంకటయ్య, రామచంద్రుడు, నాగారం వెంకట నరసింహులు అంబర్పేట్ వెంకటయ్య, దోర్నాల, మొగులయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాలమూరుకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-కొడంగల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించేందుకు వస్తున్న సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు బయలుదేరారు. కొడంగల్ మండలం చిన్న నందిగామ గ్రామం నుండి బీఆర్ఎస్ నాయకులు సాయిలు ఆధ్వర్యంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సీఎం కేసీఆర్ ప్రారంభించేందుకు వస్తున్న సందర్భంగా కొల్లాపూర్ సింగోటం చౌరస్తాలో నిర్వహించే బహిరంగ సభకు హాజరయ్యేందుకు తరలి వెళ్లారు.

పాంబండ హుండీ లెక్కింపు



నవతెలంగాణ-కుల్కచర్ల

మండలం బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి శ్రావణమాసం చిన్న జాతరకు సంబంధించిన హుండీని శనివారం లెక్కించగా రూ. 3,37,109 భక్తులు మొక్కుల రూపంలో 2 చిన్న కోడేల ను వేలం వేయగా బండవెల్కిచర్లకు చెందిన జి సంజయ్య గౌడ్ రూ. 55 00లకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ కార్య నిర్వహణ అధికారి జి సుధాకర్, పర్యవేక్షకులు శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాధికారి. జి శేఖర్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు పాండు శర్మ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరుకు తరలిన మండల నాయకులు



నవతెలంగాణ-చౌడాపూర్

మండల కేంద్రం నుండి శనివారం స్థానిక నాయకులు, ప్రజలు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వెళ్లే బస్సులను జండా ఊపి బయలుదేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాందాస్ నాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పీఏఎస్ వైస్ చైర్మెన్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర పంచాయతి ఛాంబర్ మండిపాల్ వెంకట్, నర్సింలు, శివుడు, యాదయ్యపుట్ట యాదయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

- నార్సింగి కౌన్సిలర్ ఉషారాణి

నవతెలంగాణ-గండిపేట్

ప్రజా అవసరాల మేరకు రోడ్డు పనులు చేయిస్తున్నట్లు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. శనివారం నార్సింగ్ మున్సిపాలిటీలోని 17వ వార్డులో సీసీ రోడ్డు పనులను వార్డు ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ.. ప్రజల కోరిక మేరకే రోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. డ్రయినేజీ తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేసిన తర్వాత రోడ్డు వేసేం దుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవ అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి విలేజ్ లోని జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవ అవగాహనా కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ సెంటర్ ఫర్ఎర్త్, ఓషన్ అండ్ ఎట్మాస్ఫియరిక్ సైన్సెస్ ఆచార్యులు కిషోర్ కుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఓజోన్ పొరలు రెండు ఉంటాయని. ఒకటి భూమికి దగ్గరగా ఉంటుందని ఇది మంచిది మంచిదిగా దని రెండవది భూమికి 20 నుండి 25 కిలోమీటర్ల పైన ఉంటుంది. అది సూర్యుని నుండి వెలువడే విషపూరిత కిరణాలు నేరుగా భూమిపై పడకుండ అందులో ఉండే అతి నీలలోహిత కిరణాలను ఓజోన్ పొర సంగ్రహించి ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుండి కాపాడుతుందన్నారు. ఓజోన్ అనే వాయువు భూమి చుట్టూ ఆకాశంలో ఒక పొరలాగా అల్లుకొని, ఇది భూమి నుండి గగనంలో 15 నుండి 50 కి.మీ మందంతో విస్తరించి ఉన్నది. ఈ ఓజోన్ పొర లేకపోయినచో విషపూరితమైన కిరణాలు నేరుగా భూమిపై పడి సకల జీవరాసుల ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. 1980లో తొలి సారిగా ఓజోన్ పొరకు రంధ్రం పడిన విషయాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఓజోన్ క్షీణత వలన మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ము



ఖ్యంగా చర్మ క్యాన్సర్, వడదెబ్బ, మనోవికాసము దెబ్బదినడం, సంతానోత్పత్తి శక్తి క్షీణించడం, కంటి శుక్లాల జబ్బులు ఇంకా అనేకానేక ఆరోగ్య సమస్యలతో పాటు, వృక్ష సంపద నాశనం, జంతుజాలాలు, క్రిమి కీటకాలకు నష్టం కలగడం, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులకు ఉబ్బసం లాంటి శ్వాసకోశ వ్యాధులు ఎక్కువ అవడం, పంటలపై ప్రభావం చూపడం, అతివృష్టి, అనావృష్టి ఏర్పడడం వంటి వాటితో పర్యావరణంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి అని తెలిపారు. దీనికి ప్రధాన కారణం అడవుల నరికివేత, శబ్దకాలుష్యం, వాయుకాలుష్యం, ఏసీలు, ఫ్రిడ్జుల వాడటం వలన, రసాయన పరిశ్రమల నుండి వెలువడే విషపూరిత వాయువుల వలన, వాహనాలకు వేసే రంగుల వలన, ప్రకృతి ప్రసాదించిన వనరులను విరివిగా వాడటం వలన భూతాపం పెరిగి ఓజోన్ పొర క్షీణించుచున్నది. ఐక్యరాజ్యసమితి వారు ఓజోన్ పొర క్షీణత వలన జరుగుతున్న నష్టాల నివారణకు 1987లో 'మాంట్రీయల్ ప్రోటోకాల్' విడుదల చేసింది. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు సెప్టెంబర్ 16న వాటిపై సంతకాలు చేశాయి. ఆ తరువాత 1994 సెప్టెంబర్ 16న మరో సమావేశం నిర్వహించి ఓజోన్ పొర క్షీణతను అరికట్టడానికి మాంట్రీయల్ ప్రోటోకాల్‌ను ఖచ్చితంగా అమలు చేయాలని నిర్ణయించి దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. దీని ప్రధాన ఉద్దేశం పర్యావరణ మార్పులపై, ఓజోన్ పొర క్షీణతపై జరుగుతున్న నష్టాలను ప్రజలలో అవగాహన కల్పించడం. అన్ని సభ్యదేశాలు మాంట్రీయల్ ప్రోటోకాల్‌ను మరింత సమర్థవంతంగా అమలుచేసి 2050వ సంవత్సరానికి ఓజోన్ పొరను 1980కి ముందున్న స్థాయికి తేవడమే అని అన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం 'మాంట్రియల్ ప్రోటోకాల్: ఓజోన్ పొరను పరిష్కరించడం, వాతావరణ మార్పులను తగ్గించడం ఈ సృష్టిలోని సకల జీవరాశుల మనుగడ కొనసాగాలంటే విరివిగా మొక్కలు నాటడం, సౌర విద్యుత్తును ఎక్కువగా వినియోగం లోనికి తీసుకురావడం, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం, రసాయన పరిశ్రమలనుండి వెలువడే విషపూరిత వాయువుల నుండి రక్షణ కల్పించడం, పకృతి వనరులను పరిమితంగా వాడుకోవడం, వ్యవసాయ రంగంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడం, వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించడం, శబ్ద, వాయు కాలుష్యాలను తగ్గించడం లాంటి చర్యలు చేపట్టి ఆరోగ్యకరమైన సమాజ మనుగడకు ప్రభుత్వాలతో పాటు పౌర సమాజం కూడా దృష్టి సారించవలసిన సామాజిక బాధ్యత ఉందని తెలిపారు. కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, విష్ణు ప్రసాద్, కొండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వర రాజు అధ్యాపకులు అనుపమ, జంగయ్య, జగన్, శేషామాంబ, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి



- జూనియర్ సివిల్ జడ్జి బి. శ్రీరామ్

నవతెలంగాణ-కొడంగల్

విద్యార్థులు చట్టాలపై అవగాహన ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి బి. శ్రీరామ్ అన్నారు. కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. రాజ్యాంగంలో బాధ్యతలు, విధులు హక్కులు కల్పించారని వాటి గురించి తెలుసుకొని క్రమశిక్షణతో చదవాలన్నారు. ప్రతి విద్యార్థి కక్షలు లేకుండా సేవా దృక్పథంతో జీవించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, మహిళల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యమే ధ్యేయంగా చదువు కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో సీఐ రాములు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటయ్య, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫీయాఖానం, ఎస్సై గోపాల్, అధ్యాపకులు సోమ్లా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



- నార్సింగ్ మున్సిపల్ ఆఫీస్ ఎదుట నిరసన
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తుల ఆందోళన

నవతెలంగాణ-గండిపేట్

మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేయాలంటూ నార్సింగ్ మున్సిపల్ అసోసియేషన్ తరపున ఆందోళన చేపట్టారు. శనివారం భోజనం విరామానికి ముందు ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తూ వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలు ఏర్పడక ముందు నుంచి గ్రామపంచాయతీలో సరైన వేతనాలు ఇచ్చేదన్నారు. కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పాటైన తర్వాత ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తుల పట్ల కేసీఆర్ నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఆరోపించారు. నార్సింగి మణికొండ బండ్లగూడ శంషాబాద్ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగస్తులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు సమాన పనికి సమాన వేతనం చెల్లించి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులను ఆదరించాలని కోరారు. మున్సిపల్ ఆఫీస్ ఎదుట కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్స్, వాటర్ లైన్‌మెన్లు, శానిటేషన్ సూపర్‌వైజర్లు, అటెండర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బస్తీ, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనతో అభివృద్ధి

- కార్పొరేటర్ హమీద్ పటేల్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్‌నగర్‌లోని 10వ వీధిలో రూ. 28 లక్షలు అంచనా వ్యయంతో చేపట్టిన నూతన అంతర్గత రోడ్ల పనులను కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శనివారం పర్యవేక్షించారు. అనంతరం మిసభా ఉల్ ఖురాన్ హష్మియా మదర్సకు వెళ్లి కావాల్సిన సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. అందులో చదువుతున్న పిల్లలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి బస్తీ, ప్రతి కాలనీల్లో మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తూ, అభివృద్ధి పనులను చేబడుతుందన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలో ప్రతి బస్తీ, కాలనీల్లో దాదాపుగా 80 శాతం రోడ్లు పూర్తి చేశామని, మిగిలిన 20 శాతం రోడ్లు పూర్తి చేసి, కొండాపూర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చి దిద్దుతామని తెలిపారు. కార్యక్రమంలో అయూబ్ భాయ్, మొహ్మద్ అలీ, తాడేం మహేందర్, సయ్యద్ ఉస్మాన్, సంజీవ, అజ్జు, చాంద్, హషం పటేల్, సలీం తదితరులున్నారు.



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించే కుట్ర



- సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

నవతెలంగాణ-రాజేంద్రనగర్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించే కుట్ర బీజేపీ చేస్తోందని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శనివారం బుద్వేల్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ సభ నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ కో-కన్వీనర్ వనంపల్లి జైపాల్‌రెడ్డి అధ్యక్షతన ఈ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జంగయ్య హాజరై మాట్లాడారు.. తెలంగాణ సాయుధ పోరాట వీరుల అమరత్వానికి ఊరూర వెలసిన స్థూపాలే నిలువెత్తు సాక్షాలు అన్నారు. సాయుధ పోరాటం తెలంగాణ సమాజ స్థితిని మార్చిన రైతాంగ పోరాటం చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. 4,500 మంది అమరుల రక్తంతో తడిసిన తెలంగాణ నేల వెట్టి చాకిరి నుంచి మట్టి మనుషులను విముక్తి చేసిందన్నారు. రాబోవు రోజులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని అనునిత్యం పోరాటాలకు సన్నద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావు, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య, పార్టీ నియోజకవర్గంలోని మండలాల కార్యదర్శులు ఎంఏ రియాజ్, నర్రా గిరి, బాబురావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మల్లేష్, ఉపాధ్యక్షులు శంకరయ్య, పార్టీ కార్యాలయ సెక్రెటరీ సత్యం, ఏఐటీయూసీ మండల నాయకులు టి.ఆనంద్, సాయిలు పాండు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పోలీసుల రాజ్యం



- మద్యం, డ్రగ్స్‌తో ముంచెత్తుతున్న ప్రభుత్వం
- ఫోన్‌లను టాపింగ్ చేస్తున్న ప్రభుత్వం
- ఎస్టీ, ఎస్సీ భూములను లాక్కుంటున్న ప్రభుత్వం
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-తాండూరు

రాష్ట్రంలో పోలీసుల పాలన కొనసాగుతుందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం తాండూరు పట్టణ కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పోలీసులను అడ్డంగా పెట్టుకుని ప్రతిపక్ష నాయకులను ప్రజలను నిర్బంధాలకు గురి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ తన స్వార్థ ప్రయోజనాల కోసమే దుర్మార్గ పాలన చేస్తున్నారన్నారు. తన భూములకు నీళ్లను రప్పించుకునేందుకు కొండపోచమ్మ ప్రాజెక్టును పూర్తి చేశారన్నారు. పనులు పూర్తికాని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించడం హస్యస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడి, ఏఎన్ఎం, హోంగార్డులు, స్వర్వ శిక్ష అభియాన్, డీఎస్సీ నిరుద్యోగులు సమ్మెలు చేస్తున్న ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. సీఎం కేసీఆర్ పాలన దిగజారి కొనసాగిస్తున్నారు. 2015లో శంకుస్థాపన చేసిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ లో ముంపు ప్రాంతాలు, భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా పనులు ప్రారంభించడం దారుణమన్నారు. ఫామ్ హౌస్‌లో సీఎం పంటలు పండించడానికి, తన భూముల విలువ పెరగడానికి ఏకంగా కొండ పోచమ్మ సాగర్ ప్రాజెక్టునే నిర్మించాడన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ఎత్తిపోస్తున్నారన్నారు. దక్షిణ తెలంగాణలో భూములు బీడు వారుతున్న ఇప్పటివరకు ఎందుకు ప్రాజెక్టులు పూర్తి చేయ లేదన్నారు. బస్సుల్లో ప్రజలను తరలించడానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పాఠశాలలకు సెలవు ప్రకటించడం విడ్డూరమన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన సుమారు 30 వేల ఎకరాల అసైన్డ్ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కుందన్నారు. వీటిని బహిరంగ వేలం వేసి కోట్లాది రూపాయలకు విక్రయిస్తున్నారన్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ భూములను ప్రభుత్వం లాక్కుంటుంటే ఆయా సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు సీఎం కేసీఆర్‌కు తొత్తులుగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతున్న ఎస్సీ ఎస్టీ ఎమ్మెల్యేలు మంత్రులు కేసీఆర్‌ను ప్రశ్నించడం లేదన్నారు. సీఎం కేసీఆర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ధరణి పోర్టల్ ద్వారా అసైన్డ్ భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. బహుజనులంతా కలిసి బహుజనుల రాజ్యాధికారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం తాండూర్ పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్పీ స్టేట్ కోఆర్డినేటర్ ప్రభాకర్, శ్రీనివాస్, తాండూరు కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్, అసెంబ్లీ ఇన్‌చార్జి సత్యమూర్తి. అంజద్ సల్మాన్, నవీన్, జగదీశ్వర్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ కార్యకర్తలు చేరిక

నవతెలంగాణ-కొడంగల్

కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి సమక్షంలో దౌల్తాబాద్ మండలం కౌడిడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ..పార్టీ బలోపేతం కోసం పని చేయాలని సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని కేసీఆర్ యువతను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు వెంకట్ రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాలమూరుకు తరలిన మండల రైతులు







నవతెలంగాణ-మర్పల్లి

సీఎం కేసీఆర్ శనివారం పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభించనున్న కార్యక్రమానికి మండలంలోని పట్లూర్, కల్కోడ, క్లస్టర్ల, నుండి రైతులు, బీఆర్ఎస్ నాయకులు బస్సుల్లో తరలి వెళ్లారు.

అంగన్‌వాడీ ఉద్యోగులకు సంఘీ భావం తెలిపిన జైపాల్



నవతెలంగాణ-మియాపూర్

గడిచిన వారం రోజులనుండి శేరిలింగంపల్లి మండల రెవిన్యూ ఆఫీస్ ఎదుట జరుగుతున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు సంగిభావం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జేరిపేటి జైపాల్ సంఘీ భావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ..ఉద్యోగుల కోరికలు న్యాయబద్ధమైనవేనని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీల న్యాయబద్ధమైన కోరికలన్ని తీరుస్తామని చెప్పారు. కార్యక్రమానికి డివిజన్ల అధ్యక్షులు యాదగిరి, సురేష్, జహంగీర్, మైనారిటీ నాయకులూ అజీముద్దీన్, ముక్కయ్య పోచయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కవిరాజ్ పాల్గొన్నారు

నవతెలంగాణ
రంగారెడ్డి
ఆదివారం | సెప్టెంబర్ 17 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-కందుకూరు

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కందుకూరు మండల కేంద్రంలో మీదుగా వెళ్లుతుండగా ఆయనకు సీనియర్ నాయకులు సామా మహేందర్‌రెడ్డి ఘన స్వాగతం పిలికి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగాపురం లక్ష్మి నర్సింహారెడ్డి మహేశ్వరం వైస్ ఎంపీపీ అంగోత్ సంధ్యనాయక్, ముచర్ల సర్పంచ్ రామ చంద్రరెడ్డి, ఆకులమైలారం నాయకులు రాజు, మహేశ్వరం కందుకూరు మండల రూరల్ సోషల్ మీడియా కన్వీనర్ కాకి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, సామా ప్రకాష్ రెడ్డి ,యువ నాయకులు ఢిల్లీ. శ్రీధర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఆగపల్లిలోని ఎస్ఆర్ గ్రూపు వెంచర్‌లో ప్రభుత్వ భూమి లేదు

- అందెల శ్రీరాములుకు ఏలాంటి సంబంధం లేదు :

ఎస్ఆర్ గ్రూప్ నిర్వహకులు సామంత్‌రెడ్డి

నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని ఆగపల్లి గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 192,193 లలో ఎస్ఆర్ గ్రూపు సంస్థ ఆధ్వర్యంలో వెంచర్ నిర్మించారు.ఆ వెంచర్‌లో ప్రభుత్వ భూమి లేదని అందెల శ్రీరాములుకు ఎలాంటి సంబంధం లేదని వెంచర్ నిర్వహకులు సామంత్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఆగపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఎస్ఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 192,193ల్లో నిర్మించిన వెంచర్‌కు హెచ్ఎండీఏ నుంచి పరిమిషన్ ఉందని తెలిపారు.

మహిళా పోలీసులకు నగదు పురస్కారం



నవతెలంగాణ-ఆమనగల్

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పంప్ హౌస్ ప్రారంభోత్సవానికి వెళ్తున్న సీఎం కాన్వాయ్‌ను శనివారం ఆమనగల్ పట్టణంలో బీజేవైఎం కార్యకర్తలు అడ్డుకోపోయారు. సమీపంలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసులు అపర్ణ, రమాదేవీ తదితరులు చాకచక్యంగా వ్యవహరించి బీజేవైఎం కార్యకర్తలను నిలువరించి అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అడ్డంకులు లేకుండా సీఎం కాన్వాయ్ వెళ్లే విధంగా అప్రమత్తంగా విధులు నిర్వహించిన మహిళా కానిస్టేబుల్లను శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి అభినందిస్తూ, నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బాల్‌రాం పాల్గొన్నారు.

2వ రోజు కొనసాగిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-యాచారం

పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని యాచారం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రిలే నిరాహార దీక్షలు శనివారం రెండోవ రోజుకు చేరింది. ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి మూలి మహేశ్ ఆధ్వర్యంలో నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొని, మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. బీజేపీ మాదిగలను మోసం చేసిందని మండిపడ్డారు. గతంలో మాదిగలకు ఇచ్చిన బీజేపీ ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మందు లింగం, కందికంటి అజయ్, కంబాలపల్లి రమేష్, తంబాలపల్లి రవి, కంబాలపల్లి రాకేష్, శివకుమార్ పాల్గొన్నారు.

పేద విద్యార్థుల చదువులకు దాతల సహకారం అవసరం

ఉపాధ్యాయులు రామకృష్ణారావు



నవతెలంగాణ-చేవెళ్ల

పేద విద్యార్థుల చదువులకు దాతల సహకారం ఎంతో అవసరమని ఉపాధ్యాయులు, పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు అన్నారు. శనివారం చేవెళ్లలోని ప్రభుత్వ ఆస్పత్రికి చేవెళ్ల వాస్తవ్యులు జూకన్నగారి జైపాల్ రెడ్డి, పావని దంపతులు వారి కుమారుడు గీత్ శ్రీనందన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఫ్రిజ్ అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ దాతల సహకారాన్ని అందిపుచ్చుకుని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. చేవెళ్ల ప్రాంతంలో దాతల సహకారం అభినందనీయమన్నారు. దాతలు ముందుకు వస్తే పేద వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ప్రతాప్‌రెడ్డి, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లాపూర్ సభకు తరలిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-కొత్తూరు

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ సందర్భంగా కొల్లాపూర్‌లో చేపట్టిన భారీ బహిరంగ సభకు కొత్తూరు మండలంతో పాటు మున్సిపాలిటీకి చెందిన నాయకులు, రైతన్నలు తరలి వెళ్లారు. జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రైతన్నలు కొల్లాపూర్ చేరుకున్నారు. రైతన్నలతోపాటు జడ్పీటీసీ బస్సులో కొల్లాపూర్‌కు బయలుదేరి వెళ్లారు. బయలుదేరిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మెండే కృష్ణయాదవ్, సర్పంచులు సత్తయ్య, కాట్న రాజు, చిర్ర సాయిలు, రవి నాయక్, మైసగళ్ళ రమాదేవి రమేష్, సంతోష్ నాయక్, అరుణ రమేష్, వడ్డే తులసమ్మ బాలయ్య, చేగురు పీఎసీఎస్ వైస్ చైర్మెన్ పద్మారావు, ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులు, అనుబంధ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు.



చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ, కాంగ్రెస్

- ఫార్మా పేరుతో పేద రైతుల భూములను గుంజుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మధుసూదన్‌రెడ్డి
- యాచారంలో సాయుధ పోరాట వారోత్సవాల ర్యాలీ



తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో మాట్లాడుతున్న బి. మధుసూదన్ రెడ్డి

తెలంగాణ-యాచారం

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు వక్రీకరిస్తున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం యాచారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) నాయకులు వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు తెలంగాణలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఎర్రజెండా పోరాటం సాగించిందని గుర్తు చేశారు. ఈ సాయిధ పోరాటంలో నిజాం నవాబులు, భూస్వాములు, సామ్రాజవాదులకు వ్యతిరేకంగా కామ్రేడ్ బొడ్డులాల్, కామ్రేడ్ బర్ల శివయ్య, కంటే కార్ వీరోజి, కామ్రేడ్ అలంపల్లి రోశయ్యలు పోరాటాలు నిర్వహించి అమరులయ్యారని గుర్తుచేశారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం విమోచన దినం పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఆనాడు కాంగ్రెస్, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు నిజాం నవాబుకు, దొరైలకు బానిసలుగా మారి పేద ప్రజానీకానికి మోసం చేశారని ధ్వజమెత్తారు. బీజేపీ సెప్టెంబర్ 17 పేరుతో విమోచన దినం, కాంగ్రెస్ మహేశ్వరంలో రణభేరి సభను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇవాళ సీపీఐ(ఎం) పార్టీకి ఓ చరిత్ర ఉందని, బీజేపీ లాంటి పార్టీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తే కాలగర్భంలో కలవక తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మా పేరుతో పేద రైతుల భూములను తక్కువ ధరకే గుంజుకుందనీ, ఈ ప్రాంత రైతులను రాష్ట్ర ప్రభుత్వం దగా చేస్తుందని మండిపడ్డారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర పోరాటాన్ని తెలియజేసేందుకు సెప్టెంబర్ 10 నుంచి 17వ తేదీ వరకు అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.సామెల్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శులు ఆలంపల్లి నరసింహ, సీహెచ్ జంగయ్య, మండల కమిటీ సభ్యులు పి.అంజయ్య, అలంపల్లి జంగయ్య చందు నాయక్, కావలి జగన్, ముచ్చర్ల లాజర్, శ్రీమన్‌నారాయణ, ఉడుతల జంగయ్య సర్పంచులు మండల భాషయ్య, దంతుక పెద్దయ్య, 5వ సంఘం నాయకురాలు మస్కు అరుణ, ఉమా, పుష్ప, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు విప్లవ కుమార్, బర్ల మల్లేష్, గడ్డం యాదయ్య, రాములు పాల్గొన్నారు.



గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

- చేవెళ్ల సీఐ. లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని చేవెళ్ల సీఐ. లక్ష్మా రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఈశ్వరి గార్డెన్‌లో గణేష్ మండపాల సభ్యులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చేవెళ్ల సిఐ లక్ష్మా రెడ్డి హాజరై మాట్లాడుతూ... మండలంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకునే వారు ఆన్‌లైన్‌లో పోలీస్ విభాగం ద్వారా అనుమతి పొందలని కోరారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు, ఏలాంటి ఘటనలు జరగకుండా గణేష్ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద ప్రతి రోజూ పెట్రోలింగ్ సిబ్బంది పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ సిబ్బందికి మండపాల కమిటీ సభ్యులు పూర్తి స్థాయిగా సహకారాలు అందించాలని కోరారు. మండపాల వద్ద పేకాట ఆడటం నేరమన్నారున. పేకాట ఆడిన వారి పట్ల చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా మండపాల వద్దకు మద్యం సేవించొద్దన్నారున. భక్తి శ్రద్ధతో, సామాజిక సేవాల ద్వారా మండపాల వద్ద ప్రతి రోజు పూజలు నిర్వహించుకోవాలని తెలిపారు. కమిటీ సభ్యులు భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. యువకులు గణేష్ ఉత్సవాన్ని నిర్వహించుకుని పోలీస్ సిబ్బందికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రజలకు, గణేష్ మండపాల కమిటీ సభ్యులకు, నిర్వాహకులకు పోలీస్ సిబ్బంది స్నేహ పూరిత వాతావరణం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వీరబ్రహ్మం, ప్రదీప్, వినాయక కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాడుతాం



- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనునాయక్

నవతెలంగాణ-షాద్‌నగర్

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాడుతామనీ, తాము చేపట్టిన సమ్మెను ఆపేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆపే ప్రసక్తే లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి. శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. శనివారం తమసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న సమ్మె ఆరోవ రోజుకు చేరుకుంది. తహసీల్దార్ కార్యాలయం నుంచి ముఖ్య కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలనీ, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇవ్వాలని, రిటైంమెంట్ బెనిఫిట్ అంగన్‌వాడీ టీచర్లకు రూ.10లక్షలు, అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.5లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకుల నుంచి అధికార వేధింపులు ఆపాలని అన్నారు.అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించని యెడలా రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయ కులు శ్రీదేవి, మమత, జయగౌడ్, పద్మ, పుష్ప, తులసి నిర్మల, భారతి, చంద్రకళ, మల్లేశ్వరి, శారద, మంజుల పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం





నవతెలంగాణ-కందుకూరు

దక్షణ తెలంగాణ వర ప్రదాయని పాలమూరు రంగారెడ్డి ప్రారంభోత్సవ మహెూత్సవానికి మహేశ్వరం నియోజవర్గంలో మంత్రి సబితమ్మ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు శనివారం భారీగా తరలివెళ్లారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి భారీ కాన్వాయ్‌తో ప్రగతి భవన్ నుంచి బయలుదేరిన సీఎం కేసీఆర్‌కు మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ, కందుకూరులో ఘన స్వాగతం పలికారు. గులాబీ జెండాలు, తోరణాలు, బ్యానర్లతో స్వాగతం పలికారు. రోడ్డుకు ఇరువైపులా పోటెత్తిన జనసందోహంతో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అభివాదలు చేస్తూ, జై బీఆర్ఎస్, జై జై కేసీఆర్ నినాదాలతో మార్మోగాయి. వారందరికీ అభివాదలు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు కదిలారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయాణిస్తున్న బస్సుపై ప్రజలతో కలిసి బీఆర్ఎస్ నాయకులు పూల జల్లు కురిపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, కందుకూరు సహకార సంఘం అధ్యక్షులు దేవరశెట్టి చంద్రశేఖర్, పలు గ్రామాల సర్పం చులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

వినాయక పండుగ ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలి: సీఐ



నవతెలంగాణ-శంకర్‌పల్లి

వినాయక చవితిని పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని శంకర్‌పల్లి సీఐ. వినాయకరెడ్డి అన్నారు. శనివారం శంకర్‌పల్లి డీఎంఆర్ ఫంక్షన్‌హాల్లో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయకుని విగ్రహాలు ప్రతిష్టిం చడంతోపాటు అందరూ సామరస్యంగా జరుపుకోవాలని సూచించారు. గణేష్ మండపాల దగ్గర డీజేలు పెట్టవద్దని హెచ్చరించరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ.సంతోష్‌రెడ్డి, ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్లు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన తప్పనిసరి

- సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి



నవతెలంగాణ-చేవెళ్ల

ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ చైతన్య డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులకు జిల్లా న్యాయసేవా సంస్థ ఆదేశాల మేరకు లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాంల నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావంతో యువత చెడు వ్యసనాలకు అలవాటు పడే అవకాశాలు ఉన్నాయనీ, వాటికి బానిసలుగా కాకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బక్కారెడ్డి యాదిరెడ్డి, చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి, కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ శేఖర్, న్యాయవాదులు ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ, కుమార్, ముక్తర్, సురేందర్, రవీందర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణమ్మ నీళ్ళు తెచ్చిన కారణజన్ముడు కేసీఆర్



- కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్





నవతెలంగాణ-ఆమనగల్

కృష్ణమ్మ నీళ్ళు తెచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కారణజన్ముడని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం కొల్లాపూర్ లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొనేందుకు కడ్తాల్ మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వెళ్తున్న వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ ప్రాజెక్టుల నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో రెండు ఉభయ జిల్లాలో 12.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. అవాంతరాలు, అడ్డంకులను అధిగమించి కుట్రలను ఛేదించి కేసులను గెలుస్తూ కృష్ణమ్మ నీళ్ళు తెచ్చి పాలమూరు ప్రజల పాదాలు కడుగుతానని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబెట్టుకున్నారని తెలిపారు. అదేవిధంగా మండలంలోని రావిచేడ్ గ్రామంలో ఎంపీటీసీ సభ్యులు బొప్పిడి గోపాల్, ఆమనగల్ పట్టణంలో బీఆర్ఎస్ అధ్యక్షులు నేనావత్ పత్య నాయక్, సంకటోనిపల్లి గ్రామంలో కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య స్థానిక నాయకులతో కలిసి బహిరంగ సభకు వెళ్ళే వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, పార్టీ అధ్యక్షులు కంబాలపల్లి పరమేష్, పొనుగోటి అర్జున్ రావు, వైస్ ఎంపీపీలు జక్కు అనంత్ రెడ్డి, ఆనంద్, సర్పంచ్లు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, సులోచన సాయిలు, భారతమ్మ నర్సింహ గౌడ్, యాదయ్య, తులసిరామ్ నాయక్, కృష్ణయ్య ఎంపీటీసీలు దోనాదుల కుమార్, లచ్చిరామ్ నాయక్, మంజుల చంద్రమౌళి, ప్రియా రమేష్ నాయక్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిట్ట నారాయణ, జోగు వీరయ్య, డైరెక్టర్లు లాయఖ్ అలి, సేవ్యా నాయక్, నాయకులు సయ్యద్ ఖలీల్, జహంగీర్, చుక్క నిరంజన్ గౌడ్, వడ్డే వెంకటేష్, ఎనుముల రమేష్, భీమయ్య, శివకుమార్, రంజిత్, లక్పతి నాయక్, గంప శ్రీనివాస్ గుప్తా, గుర్క రాజేందర్ యాదవ్, బీక్యా నాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి అధికారులు నాకు న్యాయం చేయాలి

- కంట్రీ సైడ్ వెంచర్ యజమాని మసూద్


మాట్లాడుతున్న కంట్రీ సైడ్ వెంచర్ యజమాని మసూద్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

తన భూమిలో నుంచి అక్రమంగా రోడ్డు వేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కంట్రీ సైడ్ వెంచర్ యజమాని మసూద్ డిమాండ్ చేశారు. శనివారం శంకర్‌పల్లిలోని మణిదీపిక గార్డెన్‌లో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తాను 2007 సంవత్సరంలో మోకిలా గ్రామంలోని సర్వేనెంబర్ 98,99 ల్లో 19-20 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్టు చెప్పారు. 2007 సంవత్సరంలోనే డీటీసీపీ కోసం దరఖాస్తు చేయగా ఎల్పీ నెంబర్ వచ్చిందన్నారు. హెచ్ఎండీఏ పరిధిలోకి ఈ భూమి వచ్చిందని ఎల్పీ నెంబర్ (డీటీసీపీ)ను కూడా 2010-11 సంవత్సరంలో అధికారులు రద్దు చేశారని స్పష్టం చేశారు. 2018 సంవత్సరంలో లాపాలామా (ఈఐపీఎల్) వెంచర్ వాళ్ల తన భూమిలో నుంచి రోడ్డు వేయడానికి రాగా తాను అడ్డుకున్నానని అన్నారు. 2020 జూన్ 6న కలెక్టర్ ఇచ్చిన మెమో ఆధారంగా అప్పటి డీపీవో, డీఎల్‌పీవో, పంచాయతీ కార్యదర్శిలు తన భూమి వద్దకు రాగా, లాపాలామా (ఈఐపీఎల్) డబ్బులతో లాపాలామా వారే అక్రమంగా రోడ్డు వేశారని ఆవేదన చెందారు. కలెక్టర్ ఇచ్చిన మెమోలో ఏమైనా అడ్డంకులు ఉంటే తొలగించాలని ఉండగా, దాన్ని ఆధారంగా చేసుకుని ఏకంగా రోడ్డే వేశారని తెలిపారు. కలెక్టర్ ఇచ్చిన మెమోలో కూడా 2018 పంచాయతీరాజ్ యాక్ట్‌ను అనుసరించాల్సి ఉండగా, 1994 పంచాయతీరాజ్ యాక్ట్ ను పేర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. అక్రమంగా రోడ్డు వేసిన వారిపై కలెక్టర్‌తో పాటుగా పోలీస్ కమిషనర్ కు గతంలో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అయితే డీటీసీపీ లే అవుట్ ఎల్పి నెంబర్ గురించి తాను హెచ్ఎండిఏ, డీటీసీపీ, కలెక్టర్‌లకు సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేయగా, డీటీసీపీ ఎల్పీ నంబర్ రద్దయిన విషయాన్ని వారు స్పష్టంగా తనకు సమాచారం ఇచ్చారని ఆయన తెలిపారు. తన భూమిలో అక్రమంగా రోడ్డు వేశారనే విషయాన్ని ప్రస్తుత కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు. తానిచ్చిన ఫిర్యాదు కలెక్టర్ పరిశీలనలో ఉందని, కలెక్టర్ త్వరగా నిర్ణయం తీసుకుని తనకు న్యాయం చేయాలంటూ ఆయన కోరారు. తాను ముస్లిం మైనారిటీ అయినందునే 2020 సంవత్సరంలో అక్రమంగా పోలీసులు, అధికారుల సహకారంతో తన భూమిలో నుంచి రోడ్డు వేశారని ఆయన వివరించారు. అక్రమంగా రోడ్డు వేస్తుండగా తాను అడ్డుకుంటే పోలీసులు తప్పుడు కేసు పెట్టారని ఆందోళన వ్యక్తంచేశారు. అక్రమంగా రోడ్డు వేసిన విషయం గురించి తాను హైకోర్టుకు వెళ్లగా సింగిల్ బెంచ్ న్యాయమూర్తి తనకు అనుకూలంగా తీర్పు ఇస్తూ, అధికారులను తప్పుపట్టారని తెలిపారు. స్థానిక రాజకీయ నాయకులతో పాటుగా, రౌడీ షీటర్ లు, గుర్తుతెలియని వ్యక్తులు తనకు ఫోన్ చేసి చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. హెచ్ఎండీఏ అధికారులు ఎలాంటి ప్రాథమిక విచారణ చేయకుండా దారిలేని విల్లాలకు అనుమతులు ఏలా ఇస్తారని ప్రశ్నించారు. లాపాలామా వెంచర్ లోని యజమానులు తనను నిత్యం ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. తన భూమిలో అక్రమంగా రోడ్డు వేయడంతో సుమారుగా 1-20 ఎకరాలకు పైగా భూమి కోల్పోవాల్సి వస్తుందని అధికారులే తనకు న్యాయం చేయాలంటూ ఆయన వేడుకున్నారు.

'పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి'



నవతెలంగాణ-కేశంపేట

వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణనకు పాటుపడాలని బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాల్తూంకార్ శివాజీ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటికీ ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. కార్యక్రమంలో రాఘవేందర్ చారీ, దసరి మహేష్, వరుణ్, శివ గౌడ్ తదితరులున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

- ఆర్‌కేవైటీం సభ్యుడు గంగల చంద్రశేఖర్ యాదవ్
- మట్టి నాయకుల పంపిణీ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

పర్యావరణ హితమే లక్ష్యంగా కొండాపూర్ డివిజన్ రాఘవేంద్ర కాలనీ ఏ బ్లాక్ బి బ్లాక్‌లలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు బీజేపీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ యాదవ్, ఆర్‌కేవైటీం సభ్యులు వినాయక చవితి సందర్భంగా డివిజన్ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. అయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత అందరిపైనా మట్టి విగ్రహాలను పూజించి ఘనంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి



- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతి

నవతెలంగాణ-గండిపేట్

మణికొండ మున్సిపాలిటీలోని పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్‌ఫ్లోర్ లీడర్ కే రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అధికారపక్ష కౌన్సిలర్లు నాయకులతో కలిసి ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మణికొండలోని పలు సమస్యల గురించి ఎమ్మెల్యేకు విన్నవించారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆ సమస్యలు త్వరలోనే పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని ఆమె ఇచ్చారు. కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్‌ఫ్లోర్ లీడర్ రామకృష్ణరెడ్డి, కౌన్సిలర్లు వసంత్ రావు చౌహన్, యాలాల లావణ్య, శైలజ, బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీరాములు, మాజీ సర్పంచ్ యాలాల నరేష్ పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి



- గండిపేట్‌లో బీజేపీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-గండిపేట్

సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం గండిపేట మండలంలోని నార్సింగి మణికొండ బండ్లగూడ మున్సిపాలిటీల బీజేపీ నాయకులు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దుర్గ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. నార్సింగి మణికొండ బండ్లగూడ ప్రధాన చౌరస్తాల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాని మోడీ, విశ్వకర్మ జయంతులను పురస్కరించుకొని యువజన ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు చిక్కిరి భిక్షపతి యాదవ్ మహేష్ యాదవ్ బీరప్ప, బీజేపీ రాష్ట్ర నాయకులు అంజన్ కుమార్ గౌడ్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

జై కృష్ణ ట్రస్ట్ ఫౌండర్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని గంగా నది ఒండ్రు మట్టితో తయారుచేసిన గణపతి ప్రతిమలను శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో పంపిణీ చేశారు. ట్రస్ట్ ఫౌండర్ ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ.. మట్టి వినాయకులను పూజించాలని పర్యావరణాన్ని కాపాడేందుకే ఏకో ఫ్రెండ్లీ మట్టి వినాయకులను తయారు చేశారన్నారు. చందానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శివ కుమార్ వర్మ, శెట్టిపల్లి ప్రశాంత్, శివాజీ సేన అధ్యక్షులు వేణుగోపాల్, మైత్రి ట్రస్ట్ సభ్యులు శ్రీని వాస్ యాదవ్, ఉదయ్, మాదాపూర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు శివయాదవ్, బీజేపీ సీనియర్ నా యకులు ఆనంద్, తదితరులున్నారు.

జోనల్ స్థాయి క్రీడల్లో సత్తా చాటిన మర్పల్లి విద్యార్థులు



నవతెలంగాణ-మర్పల్లి

ప్రభుత్వం నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో మండల పాఠశాల విద్యార్థులు ఆయా క్రీడల్లో ప్రతిభను ప్రదర్శించి సత్తాను చాటారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి క్రీడలు మోమిన్ పెట్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సెప్టెంబర్ 11 నుంచి 15 వరకు నిర్వహించారు. ఈ పోటీల్లో మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ కల్యాడ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పట్లూరు, టీఎస్ ఎంఎస్ మర్పల్లి, కేజీబీవీ మర్పల్లి, జడ్పీహెచ్ఎస్ మర్పల్లి విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన పాఠశాలల విద్యార్థులను జిల్లాస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడలకు ఎంపిక చేశారు. మోమిన్‌పెట్ జోనల్ సెక్రెటరీ డి.సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడల నిర్వహణలో మండలంలోని కల్యాడ పీఈటీ వెంకటేష్, పట్లూరు పీఈటీ నరేష్, టీఎస్ ఎంఎస్ మర్పల్లి పీఈటీ శ్రీనివాస్, కేజీబీవీపీ ప్రమీల తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను పలువురు అభినందించారు.



వంట సామాగ్రిని అడ్డుకున్న అంగన్‌వాడీ వర్కర్లు



నవతెలంగాణ-మియాపూర్

ఐదు రోజులుగా అంగన్‌వాడీ వర్కర్స్ చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేయడంలో భాగంగా శేరిలింగంపల్లి ప్రాంతంలోని వివిధ అంగన్‌వాడీ సెంటర్లలో సామాగ్రిని తీసుకొచ్చి వేసే ప్రయత్నం చేస్తున్నారని దీనిని తమ సంఘం ఆధ్వర్యంలో అడ్డుకున్నారని సీఐటీయూ శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి కొంగర కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె నిర్వహిస్తుంటే కొంతమంది అధికారులు బలవంతంగా వంట సామాగ్రిని సెంటర్లలో వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఒకవైపు సమ్మె నడుస్తుంటే మరోవైపు ఉన్నత అధికారులు వర్కర్లను బెదిరిస్తూ వర్కర్లకు సంబంధంలేని వ్యక్తులతో వంట సామాగ్రిని సెంటర్లలో బలవంతంగా వేస్తున్నారని, తాళాలు సైతం పాలకొడుతున్నారని, సెంటర్లలో విలువైన సామాగ్రి పోతే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇలాంటి సమ్మె వ్యతిరేక చర్యలకు పాల్పడితే తమ చేసే పోరాటం ఇంకా తీవ్రం చేయాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జ్యోతి, సురేఖ, రాధా, వసంత, లక్ష్మి, కళ్యాణి, శిల్ప, రూప తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభను జయప్రదం చేద్దాం

- కాంగ్రెస్ న్రార్సింగ్ పధాన కార్యదర్శి కిషన్



నవతెలంగాణ-గండిపేట్

కాంగ్రెస్ అధిష్టానం తలపెట్టిన విజయభేరి సభను జయప్రదం చేద్దామని నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్ అన్నారు. శనివారం నార్సింగ్ మున్సిపాలిటీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ విజయభేరి సభకు నార్సింగ్ మున్సిపాలిటీ నుండి కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే ప్రియాంక గాంధీ మాణిక్ ఠాగూర్‌ను తెలంగాణకు రాబోతున్నందున వారి సభను సక్సెస్ చేసేందుకు తరలిరావాలన్నారు. తెలంగాణలో సీడబ్ల్యూసీ సమావేశాలు నిర్వహించడంతో కాంగ్రెస్‌కు మరింత ప్రత్యేకత చాటుకునే అవకాశముందన్నారు. ఈ సభకు గండిపేట మండలం నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

బండ్లగూడలో స్వచ్ సర్వేక్షణ కార్యక్రమం





నవతెలంగాణ-గండిపేట్

కార్పొరేషన్ పరిశుభ్రంగా చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మేహర్ మహేందర్ గౌడ్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. శనివారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పేరం చెరువులో ఇండియా లీగ్ స్వచ్ పేరిట కార్యక్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ.. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌ను పరిశుభ్రతల ముందుంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేస్తూ పరిశుభ్రతను పాటించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణపైన విద్యార్థులతో ర్యాలీతో పాటు, ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు తలారి చంద్ర శేఖర్, అస్లంబిన్, మేనేజర్ వేణు గోపాల్ రెడ్డి, హెల్త్ ఇన్‌స్పెక్టర్ నరేష్, డీఈ యాదయ్య, ఏఈ రాజ్ కుమార్, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీల సమస్యలు పట్టించుకోని బీఆర్ఎస్'



నవతెలంగాణ-కేశంపేట

అంగన్‌వాడీల సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకో వడంలేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండల కేంద్రంలో 6 రోజులుగా అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు శనివారం ఆయన మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ..అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని అంగన్‌వాడీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి సీఎం కేసీఆర్ ప్రతి ప్రభుత్వ రంగ ఉద్యోగులనూ పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గూడ వీరేశం, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, జగదీశ్వర్, తుమ్మల గోపాల్ ముదిరాజ్, గిరి యాదవ్, రుప్ల నాయక్, రావుల పెంటయ్య ముదిరాజ్, రాములు, శ్రీధర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాఘవేందర్ రావు, మనోహర్ గౌడ్, ఆనంద్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అవధులు లేని లక్ష్యాలను సాధించాలి



ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సతీమణి సబితా ఆనంద్ ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ మెతుకు సబితా ఆనంద్ శనివారం వికారాబాద్ రిక్షా కాలనీ సమీపంలోని కేజీబీవీ విద్యాలయం లో ఈ నెల 18న చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి జన్మది నాన్ని పురస్కరించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సబితా ఆనంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించి, తగు ఆరోగ్య సూచనలు చేశారు. 400 మంది విద్యార్థులకు శానిటేషన్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

కాంగ్రెస్ విజయభేరిని జయప్రదం చేయండి

- సత్యంరావు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నేడు నిర్వహిస్తున్న కాంగ్రెస్ విజయభేరి సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానుల నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం పీసీసీ ప్రతినిధి సత్యం రావు కోరారు. దశాబ్దాల తెలంగాణ కళను సాకారం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో దేశాన్ని ఏకం చేసిన రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌ల నుంచీ ప్రజలు విజయభేరి సభకు పెద్దఎత్తున హాజరై కాంగ్రెస్‌కు మద్దతు తెలపాలని కోరారు. కాంగ్రెస్‌కు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తా బాధ్యతగా కార్యోన్ముఖులు కావాలని పిలుపినిచ్చారు.

మర్పల్లి మండల కేంద్రంలో శనివారం బీఎస్పీ సమావేశానికి బీ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై ర్యాలీ నిర్వహించారు.ర్యాలీలో పలువురు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్పల్లి



IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XI ADDL. METROPOLITAN MAGISTRATE AT- RAJENDRANAGAR
O.S. No. 323 OF 2023

BETWEEN:
1. Mohammed Farhan Hussain, S/o.Sri Late Mohammed Hamed Hussain
2. Sri. Mohammed Fardan Hussain, S/o. Sri Late Mohammed Hamed Hussain
3. Sri. Mohammed Faizan Hussain, S/o. Sri Late Mohammed Hamed Hussain ... Petitioners/Plaintiffs

AND

1. The Thasildar/Mandal Revenue Officer, Rajendranagar.
2. To All Concerns ...Defendants/Respondents

Please take summons that the Plaintiffs have filed the present Suit for Declaration as Legal Heirs of the deceased Sri. Sri Late Mohammed Hamed Hussain, and to his estate. The Hon'ble Court has ordered substituted service of summons by way of Paper Pubkication. Therefore, if any one having any objection can appear before the Hon'ble Court either in person or through Advocate on 29.09.2023at 10-30 a.m. with out fail as other wise the case will be heard and decided on merits.

MANDAPATI MURALI KRISHNA
MUTHYALA PRAVEEN
ADVOCATES & ASSOCIATES
Cell : 7702207070 & 8686398828

IN THE COURT OF HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : VIKARABAD
OS.NO. 423/2021

BETWEEN:
Smt. Police Vijaya ....Plaintiff
AND
Anthireddygari Kista Reddy & Others ...Defendants

Summons/Notice to Defendant No.6 (U/o V Rule 20 of CPC)

To
6) Anthireddygari Mal Reddy S/o. Nagi Reddy, Aged 30 yrs, Occ: Agri., R/o. H.No. 3-40, Pulmamidi (V), Nawabpet (M), Vikarabad District. ...Defendant No.6

Take notice that the above suit is filed for Partition and Separate Possession against you and others and the Summons/notice could not be served in ordinary way through court and RP inspite of Several processes and hence the Hon'ble Court ordered for substitute service and the same is posted on 06-10-2023 for your appearance.

Therefore you are required to be present in the court of Hon'ble Prl. Junior Civil Judge, at Vikarabad either personally or through an Advocate at 10.30 AM on 06-10-2023, along with proper documents, failing which the suit will be decided on the basis of material available before the Hon'ble Court.

Hence this Notice
//BY THE ORDER OF THE HON'BLE COURT//

Place : Vikarabad
Date:15-09-2023

N. BASWARAJ
N. SUDHANSH PATEL
V.TULSI RAM
ADVOCATES
Vikarabad
Cell No. 9440710900

IN THE HONOURABLE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE CUM SPECIAL JUDGE FOR SC& ST AT VISAKHAPATNAM
I.A No: 625/2022 in A.S. No: 182/2018

Between:
Sri.Gorapalli Vasudeva Rao ...**Petitioner/Appellant**
And
Sri.Palla Surya Prakasa Rao and others ...**Respondents**

NOTICE

5th Respondent:
Smt. Palla Anuradha W/o Gunta Ramesh Kumar, D/o Late Palla Suryaprkasa Rao, D No:10, NIRD Campus, Rajendranagar, Rangareddy District, Telangana State.

Take notice that the above named Appellant has filed the above Appeal against the Decree and Judgment of the trial court dated: 30.01.2018 in OS No.1153/2006 on the file of learned IV Additional Senior Civil Judge, Visakhapatnam, as the first respondent i.e., your father died, an application was filed seeking to implead the Legal Heirs of the first respondent in which you are the Fifth Respondent; You are hereby summoned to appear in the above court in person or through by a pleader duly instructed and able to answer all material questions relating to the above Suit on **03.10.2023 at 10.30 A.M.** In default of your appearance on that day the Suit will be heard and determined in your absence basing on the material available in the court.

USV PRASAD
P.SUKUMAR RAO
Advocates
Dondaparthi Bazar Road, Visakhapatnam-16

PUBLIC NOTICE

The General public are hereby informed **Sri. Amgoth Srinivas S/o. Amgoth Devla aged about 41 years, Occ: Driver, R/o. H. no: 17-1-383/A/16/303, NRSR Nagar, Saidabad, Hyderabad - 500 059** approached my client M/s. Shriram Finance Ltd., Mehdipatnam Branch, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed No: 34582/2019, dated 6.12.2019, regd., by S.R.O., Ibrahimpatnam in his favour with my client towards secure the loan amount.

If any person/s or Financial institutions have any objection, claim or interest or Right in the below mentioned property may approach the undersigned within seven days from the date of this publication, otherwise my client will proceed with the transaction

SCHEDULE OF THE PROPERTY

All that the open pot No: 1, admesuring 135 sq., yards or 11.87 sq., mtrs., out of total extent 155 bounded by:
North :- Neighbours land
South :- 25 feet wide road
East :- Neighbours land
West :- Plot No: 2

N.V.RAMANA MURTHY, ADVOCATE
1-2-215/15/2 DOMALGUDA, HYDERABAD.
PHONE : 9440142424

IN THE COURT OF THE HON'BLE, JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: MAHESHWARAM
I.A No. 1216 OF 2022 IN I.A No.29 OF 2019 IN O.S.No. 03 OF 2019

Between:-
Gulvi Ganesh .....Plaintiff
AND
Gulvi Bikshapathi & others .....Defendants

To
R.18 Gunturu Kiran Kumar S/o Sri Gunturu Venkateswara Rao, Age: 28yrs, Occ : Business, R/o H.NO. 1-66, Laibrery, Chowtapalli, Krishna dist-521323,
R.24 Rachabathuni Ajay Kumar S/o R. Srinivasa Rao, Age: 26 yrs, Occ: Business, R/o. H.No. 3/97, Mallavolu, Krishna district-521 162
R.28 Kalva Lakshim, W/o Ravinder, Age: 38 years, Occ: Housewife, R/o H.No. 4-68/A Saraswathiguda Village, Kandukur Mandal, R. R. District

Please take Notice that my client Gulvi Ganesh has filed the above case for partition of suit schedule property into equal shares respect of the suit schedule property on the file of the Junior Civil Judge, cum XVII Addl. M.M. court at Maheshwaram Ranga Reddy District. The above said case is posted to **21-09-2023** for your appearance at 10.30 A.M. personally or through on advocate or Else the matter will be decided Ex-party

SCHEDULE OF PROPERTY

All the Agriculture land total Admeasuring Ac. 1-01gts, in Sy. No. 97/25/23A, Situated at Lemoor Village, under Grampanchayat of Agarmiyaguda, kandukur Mandal, Ranga Reddy Dist. Bounded by: **NORTH**: Land of Kovva Sattaiah. **SOUTH**: Land of Yellaiah and other, **EAST**: land of Ramaswamy. **WEST**: Land of Kambalapally Raji Reddy and others

(BY THE ORDER OF THE COURT)

E.ESRAYAL
Advocate
Flat No. 104, Srivani Apartment Opp Amaravathi Bar and Restaurant, Vishnupuri Colony Saroor Nagar Hyd.
Cell No: 9948097298, 9440438252

PUBLIC NOTICE

The General Public are hereby informed and notified that my Client, **V. Sujatha, D/o. A.V. Benjamin, W/o. N. Praveen Kumar, aged 47 years, R/o Flat No.13, Block No.32, MIG-II, Bagh Lingampally, Hyderabad,** is the absolute owner and peach full Possessor of all that the piece and parcel of open Plot no.43, area 200 Sq. yards, or 167.226 Sq. mtrs, in S.No. 241, Situated at Mangalpally Village, under the Gram Panchayath of Patelguda village, Ibrahimpatnam Mandal, R.R.Dist. Reg. No.1754/97, dated: 1.12.1997), under Registration dist, Registrar of Ibrahimpatnam, boundaries, **North**: Plot No.58, **South**: 30ft.road, **East**: Plot No. 42, **West**: Plot No.44, recently V. Sujatha, found that She lost a original sale deed No. 1754/1997, dated 1.12.1997 while travelling from Bonguloor X Road to Ibrahimpatnam by RTC Bus, She put all possible efforts to trace out the above said missing document, but all her efforts are in vain.

That, if any persons find the said document are requested to return back the same at Adibatla police station, or to my client or to the undersigned for which they will be suitably rewarded.

Mr. K. MADHAVA REDDY,
Advocate
Plot No.3, above Union Bank of India. B.N. Reddy Nagar, Hyderabad-70
9948334249, 9440434249

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE MAHESHWARAM AT RANGA REDDY DISTRICT
O.S. NO. 174 OF 2022

Between:
Smt C. Prema Kumari ..PLAINTIFF
AND
M/s. Vajra Prekon Estates and others ...DEFENDANTS

To,
1. M/s. Anagha Infra Developers Having office at Flat No. 201, Plot No. 425 and 426, 6 th Phase, KPHB, Hyderabad, Telangana Represented by its authorised representative Sri K. Premchand
2. M/s. FMG Property Floor Having office at MRLS Hub, 1 st Floor Plot No. 45, Jai Hind Enclave, Near Seasons Swimming Pool Ayyapa Society, Madhapur, Hyderabad – 81.Represented by its authorised representative

NOTICE

Please take notice that the above captioned suit is filed seeking a relief of Perpetual Injunction in favour of the Plaintiff and against the Defendants thereby perpetually injuncting and restraining the Defendants, their agents, henchmen, persons claiming through or under them from interfering into the suit schedule property of the Plaintiff.

SUIT SCHEDULE PROPERTY

All that land admeasuring Ac. 0-09 Gts in Sy. No. 25/2/AA situated at Ameerpet Revenue Village and Grampanchayat, Maheshwaram Mandal, Ranga Reddy, Under S.R.O. Maheshwaram and bound by:NORTH: Agricultural Land
SOUTH: Agricultural Land
EAST: Agricultural Land
WEST: Agricultural Land

That the above-suit stands posted to 20.09.2023 four your appearance and thus you are hereby directed to appear before the Hon'ble Court on 20.09.2023 at 10:30AM, failing which the matter will be decided as per material available on record.

(By order of the Hon'ble Junior Civil Judge)

M.S. FARHAN
Advocate
3-6-369/A/18, SVSKL Mansion, Himayath Nagar, Street No. 1 Hyderabad-29, Telangana

IN THE COURT OF THE HON'BLE, JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: MAHESHWARAM
I.A No. 1215 OF 2022 IN O.S.NO. 03 OF 2019

Between:-
Gulvi Ganesh .....Plaintiff
AND
Gulvi Bikshapathi & others .....Defendants

To
R.18 Gunturu Kiran Kumar S/o Sri Gunturu Venkateswara Rao, Age: 28yrs, Occ Business, R/o H.NO. 1-66, Laibrery, Chowtapalli, Krishna dist-521323,

Please take Notice that my client Gulvi Ganesh has filed the above case for partition of suit schedule property into equal shares respect of the suit schedule property on the file of the Junior Civil Judge, cum XVII Addl. M.M. court at Maheshwaram Ranga Reddy District. The above said case is posted to **21-09-2023** for your appearance at 10.30 A.M. personally or through on advocate or Else the matter will be decided Ex-party

SCHEDULE OF PROPERTY

All the Agriculture land total Admeasuring Ac. 1-01gts, in Sy. No. 97/25/23A,Situated at Lemoor Village, under Grampanchayat of Agarmiyaguda, kandukur Mandal, Ranga Reddy Dist. Bounded by: **NORTH** : Land of Kovva Sattalah. **SOUTH** : Land of Yellaiah and other, **EAST** : land of Ramaswamy. **WEST**: Land of Kambalapally Raji Reddy and others

(BY THE ORDER OF THE COURT)

E.ESRAYAL
Advocate
Flat No. 104, Srivani Apartment Opp Amaravathi Bar and Restaurant, Vishnupuri Colony Saroor Nagar Hyd.
Cell No: 9948097298, 9440438252

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE MAHESHWARAM AT RANGA REDDY DISTRICT
I.A. NO. 678 OF 2022 IN O.S. NO. 174 OF 2022

Between:
Smt C. Prema Kumari ..PLAINTIFF
AND
M/s. Vajra Prekon Estates and others ...DEFENDANTS

To,
1. M/s. Anagha Infra Developers Having office at Flat No. 201, Plot No. 425 and 426, 6 th Phase, KPHB, Hyderabad, Telangana Represented by its authorised representative Sri K. Premchand
2. M/s. FMG Property Floor Having office at MRLS Hub, 1 st Floor Plot No. 45, Jai Hind Enclave, Near Seasons Swimming Pool Ayyapa Society, Madhapur, Hyd – 81. Represented by its authorised representative

NOTICE

Please take notice that the above captioned I.A. is filed seeking a relief of temporary ad interim Injunction in favour of the Petitioner and against the Respondents thereby perpetually injuncting and restraining the Defendants, their agents, henchmen, persons claiming through or under them from interfering into the peaceful possession of the petition schedule property of the Petitioner.

PETITION SCHEDULE PROPERTY

All that land admeasuring Ac. 0-09 Gts in Sy. No. 25/2/AA situated at Ameerpet Revenue Village and Grampanchayat, Maheshwaram Mandal, Ranga Reddy, Under S.R.O. Maheshwaram and bound by:NORTH: Agricultural Land
SOUTH: Agricultural Land
EAST: Agricultural Land
WEST: Agricultural Land

That the above-I.A. stands posted to 20.09.2023 four your appearance and thus you are hereby directed to appear before the Hon'ble Court on 20.09.2023 at 10:30AM, failing which the matter will be decided as per material available on record.

(By order of the Hon'ble Junior Civil Judge)

M.S. FARHAN
Advocate
3-6-369/A/18, SVSKL Mansion, Himayath Nagar, Street No. 1 Hyderabad-29, Telangana

గోలి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-ఆమనగల్

గోలి శ్రీనివాస్‌రెడ్డిని బీఆర్ఎస్ యువ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆయన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్‌గా నియమింపబడిన సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గోలి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించినట్టు బీఆర్ఎస్ నాయకులు నేనావత్ నరేందర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, నాయకులు నాగిళ్ళ తిరుపతయ్య, సందీప్, నార్య ప్రభాస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలి

కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావు



నవతెలంగాణ-గండిపేట్

కేసీఆర్ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులందరూ సద్విని యోగించుకోవాలని కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావు అన్నారు. శనివారం నార్సింగ్ మున్సిపాలిటీలోని ఆరోవ వార్డులో కొత్తగా వితంతులకు మంజూరైన పింఛన్లను అర్హత పత్రాలను కౌన్సిలర్ అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ..నిరుపేదలను ఆదుకునేందుకు అనేక సంక్షమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతునట్టు తెలిపారు. హరులైన పేదలను గుర్తించి వారికి సంక్షేమ పథకాల అందిస్తున్నట్టు వెల్లడించారు. తమ వార్డులో పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అండగా నిలుస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్ల కృష్ణ



నవతెలంగాణ-శంకర్‌పల్లి

చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్ల కృష్ణ అన్నారు. శనివారం శంకర్‌పల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు ఢిల్లీలో పార్లమెంటు ఆవరణలో ఈనెల 21వ తేదీన ధర్నా చేపట్టనున్నట్టు తెలిపారు. బీసీ సంఘం నాయకులు, పీహెచ్‌డీ విద్యార్థులు, బీసీ ఎమ్మెల్యేలు అందరూ అధిక సంఖ్యలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

- సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-చేవెళ్ల

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. చేవెళ్ల ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె 6వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహణ సభ్యులు పామేనా భీం భరత్ మాట్లాడుతూ పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్ల తప్పా, మనం ఎదుర్కొంటున్న సమస్యలు పోరాడితేనే పరిష్కారమవుతాయని' అన్నారు. ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పడి 35 ఏండ్లు కావస్తున్న ప్రతి ఏండాది ఉద్యమాలు చేయవల్సి రావడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మీరు కోరుకునే డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రెటరీ భార్గవరాం, మాజీ సర్పంచ్ ముక్కు రవి, నాయకులు అక్తర్ పాషా, ఆనంద్, ప్రభాకర్, ప్రవీణ్, బాలరాజ్, రఘు, యాదయ్య, నవీన్, నరేందర్, రాంచందర్, నర్సిములు, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-షాబాద్

షాబాద్ మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆల యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్ రవీందర్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ బర్క శివకుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విజయభేరి సభకు వేలాదిగా తరలిరండి

- మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్
- తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో బహిరంగ సభ



నవతెలంగాణ-యాచారం

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ జ్యోతిశ్రీనివాస్ నాయక్ కోరారు. శనివారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు పుట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఈ సభకు ఏర్పాట్లు చేస్తుందన్నారు. మండల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి వందలాదిగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ ఇచ్చిన తల్లి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ హాజరవుతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభతో తెలంగాణలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే విధంగా ఏర్పాట్లు చేశారని తెలియజేశారు. మండలంలోని ప్రతి ఊరి నుంచి వందల సంఖ్యలో కాంగ్రెస్ అభిమానులు పాల్గొనాలని ఆమె వెల్లడించారు.

పాలమూరు ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి తరలిన బీఆర్ఎస్ మంచాల నాయకులు



నవతెలంగాణ-మంచాల

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న పాలమూరు-రంగా రెడ్డి ఎత్తి పోతల పంప్‌హౌస్ ప్రారంభోత్సవానికి మంచాల మండల బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సభకు మంచాల నుంచి బయలు దేరిన బస్సులో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్, ఎంపీపీ జాటోత్ నర్మదాలచ్చిరాం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్, పీఏసీఎస్ చైర్మెన్ బుస్సు పుల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ. జానీపాషా, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గంట విజయ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులున్నారు.

అంగన్‌వాడీల అరెస్టు అప్రజాస్వామికం

- సీఐటీయూ జిల్లా నాయకులు గుమ్మడి కురుమయ్య
- శాంతియుతంగా సమ్మె చేస్తున్నా, అరెస్టు చేయడం అప్రజాస్వామికం



నవతెలంగాణ-ఆమనగల్

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లను, హెల్పర్లను, సీఐటీయూ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని సీఐటీయూ జిల్లా నాయకులు గుమ్మడి కురుమయ్య ఆరోపించారు. శనివారం కొల్లాపూర్ బహిరంగ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్డు మార్గాన వెళ్లిన సందర్భంగా ఆమనగల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ యూనియన్ టీచర్లు సంధ్య, లీలావతి, అలివేలు, రాజ్యలక్ష్మి, అనసూయమ్మ, పద్మ, యాదమ్మ, సుగుణమ్మ, సుజాత, సునీత, పలువురు హెల్పర్లతో పాటు సీఐటీయూ జిల్లా నాయకులు గుమ్మడి కురుమయ్యను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా సీఐటీయూ నాయకులు గుమ్మడి కురుమయ్య మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించకుండా శాంతియుతంగా సమ్మె చేస్తున్న వారిని తెల్లవారుజామునే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్ వాడీలు చేపడుతున్న నిరవధిక సమ్మె పోరాటం తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కొనసాగుతోందన్నారు. ఇలాంటి అక్రమ అరెస్టులతో పోరాటం మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

నేడు కాంగ్రెస్ జయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

నేడు మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ మున్సిపల్‌లో నిర్వహించే కాంగ్రెస్ జయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం శంకర్‌పల్లిలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు వై.ప్రకాష్‌గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నిర్వహించే జయభేరి సభకు శంకర్‌పల్లి మండలంలోని ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. శంకర్‌పల్లి మండలం నుంచి 33 వెహికిల్స్ అరేంజ్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని కోరారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ జాతీయ అగ్రనేతలు సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ, రాహుల్‌గాంధీ, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిలు హాజరవుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ చేస్తున్న నిరంకుశన పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసిన పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. అలాంటి పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలంటే ప్రజలందరూ కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శంకర్‌పల్లి మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్‌రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహబూబ్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, సిహెచ్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం శంకర్‌పల్లి అరుణోదయ యూత్ క్లబ్ వద్ద అండర్ 14,17 బాల బాలికలకు (శంకర్పల్లి, చేవెళ్ల,



షాబాద్ మండలాలు) కబడ్డీ క్రీడలు అరుణోదయ యూత్ క్లబ్ అధ్యక్షుడు జూలకంటి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో క్రీడలను ఆమె ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరిక మాన సిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ వై. ప్రకాష్, అరుణోదయ యూత్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, అరుణోదయ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లాలీ ఉన్నారు.

దేవాదాయ భూమి స్వాధీనం

- దేవాదాయ శాఖ అధికారులు



దేవాదాయ భూమిలో బోర్డును ఏర్పాటు చేసిన అధికారులు

నవతెలంగాణ-షాబాద్

షాబాద్ శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానానికి సంబంధించిన భూములను శనివారం దేవాదాయ శాఖ అధికారులు ఆధీనంలోకి తీసుకున్నారు. షాబాద్ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 1902లో 2 ఎకరాల11 గుంటల భూమిని దేవాదాయ శాఖ ట్రిబునల్ ఉత్తర్వుల మేరకు స్వాధీన పరుచుకున్నారు. దేవా దాయ శాఖ సహాయ కమిషనర్, రంగారెడ్డి జిల్లా అధికారి ఆదేశాల మేరకు స్వాధీన పరుచుకుని, ఆ భూమిని గ్రామస్తుల సమక్షంలో దేవాదాయ భూమిగా గుర్తిస్తూ బోర్డు ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవా దయ శాఖ రెవెన్యూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనిత, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ శేఖర్, మండల రెవెన్యూ సిబ్బంది, దేవాదాయ శాఖ వివిధ ఆలయాల ఈఓలు, సిబ్బంది మధుబాబు, దేవస్థాన ఈఓ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కృష్ణమ్మ నీళ్లు తెచ్చిన కారణ జన్ముడు కేసీఆర్



షాబాద్ నుంచి బయలుదేరుతున్న ఎమ్మెల్యే యాదయ్య, జడ్పీటీసీ అవినాష్‌రెడ్డి తదితరులు

నవతెలంగాణ-షాబాద్

కృష్ణమ్మ నీరు తెచ్చి, పాలమూరు ప్రజల పాదాలు కడుగుతానని చెప్పి నేడు ఆ కలను సహకారం చేస్తున్న సీఎం కేసీఆర్ నిజంగా కారణజన్ముడని ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. శనివారం ఉదండాపూర్ ప్రాజెక్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలమూరు ప్రజల దశాబ్దాల కల నెరవేరే సమయం ఆసన్నమైందన్నారు. పదేండ్ల స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారధ్యంలో పాలమూరు దశ దిశ మారిందన్నారు. రంగారెడ్డి- పాలమూరు ఎత్తి పోతల పూర్తితో 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుండడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ సాధించిన ఈ శతాబ్దపు అద్భుత విజయమన్నారు. పాలమూరు జల విజయం సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సింగ్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో అనురాధ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టాలి

ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కిరణ్ పూలె మాదిగ

నవతెలంగాణ-తలకొండపల్లి

ఈనెల 18 నుంచి 22 వరకు నిర్వహించే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించాలిని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కిరణ్ పూలె మాదిగ అన్నారు. శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ రోడ్డుపైన ఆవరణలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరహార దీక్ష రెండోవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ఎస్సీ వర్గీకరణ చేస్తానని వేదికలపై హామీలిచ్చి, అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత రిలే నిరాహారదీక్ష దీక్షలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోతుగంటి మహేశ్, మల్లేష్, జంగయ్య, కిరణ్, భరత్, మల్లేష్, రవితేజ, ఆదేశ్, రమేష్, గణేష్, సందీప్, సురేష్, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ బహిరంగ సభకు తరలాలి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

17న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ మున్సిపల్ పరిధిలో నిర్వహించే కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు ప్రజలందరూ అధిక సంఖ్యలో తరలి రావాలని కాంగ్రెస్ మైనార్టీల మండల అధ్యక్షులు మహబూబ్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ జాతీయ అగ్రనేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిలు హాజరవుతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలందరూ తుక్కుగూడలో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతున్నారని వెల్లడించారు.ఈ సభను విజయవంతం చేసేందుకు రంగారెడ్డి జిల్లా లోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

నేడు విజయభేరి బహిరంగ సభకు తరలిరావాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహణ సభ్యులు పామెన భీం భారత్



నవతెలంగాణ-షాబాద్

నేడు తుక్కుగూడలో కాంగ్రెస్ నిర్వహిస్తున్న విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహణ సభ్యులు పామెన భీం భారత్ అన్నారు. శనివారం నాగర్ గూడలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుక్కుగూడలో నిర్వహించే విజయభేరి బహిరంగ సభకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ఈ సభకు హజరవుతున్నట్టు తెలిపారు.ఈ సభను విజయవంతం చేసేందుకు, షాబాద్ నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భార్గవరాం, ఎంపీటీసీ మల్లేష్, మాజీ సర్పంచ్ ముక్కు రవి, సీనియర్ నాయకులు అక్తర్ పాషా, రజక సంఘం నాయకులు లక్ష్మణ్, వేణు, ఆనందు, ఆంజనేయులు, నర్సిములు, ప్రభాకర్, ప్రవీణ్, రాంచంద్రయ్య, నర్సిములు, జగన్, మాణిక్యం, బాలరాజ్, యాదయ్య, సుదర్శన్, దయాకర్ ఉన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించేందుకు హజరవుతున్న సీఎం కేసీఆర్‌కు సభకు శనివారం శంకర్‌పల్లి మండలం నుంచి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. నవతెలంగాణ-శంకర్‌పల్లి



గట్టు ఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి : మహిళా సంఘాలు

76వ రోజుకు చేరిన రిలే దీక్షలో మహిళా సంఘాలు



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని మహిళా సంఘాలు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శనివారం 76వ రోజుకు చేరింది. ఈ దీక్షకు కాంగ్రెస్ మండల నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మ్యాక శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్, రేణురెడ్డి, దుబ్బ చెన్నయ్య, కొమ్ము చెన్నయ్య,చంద్రయ్య, కోల రమేష్, గుండ్రాతి జంగయ్య, పవన్ వాల్మీకి, సాయిరాం, శివయ్య, నరారి పాండు, శీనురెడ్డి, బాలయ్య, రంగారెడ్డి గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విజయభేరి సభను జయప్రదం చేయండి

- వైసీపీ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-యాచారం

నేడు మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని వైస్.ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి మల్రెడ్డి రంగారెడ్డి పిలుపు మేరకు నేడు తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభకు కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమృత సాగర్, ఎంపీటీసీలు జ్యోతిఅరవిందు నాయక్, లక్ష్మిపతిగౌడ్, నాయన సుదర్శన్‌రెడ్డి, రాజు రెడ్డి, రవి, రాకేష్, మహేష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-తలకొండపల్లి

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు భారీ బహిరంగ సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులకు, మండల కేంద్రంలో వెల్జాల్, దేవుని పడకల్, చుక్కాపూర్, చీపునుంతల, పడకల్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన వాహనాలకు జెండా ఊపి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. శనివారం ఆయన మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు, కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దశాబ్దాల కళను సాకారం చేసేందుకు బీఆర్ఎస్ తెలంగాణకు బంగారు బాటలు వేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ముజిబూర్ రెహమాన్, శ్రీరాములు, బందులాల్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, పరందాములు, తుడుం శ్రీశైలం, చెన్న కేశవులు, సుల్తాన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

'ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి '



నవతెలంగాణ-షాద్‌నగర్

ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 21న షాద్‌నగర్ పట్టణంలో పద్మశాలి భవన్‌లో నిర్వహించే ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహరాజ్ హాజరవుతారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడున్న పార్టీలన్నీ అగ్రవర్ణ చేతుల్లోనే ఉండటాన్ని వ్యతిరేకిస్తూ ఈ తెలంగాణ రాష్ట్రంలోని 93 శాతం ప్రజలకు ధర్మసమాజ్ పార్టీ మాత్రమే న్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ధర్మసమాజ్ పార్టీ ద్వారా రాజ్యాధికారం సాధించి సబ్బండ కులాలకు సమాన వాటా పంచడం కేవలం ధర్మసమాజ్ పార్టీకే సాధ్యమవుతోందన్నారు. డాక్టర్ విషారధన్ మహరాజ్ నాయకత్వంలో ఈ దోపిడీ ప్రభుత్వాలను భూస్థాపితం చేసి పూలే, అంబేద్కర్, కాన్షిరాం కోరుకున్న బహుజన రాజ్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు రాఘవేంద్ర ముదిరాజ్, భిక్షపతి, జిల్లా నాయకులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీని తిప్పికొట్టాలి

తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే.. : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-రాజపేట

వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా, దున్నేవారికే భూమి కోసం సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపిన ఘన చరిత్ర కమునిస్టులది.. దీనికి మతరంగు వేయడానికి బీజేపీ చేసే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం యాదాద్రిభువనగిరి జిల్లా రాజపేట మండలం రేణికుంటలోని చింతలపూరి రాంరెడ్డి విగ్రహం వద్ద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుపల్లి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చింతలపూరి రాంరెడ్డి పాత్ర గొప్పదని చెప్పారు. సాయుధ పోరాటంలో రామిరెడ్డిని ఎదిరించలేక రజాకార్లు దొంగచాటుగా హత్య చేశారన్నారు. హిందూ భూస్వాములు, ముస్లిం రజాకార్లు ఒక్కటై పేద రైతుల్ని చిత్రహింసలు పెట్టారని.. ఆ సమయంలో కులమతాలకతీతంగా ప్రజలను సాయుధులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టులు జరిపిన పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని వివరించారు. ఆనాటి పోరాట ఘటనలకు, బీజేపీ మతం రంగు వేయాలని చూస్తోందని, కుటిల యత్నాలను మానుకుని ఈ ప్రాంత ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరాడుతుందని చెప్పారు. ముందుగా చింతల పూరి రాంరెడ్డి విగ్రహం వద్దకు భారీ ప్రదర్శన నిర్వహించారు. రాంరెడ్డి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సింగిల్‌విండో చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజ్‌గౌడ్, సభ్యులు బబ్బూరి పోశెట్టి, మండల కార్యదర్శి బబ్బురి శ్రీనివాస్, డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పీఎస్ఎం జిల్లా కార్యదర్శి హీర్లపల్లి ముత్యాలు, రాష్ట్ర కమిటీ సభ్యులు రవి, కొండ భిక్షపతి, శివ తదితరులు పాల్గొన్నారు.



వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా సాగినదే సాయుధ పోరాటం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావు

గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభ

నవతెలంగాణ-మియాపూర్

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం సాగినదే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని హైదరాబాద్ గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం సభ నిర్వహించారు. ఈ సభలో డీజీ నర్సింహారావు మాట్లాడుతూ.. సాయుధ పోరాటంతో సంబంధం లేని వారు నేడు ఇష్టానుసారంగా మాట్లాడుతు న్నారన్నారు. చరిత్రను వక్రీకరించే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రాంతంలో జాతి, కులం, మతం, ప్రాంతానికి అతీతంగా నిజాం నవాబుకు వ్యతిరేకంగా నిర్వహించిన మహత్తర పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటం అని గుర్తు చేశారు. ఇంతటి పోరాటాన్ని బీజేపీ, దాని పరివారం కేవలం ముస్లిం రాజుకు వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటంగా అభివర్ణిస్తున్నాయని విమర్శించారు. ఈ పోరాటానికి బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటంలో కమ్యూనిస్టులు వీరోచితంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. సాయుధ పోరాటంలో అమరులైన వారందరికీ నివాళి అర్పించాల్సిన అవసరం ఉందన్నారు. నాటి చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీకే సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలి

- జేడీ కార్యాలయం ముందు గొర్రెల మేకల పెంపకందారుల ధర్నా

నవతెలంగాణ -కొత్తగూడెం

గొర్రెలు, మేకల పెంపకందారులకు రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం నాయకులు శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జేడీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చల కూర శ్రీను, నాయకులు మల్లె బోయిన లింగయ్య మాట్లాడుతూ.. రెండో విడతలో గొర్రెల పంపిణీ ఇంకా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీడీ కట్టిన గొర్ల, మేకల పెంపకం దారులందరికీ వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని, గ్రామాల్లో రాజకీయ ప్రమేయంతో యూనిట్లు పంచుతున్నారని ఆరోపించారు. తూతూ మంత్రంగా ఒకటి, రెండు యూనిట్లు పంచి అందరికీ ఇచ్చామని ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు. అనంతరం పశుసంవర్ధక శాఖ జేడీకి మెమోరాండం ఇచ్చారు. జేడీ స్పందిస్తూ.. ఎన్నికలు రాకముందే డీడీ కట్టిన గొర్రెల పెంపకం అందరికీ గొర్రెలు పంచే విధంగా ప్రభుత్వంతో మాట్లాడతా నన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల, పెంపకందారుల సంఘం నాయకులు రమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

- సమ్మెను విరమింపజేసేందుకు చర్యలు తీసుకోవాలి
- సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. వారు చేస్తున్న సమ్మెను విరమింపజేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు శనివారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు వారి సమస్యల పరిష్కారం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు గత 45 ఏండ్లుగా ఐసీడీఎస్‌లో పనిచేస్తున్నారని వివరించారు. పేద ప్రజలకు వివిధరకాల సేవలందిస్తున్నారని తెలిపారు. వారందరూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద మహిళలని పేర్కొన్నారు. నేటికీ కనీస వేతనం, పెన్షన్, ఈఎస్‌ఐ, ఉద్యోగ భద్రత వంటి చట్టబద్ధ సౌకర్యాలకు నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలను అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చినా పరిష్కారం కాకపోవడంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. కర్నాటకలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. కేరళ, బెంగాల్, అస్సాం తదితర రాష్ట్రాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నాయని వివరించారు. శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గతనెల 18న అంగన్‌వాడీ ఉద్యోగ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామంటూ నిర్దిష్టమైన హామీ ఇచ్చారని పేర్కొన్నారు. దీనికి భిన్నంగా అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్, టీచర్లకు రూ.లక్ష, మినీ టీచర్లు, హెల్పర్లకు రూ.50 వేల చొప్పున ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పెన్షన్, ఈఎస్‌ఐ వంటి వాటికి సంబంధించి ఎలాంటి స్పందన లేకపోవడంతో విధిలేక సమ్మెకు దిగారని పేర్కొన్నారు. కావున అంగన్‌వాడీ ఉద్యోగుల విషయంలో సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని ప్రధానమైన డిమాండ్ల పరిష్కారంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలనీ, సమ్మెను విరమింపజేయాలని కోరారు.

ప్రధానమైన డిమాండ్లు

- అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి.
- కనీస వేతనం రూ.26 వేలివ్వాలి.
- పెన్షన్, ఈఎస్‌ఐ, గ్రాట్యుటీ వంటి సౌకర్యాలు కల్పించాలి.
- ఉద్యోగ విరమణ సమయంలో టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ. ఐదు లక్షలు చెల్లించాలి.
- రిటైర్మెంటు వయస్సును 60 ఏండ్లుగా నిర్ణయించాలి.
- ఐసీడీఎస్ పథకానికి నిధులు పెంచి మరింత బలోపేతం చేయాలి.

తెలంగాణ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమే..

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ



బోడకొండ ఖిల్లాను సందర్శించిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-మంచాల

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్ అన్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఎల్లమ్మతండా గ్రామానికి చెందిన గునుకుల మల్లయ్య, గునుకుల సోమయ్యను బోడకొండ ఖిల్లాపై నైజాం రజాకార్లు సజీవ దహనం చేశారు. ఆ ప్రాంతాన్ని శనివారం సీపీఐ(ఎం) బృందం సందర్శించింది. అనంతరం మీడియా సమావేశంలో నేతలు మాట్లాడుతూ.. పన్ను శిస్తులకు వ్యతిరేకంగా రైతులను ఏకం చేస్తున్న గునుకుల మల్లయ్య, సోమయ్యను రజాకార్లు బోడకొండ గుట్టపైకి తీసుకెళ్లి అతిదారుణంగా సజీవ ఖననం చేశారని తెలిపారు. తర్వాత ప్రజలంతా ఏకమై రజాకార్ల మూకలతో పోరాటం సాగించారని గుర్తు చేశారు. రాచకొండ కేంద్రంగా కామ్రేడ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు జరిగాయని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో సంబంధం లేని రాజకీయ పార్టీలు నేడు తమ రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్నాయని విమర్శించారు. నాడు నిజాంకు వ్యతిరేకంగా పోరాడింది కేవలం కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారని తెలిపారు. మూడు వేల గ్రామాలకు నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి లభించిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పోరాటానికి మతం రంగు పూసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సాయుధ పోరాట చరిత్రను తెలుసుకుని భవిష్యత్ ఉద్యమాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల యాదయ్య, మధుసూదన్‌రెడ్డి, బి.సామేల్, మండల కార్యదర్శి నాగిల్ల శ్యామ్‌సుందర్, నాయలకు దుబ్బాక రాంచందర్, కె.శ్రీనివాస్‌రెడ్డి, ఏ.నర్సింహ, ఆర్.జంగయ్య, సిహెచ్.జంగయ్య, జీ.నర్సింహ, పి.అంజయ్య, డి.కిషన్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుమలత తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ నుంచి విముక్తి చేసింది కమ్యూనిస్టులే..

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ జహీరాబాద్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వేలాదిమంది ప్రాణత్యాగం చేశారని, ఈ ప్రాంత ప్రజలను వెట్టిచాకిరీ నుంచి విముక్తి చేసింది కమ్యూనిస్టులేనని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభను సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం జహీరాబాద్ పట్టణంలోని భీంభవన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి.రాంచందర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో చుక్క రాములు ప్రసంగించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టులు, రైతులు, ప్రజలు నైజాం రజాకార్లు, జాగీర్దారులు, జమీందారులు, భూస్వాముల గూండాల చేతిలో బలయ్యారని గుర్తు చేశారు. అనేక మంది జైల్లో బంధించబడ్డారన్నారు. ఇంతకంటే మహోన్నతమైన పోరాటం భారతదేశంలో ఎక్కడా జరగలేదని వివరించారు. దోపిడీకి, అన్యాయానికి, దౌర్జన్యానికి వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటమన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బీజేపీ హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించడానికి ప్రయత్నిస్తోందన్నారు. బీజేపీ ఏరోజూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన లేదని చెప్పారు. కమ్యూనిస్టుల కారణంగానే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. బీజేపీవాదులు ఆంగ్లేయులకు బానిసలుగా ఉన్నారన్నారు. నేటికీ ఆర్ఎస్ఎస్ కార్యాలయంపై మువ్వల జెండా ఎగరదన్నారు.

ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకునే రాజకీయం బీజేపీ ప్రభుత్వం ప్రారంభించిందని విమర్శించారు. ఈ విధానాన్ని ప్రజలు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.జయరాజ్, జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి.రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ : మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు మూడు రోజుల పర్యటన కోసం వచ్చిన 250 మంది రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులతో కేటీఆర్ శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లలో చేపట్టిన ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలను వివరించారు. విద్యుత్, తాగునీటి సరఫరా సంక్షోభాలను అధిగమించినట్టు తెలిపారు. మౌలిక వసతుల కల్పనతో ఐటీ, ఐటీ అనుబంధ రంగాలు, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్టు వెల్లడించారు. ఐటీ ఉద్యోగాల కల్పనలో వరసగా రెండో సారి బెంగుళూరు నగరాన్ని హైదరాబాద్ దాటేసిందనీ, ఐటీ ఎగుమతులు, వరి ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ప్రతినిధులు తెలంగాణ బుల్లెట్ ట్రైన్ కన్నా వేగంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రశంసించారు.

ఐఆర్, ఫిట్‌మెంట్ అందించాలి

- కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్




నవతెలంగాణ - ముషీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతోపాటు కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఐఆర్ ఫిట్‌మెంట్ అందించి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఐఆర్, ఫిట్‌మెంట్ సాధనకు శనివారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సంగ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 40 వేల మంది కాంట్రాక్ట్ పద్ధతిన, సుమారు 90 వేల మంది ఔట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేస్తామని వాగ్దానం చేసి నేటికీ క్రమబద్ధీకరించకుండా అన్యాయం చేస్తోందన్నారు. లక్షా ముప్పై వేల మందికి పైగా ఉన్న ప్రభుత్వ ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, డైలీవేజ్ తదితర సిబ్బందిని దశల వారీగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించి కాంట్రాక్ట్ ఏజెన్సీలను రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా వేతనం చెల్లించాలని కోరారు. ఇప్పటికీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్యలో ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతున్నద న్నారు.కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. రాష్ట్రం ఏర్పడిన 9 ఏండ్ల కాలంలోనూ నికరంగా, నిబద్ధతతో ఫెడరేషన్ ఉద్యమిస్తున్నదని తెలిపారు. విజ్ఞప్తులు, వినతులతో ఈ ప్రభుత్వం మనగోడు పట్టించుకోదన్నారు.

సంఘటిత, ఐక్యశక్తిగా కదిలితేనే పాలకుల మెడలు వంచగల మని, హామీలు సాధించుకోగలమని అన్నారు. సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 15 వరకు నేటి బహిరంగ సభ ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 20 నుంచి 30 వరకు ఉమ్మడి జిల్లాల ఫెడరేషన్ సదస్సులు, అక్టోబర్ 1 నుంచి 5 వరకు డిమాండ్ బ్యాడ్జీలు, లంచ్ అవర్ డెమోన్‌స్ట్రేషన్‌లు, అక్టోబర్ 12, 13 తేదీల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 15లోపు డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెతో సమరశీల కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

జె.వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ నియామకాల్లో ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్, ఎన్ఎంఆర్ తదితర వర్కర్లకు ప్రాముఖ్య తనివ్వాలని కోరారు. వారి సర్వీసు ఆధారంగా దశల వారీగా రెగ్యులరైజ్ చెయ్యాల న్నారు. పర్మినెంట్ ఉద్యోగులకు అమలు చేసిన తేదీ నుంచే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పీఆర్సీ ఇవ్వాలని కోరారు. అలాగే, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రూ.10 లక్షలు ప్రమాద బీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, కృష్ణారెడ్డి, పద్మశ్రీ, కుమార్, మధు సోమన్న, సాంబయ్య, సురేష్, జనమా, పదీష్, సుమిత్ర, జగదీష్, విజయవర్ధన్ రాజులు పాల్గొన్నారు.




ప్రిన్సిపాల్ రామకృష్ణ

సింగూర్ గురుకుల విద్యార్థి అదృశ్యం.. ఆత్మహత్య

- ఆరు రోజుల తర్వాత మృతదేహం లభ్యం



(ఫైల్)

నవతెలంగాణ-పుల్కల్

ఆరు రోజుల కిందట అదృశ్యమైన సింగూరు గురుకుల విద్యార్థి మృతదేహం శనివారం లభ్యమైంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం అక్సాన్‌పల్లి గ్రామానికి చెందిన భార్గవ్‌ప్రసాద్ పుల్కల్ మండల పరిధిలోని సింగూరు గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 11న ఎవరికీ చెప్పకుండా అతడు పాఠశాల నుంచి బయటకు వెళ్లాడు. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ రామకృష్ణ విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేశారు. వారు చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికితే ఆచూకీ లభ్యం కాలేదు. అయితే, శనివారం ఉదయం ఇంటి వెనకాల నుంచి దుర్వాసన వస్తుండటంతోటా ప్రాంతంలో పరిశీలించగా.. భార్గవ్ ప్రసాద్ మృతదేహం లభించింది. కాగా పాఠశాలలో ఉడికీ ఉడకని అన్నం, నీళ్ల చారు, నాసిరకం కూర గాయలతో అన్నం పెడుతున్నారని భార్గవ్ పలుమార్లు తండ్రికి చెప్పాడు. కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో అక్కడే ఉండి చదువుకోవాలని తండ్రి చెప్పడంతో.. మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుని ఉంటాడు అని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణను 'నవతెలంగాణ' ఫోన్‌లో సంప్రదించగా.. గతనెల 13వ తేదీన భార్గవ ప్రసాద్‌కు జ్వరం వచ్చిందన్నారు. వెంటనే తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడితే.. కొన్ని రోజులపాటు ఇంటికి తీసుకెళ్లారని చెప్పారు. విద్యార్థిని పాఠశాలకు పంపించాలని సెప్టెంబర్ 1న సమాచారం అందించగా.. తిరిగి పాఠశాలకు తీసుకొచ్చారన్నారు. వచ్చిన కొన్ని రోజులకే 'నేను ఇక్కడ ఉండను.. నాకు టీసీ కావాలంటూ' భార్గవ్ పట్టుబట్టాడని, ఇప్పుడు టీసీ ఇవ్వడం కుదరదని తాము చెప్పామన్నారు. ఈ క్రమంలోనే ఎవరికీ చెప్పకుండా పాఠశాల నుంచి వెళ్లిపోయాడన్నారు. ఆ సమయంలో తాను కలెక్టరేట్‌లో సమావేశంలో ఉన్నానని చెప్పారు. భోజన విషయంలో ఎప్పుడో ఒకసారి పొరపాట్లు జరుగుతుంటాయి.. కానీ పిల్లలకు నాణ్యమైన భోజనాన్నే అందిస్తాం అని ప్రిన్సిపాల్ వివరించారు.

కనీస వేతనాల, చట్టపరమైన హక్కుల సాధన, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఉధృత రూపం దాల్చింది. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల క్యాంపు కార్యాలయాలను ముట్టడించారు. ఖమ్మం కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ధర్నా చేశారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పలు చోట్ల నేతలు, అంగన్‌వాడీలను పోలీసులు అరెస్టు చేశారు.





ఉధృతమైన అంగన్‌వాడీల సమ్మె

ఎమ్మెల్యేలు, మంత్రుల కార్యాలయాల ముట్టడి

- ఖమ్మం కలెక్టరేట్ ముట్టడి.. ఉద్రిక్తత
- పలుచోట్ల అరెస్టులు

నవతెలంగాణ- విలేకరులు

సీఐటీయూ, ఏఐటీయూసీ జేఏసీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. కలెక్టరేట్ ధర్నాచౌక్‌లో నుంచి జిల్లా కలెక్టరేట్ ప్రధాన ముఖద్వారం వరకు ప్రదర్శనగా చేరుకొని బైటాయించారు. కార్యాలయం ప్రధాన ద్వారం ఎక్కి లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట, వాగ్వివాదం చోటుచేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం ఐదుగురిని కలెక్టర్ ప్రియాంక అలాతో మాట్లాడించేందుకు తీసుకెళ్లారు. కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు.. సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టే ప్రయత్నం మానుకోవాలని కోరారు. సమస్యలను, డిమాండ్లను ప్రభుత్వానికి నివేదిస్తానని కలెక్టర్ తెలిపారు. అనంతరం పీడీ విజేత అంగన్వాడీల వద్దకు వచ్చి.. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఇప్పటికైనా సెంటర్లకు వెళ్లాలని సూచించడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమస్య పరిష్కారం అయ్యే వరకూ కేంద్రాలను తెరిచేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ (టీచర్స్) అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్, అధ్యక్షులు బ్రహ్మాచారి, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. శేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మెకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జైపాల్ మద్దతు తెలిపారు.

శేరిలింగంపల్లి పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు తరలిస్తున్న వంట సామాగ్రి, బలామృత ప్యాకెట్లను అంగన్‌వాడీలు అడ్డుకున్నారు. సీఎం కేసీఆర్ మహబూబ్‌నగర్ పర్యటన నేపథ్యంలో ఆమనగల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ యూనియన్ టీచర్లు, ఆయాలు, సీఐటీయూ జిల్లా నాయకులు గుమ్మడి కురుమయ్యను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వికారాబాద్ జిల్లా తాండూర్‌లో చేపట్టిన సమ్మెకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మద్దతు తెలిపారు. అంగన్‌వాడీలు ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట వంటావార్పు చేపట్టారు.

దహెగాం, ముధోల్‌లో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో డీసీఎంఎస్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కాన్వాయ్‌ని అంగన్‌వాడీ ఉద్యోగులు అడ్డుకుని మంత్రికి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో మంత్రి క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రాన్ని అందజేశారు. యాదాద్రి భువనగిరిలో ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు, సీఐటీయూ నేతలను అరెస్టు చేశారు.



డెన్ జీవితంలోకి



కొంత కాలం తర్వాత మా అక్క భర్త కాల్వ నారాయణరెడ్డి వచ్చి నన్ను తనతో పాటు తీసుకెళతామన్నారు. కానీ మా అమ్మానాన్న ఒప్పుకోలేదు. నాకు పెండ్లి చేయాలనుకున్నారు. అది నాకు ఇష్టం లేదు. అందుకే పార్టీలో పని చేస్తానని చెప్పాను. కొద్ది రోజుల తర్వాత మా బావ వచ్చి నన్ను తీసుకెళ్ళారు. నేను మా అక్క దగ్గర ఉంటానని అందరూ అనుకున్నారు. కానీ నేను వెళ్ళిన డెన్‌లో రావి నారాయణరెడ్డి, సీతాదేవి ఉన్నారు. మొదట్లో కాస్త భయం వేసింది. అక్కడ నా పేరు ప్రమద అని మార్చారు. నారాయణరెడ్డి నాపై చూపిన అభిమానం నా కుటుంబాన్ని వదిలి వచ్చాననే బాధను పోగొట్టింది. తర్వాత మరో రహస్య ప్రదేశానికి వెళ్ళాను. పార్టీకి సంబంధించిన అన్ని సర్క్యులర్లు మేమే చేసేవాళ్ళం. నా చేతిరాత చాలా బాగుండేది. స్పీడ్‌గా కూడా రాసేదాన్ని. దాంతో నన్ను ఈ పనికి కేటాయించారు. నా పని విధానం నచ్చి పద్నాలుగేండ్లకే పార్టీ సభ్యత్వం ఇచ్చారు. చాలా ఆనందించాను. పోరాట ప్రాంతాల నుండి వచ్చే రిపోర్టుల్లో మహిళలు నిర్వహిస్తున్న పాత్రను చూసి చాలా ఉత్సాహంగా అనిపించేది.

తెలంగాణ సాయుధ పోరాటం

నా జీవితంలో గర్వించదగిన ఘట్టం

ఎనిమిదేండ్ల వయసులోనే తెలంగాణ సాయుధ పోరాటంలో కొరియర్‌గా పని చేశారు. అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించారు. ఐదేండ్లు రహస్య జీవితాన్ని అనుభవించారు. పోరాట విరమణ అనంతరం మహిళా సంఘాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారు. వయసు తొమ్మిది పదులకు దగ్గర పడుతున్నా నేటికీ అదే స్ఫూర్తితో తన ఉద్యమ అనుభవాలు మనతో పంచుకున్నారు. ఆమే **కామ్రేడ్ సుగుణమ్మ**. ఈ రోజు తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవం సందర్భంగా ఆమెతో సంభాషణ మానవి పాఠకులకు ప్రత్యేకం...



మాది బ్రాహ్మణపల్లి గ్రామం. ప్రస్తుతం ఇది రంగారెడ్డి జిల్లాలో బీబీనగర్ మండలంలో ఉంది. 1936, నవంబర్ 7న పుట్టాను. మా అమ్మ లక్ష్మమ్మ, నాన్న రామ చంద్రా రెడ్డి. వీరికి మేము ఐదుగురు పిల్లలం. అన్నయ్య కోదండ రామిరెడ్డి, అక్క శశిరేఖ, తమ్ముళ్లు నర్సింహా రెడ్డి, బుచ్చిరెడ్డి. అన్నయ్య విద్యార్థి దశలోనే జాతీయోద్యమానికి ఆకర్షితుడయ్యాడు. మొదట ఆర్య సమాజం, తర్వాత ఆంధ్రమహాసభ, ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. అప్పట్లో మా జిల్లాకు 'ఆంధ్ర మహాసభ' కార్యదర్శిగా కూడా పని చేశాడు. అన్నయ్యే మా అందరినీ కమ్యూనిస్టులుగా తీర్చి దిద్దాడు. ఇంట్లో ఘోషా పద్ధతిని మాన్పించాడు. పెద్దలనెదిరించి నాకూ, అక్కకు చదువుతో పాటు వ్యాయామము, కర్రసాము, సైకిల్ తొక్కడం, ఈత, గుర్రపుస్వారీ వంటివి నేర్పించాడు. మాలో ఆత్మ విశ్వాసం, మానసిక ధైర్యం పెంపొందించి రాజకీయ పరిజ్ఞానానికి పునాది వేసింది మా అన్నయ్యనే.

అన్నయ్య ప్రభావంతో...

మా అక్క శశిరేఖ అన్నయ్య ప్రభావంతో కమ్యూనిస్టు పార్టీలో చేరింది. దళాల్లో పని చేసింది. విజయవాడలో మహిళా కార్యకర్తలకు ఇచ్చిన శిక్షణలో పాల్గొంది. అక్క అరెస్టయ్యి రెండేండ్లు జైల్లో ఉంది. అప్పుడు ఆమెకు పదిహేడు ఏండ్లు. అప్పుడు జైల్లో ఉన్న రాజకీయ ఖైదీలందరికంటే చిన్నది. ఖైదీలందరి తరపున తమకు పత్రికలూ, పుస్తకాలు ఇవ్వమని, కుట్టు మిషన్లు నేర్పించమని జైలు అధికారులకు విజ్ఞప్తి పత్రాలు ఇచ్చింది. అధికారులు మిషను తెప్పించి అందరికీ కుట్టడం నేర్పారు. 2012 డిసెంబర్‌లో అక్క చనిపోయింది. మా అన్నయ్య ఊర్లో ఒక పాఠశాల నిర్మించాడు. అందులోనే మేము 6వ తరగతి వరకు చదువుకున్నాం. మా నాన్న పోలీసు పటేల్. మా ఊర్లో మా కుటుంబానిదే పెత్తనం. శిస్తు వసూలు చేయాల్సిన బాధ్యత మా కుటుంబానిదే. కానీ మా అన్నయ్య ప్రభావంతో ఇంట్లో అణచివేత ఉండేది కాదు.

ఆరుట్ల కమల గురించి విని...

ఐదో తరగతి వరకు మా ఊళ్ళో చదువుకుని, ఆరు, ఏడు తరగతులు మా పిన్ని ఇంట్లో ఉండి చదువుకున్నాను. అప్పట్లో ఆరుట్ల కమలాదేవి పెండ్లి చేసుకుని హాస్టల్లో ఉండి చదువుకుంటుందని, ఆమె భర్తతో పాటు సమావేశాలకు వెళుతుందని విని మేము కూడా ఆమెలా ప్రజా సేవకు అంకితం కావాలని ఆరాటపడేవాళ్ళం. ఒకసారి మా ఊరికి దగ్గరలోనే ఒక బహిరంగ సభకు కమలాదేవి వస్తున్నారని తెలిసింది. ఆ మీటింగ్‌కి అన్నయ్య మమ్మల్ని తీసికెళతానంటే ఇంట్లో వీల్లేదన్నారు. 'ఊళ్ళో తిప్పుతున్నది చాలక, పొరుగూళ్ళలో కూడా తిప్పితే, వాళ్ళకు పెళ్ళిళ్ళు అవుతాయా? ఎవరు చేసుకుంటారు' అంటూ చాలా గొడవ చేశారు. ఎలాగో ఒప్పించి మమ్మల్ని తీసుకెళ్ళాడు. అక్కడ మొదటి సారి 'కష్టజీవి' బుర్రకథ విని, కమలాదేవిని చూసి చాలా సంతోషించాం.

మొదటి సారి మల్లు స్వరాజ్యంతో...

అప్పట్లో హైదరాబాద్ రాష్ట్రంలో ఉర్దూ అధికార భాషగా ఉంది. ఇతర భాషలకు సంస్కృతులను అణచివేసేవారు. మధ్యతరగతి వారికి కూడా చదువు అందుబాటులో ఉండేది కాదు. ప్రజల మాతృభాషల్లో విద్య నిషేధం. భూమి కూడా ఎక్కువ శాతం దొరల చేతిలో ఉండేది. పేదలు వెట్టి చేస్తూ దోపిడికి గురయ్యేవారు. వెట్టి పనులు చేయలేకపోతే పెత్తందార్లు, దొరలూ వాళ్ళను తీవ్రంగా హింసించేవారు. మహిళలను ఇష్టం వచ్చినట్టు వాడుకునేవారు. దాంతో ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. చివరకు ఇది మరింత విస్తృతమైన ఆందోళనకు దారితీసింది. ఆంధ్రమహాసభ ఏర్పడిన తర్వాత రావి నారాయణరెడ్డి, మా అన్నయ్య అందులో చేరారు. మా ప్రాంత దళాలన్నింటికి నాయకుడయ్యాడు. 1944లో భువనగిరిలో ఆంధ్ర మహాసభ పదకొండవ సమావేశం జరిగింది. అక్కడే నేను మొదటి సారి మల్లు స్వరాజ్యంను కలుసుకున్నా. వాళ్ళతో పాటు నేనూ వాలంటీరుగా పని చేశా. ఇది నాకెంతో ఉత్సాహాన్నిచ్చింది.

మా ఇంటిని తగలబెట్టి...

సాయుధ పోరాటం ఊపందుకున్న తర్వాత రజాకార్ల దాడులు గ్రామాలపై ఎక్కువయ్యాయి. మా అన్నయ్య జాడ చెప్పమంటూ మా ఇంటిపై కూడా ఎన్నో సార్లు పోలీసులు దాడి చేసేవారు. దాడులు ఎక్కువ కావడంతో మేము హైదరాబాద్‌కు వచ్చేశాం. మేము వచ్చేసిన తర్వాత మా పాలేర్లతో మా ఇంటిని తగలబెట్టించి తర్వాత వాళ్ళందరిని కూడా కాల్చి చంపారు. 1948లో రాజాకార్ల భయం కాస్త తగ్గిందని తిరిగి మా ఊరికి వెళ్ళాం. కాలిపోగా మిగిలిన ఇంటిని బాగు చేసుకుని అందులోనే ఉన్నాం. ఆ సమయంలోనే మా అన్నయ్యకు బాబు పుట్టాడు. ఆ రోజు అన్నయ్యతో పాటు దళాలు కూడా వస్తున్నాయని విని భోజనాలు ఏర్పాటు చేశాం. అది తెలుసుకుని యూనియన్ సైన్యాలు లారీలో వచ్చాయి. దళాలు పారిపోయాయి. ఆ రోజు రాత్రి మా ఇంటిపై మళ్ళీ దాడి చేశారు. మా నాన్నను, అమ్మను, అమ్మమ్మను విపరీతంగా కొట్టారు. దాంతో మళ్ళీ హైదరాబాద్ వచ్చి రహస్య జీవితం ప్రారంభించాం.

అన్నయ్యను చంపేశారు

హైదరాబాద్‌లో మా ఇల్లు సీతాఫల్‌మండీలో ఉండేది. మా ఇల్లే ఓ డెన్‌లా అనిపించేది. మహిళలకు ప్రత్యేకంగా రాజకీయ శిక్షణా తరగతులు పెట్టేవారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ జీవిత చరిత్రలు చదివి చర్చించుకునే వాళ్ళం. గోర్కి అమ్మ, టాన్యా, జోయా, రోజన్ బర్గ్ పుస్తకాలు చదివేవాళ్ళం. 1949 జూన్ 6వ తేదీన మా అన్నయ్యను సైనికులు కాల్చి చంపారు. ఆయన చివరి చూపు కూడా మాకు దక్కలేదు. అన్నయ్య మరణం మా కుటుంబాన్ని కుంగదీసింది. నాకు చదువుకోవాలని ఉన్నా పరిస్థితి అనుకూలంగా లేదు. అప్పటికే తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీపై సైనిక చర్యలు తీవ్రమయ్యాయి.

కొరియర్‌గా...

ఎనిమిదేండ్ల వయసు నుండే కొరియర్‌గా పని చేసేదాన్ని. మొదటి సారి వెళ్ళేటప్పుడు మధ్యలో పోలీసులు సవాలక్ష ప్రశ్నలు అడిగారు. భయం వేసింది. అయినా ఏవో సమాధానాలు చెప్పి డెన్‌కు వెళ్ళాను. అక్కడ రావి నారాయణరెడ్డి, యస్.వి.కె. ప్రసాదు, పరంజపే, ఎ.ఆర్.వి.చారితో పాటు మరికొందరు ఉన్నారు. నేను తీసుకెళ్ళిన ఉత్తరాలను వారికి ఇచ్చాను. నారాయణ రెడ్డి 'చాలా ధైర్యంగా వచ్చావు' అని మెచ్చుకున్నారు. చాలా సంతోషంగా ఇంటికి వెళ్ళాను. మరోసారి కూడా ఇలాగే వెళ్ళమంటే ఇక వెళ్ళనన్నాను. కానీ బతిమలాడితే వెళ్ళాను. నారాయణరెడ్డి నువ్వు మంచి కొరియర్‌వి, చాలా పెద్ద బాధ్యత నిర్వర్తిస్తున్నావు అన్నారు. నాకు ఇష్టం లేకపోయినా చేస్తుండేదాన్ని.

కఠినమైన పేదరికం

నేను ఉండే డెన్‌లోనే యస్.వి.కె ఉండేవారు. వెళ్ళి ఏడాది దాటినా ఆయన అసలు పేరు నాకు తెలియదు. ఆయన కూడా ఎవరితో పెద్దగా మాట్లాడారు. అయితే నన్ను వివాహం చేసు కుంటానని ఉత్తరం ద్వారా నాకు తెలియజేశారు. మా అక్క, బావకు చెప్పి నారాయణరెడ్డిని సంప్రదించి డెన్‌లోనే పెండ్లి చేసుకున్నాము. 1951లో మా రహస్య జీవితంలోనే పాప శోభ పుట్టింది. అప్పుడు మా డెన్‌పై పోలీసులు నిఘా పెట్టారు. దాంతో పాపను తీసుకుని అనేక ప్రాంతాలు తిరిగాము. డెన్‌లో జీవించేటప్పుడు ఒక్కోసారి కఠినమైన పేదరికాన్ని అనుభవించే వాళ్ళం. అదే సమయంలో యస్.వి.కెను అరెస్టు చేశారు. అది విని కుంగిపోయా. తర్వాత ఆయన బతికే ఉన్నారని తెలిసి ఆందోళన కొంత తగ్గింది. అలా ఐదేండ్లు రహస్య జీవితం గడిపాను.

ఉద్యమానికే అంకితం

సాయుధ పోరాట విరమణ తర్వాత అందరూ చెల్లాచెదురయ్యారు. దాంతో 1957 లో మోటూరు ఉదయం ఎక్కడెక్కడో ఉన్న మహిళా కార్యకర్తలందరినీ వెదికి తెచ్చి కమిటీ ఏర్పాటు చేశారు. అలా ఏడుగురితో హైదరాబాద్ సిటీ కమిటీ ఏర్పాటు చేసుకున్నాం. దీనికి నేను అధ్యక్షురాలిగా బాధ్యతలు చూశాను. రాష్ట్ర కమిటి, అలిండియా కమిటీలో కూడా ఉన్నాను. అలాగే సారా ఉద్యమం లో బాగా పని చేశాం. 30 సంఘాలు కలిసి దీని కోసం ఓ కమిటీ ఏర్పాటు చేసుకున్నాం. ఈ కమిటీకి రాష్ట్ర కమిటి కార్యదర్శిగా ఉన్నాను. ఆ సమయంలో చాలా మంది మహిళలు మాతో కలిసి వచ్చారు. చివరకు సారాను నిషేధిం చారు. ట్రేడ్ యూనియన్ తో కూడా కలిసి పని చేశాను. ఐదు యూనియన్లకు ప్రెసిడెంట్‌గా ఉండేదాన్ని. నాకున్న సమయం మొత్తం పార్టీ కోసమే కేటాయించాను. ఇప్పటికీ నాకు పని చేయాలనే కోరిక. అయితే ఓపిక లేక పోవడంతో రాలేకపోతున్నాను. అది కాస్త బాధగా అనిపిస్తుంది. ఏది ఏమైనా తెలంగాణ సాయుధ పోరాటం ఓ చారిత్రాత్మకమైన విప్లవ ఘట్టం. ఇందులో స్త్రీలు నిర్వహించిన పాత్ర మహోన్నతమైనది. అందులో నేనూ, మా కుటుంబంలోని వారు కూడా పాల్గొన్నామన్న తృప్తి నాలో ఉంది. దీనిని నా జీవితంలో గర్వించదగిన విషయంగా నేను అనుకుంటాను. నా పిల్లలు విదేశాల్లో స్థిరపడ్డారు. ప్రస్తుతం నేను సి.ఆర్.ఫౌండేషన్‌లో వుంటున్నాను.

– సలీమ

టీచర్‌గా చేయాలని కోరిక

పాపను తీసుకుని నేను యస్.వి.కె ఊరైనా గుంటూరులో కొంత కాలం ఉన్నాను. అప్పుడు చదువుకోవాలనే కోరిక వచ్చింది. బాగా చదువుకుని టీచర్‌గా ఉద్యోగం చేయాలని నా కోరిక. వైజాగ్ వెళ్ళి మెట్రిక్యులేషన్ పరీక్ష రాసి పాసయ్యాను. హిందీ విశారద కూడా రాశాను. యస్.వి.కె విడుదలై కొంత కాలం హైదరాబాద్‌లో ఉండి మా వద్దకు వచ్చారు. నేను ఉద్యోగం కోసం ప్రయత్నం చేద్దామనే సమయంలో ఉద్యమ అవసరాల రీత్యా మమ్మల్ని వరంగల్ పంపించారు. దాంతో ఆ ప్రయత్నం చేయలేకపోయాను. అయితే ప్రైవేటుగా బికాం పూర్తి చేశాను. పాప పుట్టిన ఎనిమిదేండ్లకు పెద్ద బాబు రవి, తర్వాత రమేష్ పుట్టారు. పిల్లలు చిన్నగా ఉండడంతో ఇక ఉద్యోగం చేసే అవకాశమే రాలేదు.



పాలమూరుకు కృష్ణా జలాలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి–హైదరాబాద్, మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సింగోటం చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లా డుతూ... కాషాయ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ప్రారంభోత్సవం చేసిన సీఎం కేసీఆర్, అనంతరం కొల్లాపూర్, సింగోటం క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభల్లో మాట్లాడుతూ 'బస్సులో వస్తున్న సమయంలో ఇద్దరు ముగ్గురు పిల్లలు బీజేపీ జెండా పట్టుకొని బస్సుకు అడ్డం వచ్చారు, ఏం తప్పు చేశాను నేను. ఏం మోసం చేశాం. నేను ఒక్క మాట అడుగుతున్నా బీజేపీ బిడ్డలను. మీకు సిగ్గూ శరం, చీమునెత్తురు, పౌరుషం ఉంటే కృష్ణాలో వాటో తేల్చమని మోడీని అడగండి' అంటూ విరుచుకుపడ్డారు. కష్ణానదిలో వాటాతేల్చమని ప్రధాని మోడీని కోరాం. విశ్వగురువు అని చెప్పుకునే ప్రధానికి మా అంత సిపాయిలు లేరనే బీజేపీకి వాటా తేల్చేందుకు పదేండ్లు అవుతుందా? కష్ణా ట్రిబ్యునల్‌కు రాష్ట్రాలకు నీళ్ల పంచమని లేఖ రాయించాలి. దానికి మోడీ కుయ్‌మనడు, కైమనడు' అంటూ నిలదీశారు. 'నీళ్ల వచ్చేది పాలమూరు, రంగారెడ్డి జిల్లాకు. ఒక పక్కన బీఆర్‌ఎస్ గవర్నమెంట్ పోరాటం చేస్తే.. మీరు ఎవరి కోసం మౌనం పాటిస్తున్నారని బీజేపీ నేతలపై ఘాటుగా స్పందించారు. తెలంగాణ వచ్చాక రిజర్వాయర్లు ఎక్కడ కట్టాలని ఆలోచన చేశాం. గుట్టల మధ్య కట్టాలని నిర్ణయించాం. ఇవాళ పంపులు, రిజర్వాయర్లు పూర్తయ్యాయి. కాలువలు తవ్వాల్సి ఉంది. ఇంత పెద్ద పాలమూరుకు అడ్డం తగిలితే.. ఈ జిల్లాలో ఉన్న నాయకులే కేసులు వేస్తే.. పెండింగ్ పెట్టి.. దక్షిణ భాగంలో ఉన్న నెట్టెంపాడు, జురాల, బీమా, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసుకున్నాం. పాలమూరు–రంగారెడ్డి ఎట్లకేలకు పూర్తి చేసుకున్నాం. భగవంతుడి దయతో విజయం సాధించాం. ఆంధ్రా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. మీ నీళ్ల మాకు అవసరం లేదు. మా వాటా మాకు చెబితే.. దాని ప్రకారం తీసుకొని బతుకుతం తప్పా.. మరొకటి కాదని చెప్పారు. ఆకలితో ఉన్నం. వలసలు పోయినోళ్లం. ఆగమైనోళ్లం.. ఇప్పుడిప్పుడే మొఖాలు తెల్లబడుతున్నయ్. రైతుబంధు, బీమా పెట్టుకున్నాం. 24 గంటల ఉచిత కరెంటు పెట్టుకున్నామని' సీఎం కేసీఆర్ అన్నారు.

ఆర్డీఎస్‌ను ఆంధ్రా పాలకులే నాశనం చేశారు

తెలంగాణ సరిహద్దులో ఉన్న ఆర్డీఎస్‌ను కూడా ఆంధ్రా పాలకులే నాశనం చేశారని ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. 'ప్రాజెక్టులు ఎలా కడుతావు.. పాలమూరు పైన ఉన్నది కదా? అని నాటి నాయకులు ప్రశ్నించారు. నీళు కిందకు లేవు వెదవా.. మీ మెదడు మోకాళ్లలో ఉందని చెప్పాను. ఇప్పుడు కూడా బతికే ఉన్నారు. పాలమూరు లిఫ్ట్ పొంగును చూస్తుంటే.. కష్ణమ్మ తాండవం చేసినట్టు ఉంటుంది. నా ఒళ్లంతా పులకరించి పోయింది. నా జీవితం ధన్యమైంది. ఒకటే పంపు వాగు పారిన రీతిలో ఉంది. కాల్వలు కంప్లీట్ కావాలి. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు నీళ్ల ఇవ్వాలి. నల్లగొండలోని డిండి, మునుగోడుకు నీళ్ల ఇవ్వాలి' అని కేసీఆర్ అన్నారు.

సువర్ణాక్షరాలతో...

మహబూబ్‌నగర్, రంగారెడ్డి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు ఇవాళ అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.'ఒకప్పుడు పాలమూరు బిడ్డ హైదరాబాద్‌లో అడ్డా కూలీ. కానీ ఇవాళ పాలమూరుకు పొరుగు రాష్ట్రాల నుంచి కూలీలు వస్తున్నారు. స్థానికులు ఇక్కడే తమ పొలాల్లో పనిచేసుకుంటున్న వ్యవసాయధారులని' అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పర్యటించినప్పుడు.. మీకు మాటిచ్చాను. రాష్ట్రం వస్తేనే సకల దరిద్రాలు మాయమవుతాయని చెప్పాను. మన హక్కులు, నీళ్ల వస్తాయని అన్నాను. కష్టపడి కొట్లాడి తెలంగాణ సాధించుకున్నాం. పాలమూరు ఎంపీగానే తెలంగాణ సాధించాను. ఇది ఒక చరిత్ర. ఈ జిల్లా కిర్తికీరిటంలో శాశ్వతంగా ఉంటుంది. మొత్తం తెలంగాణలో అంచనాలు వేసుకుని, మనకు రావాల్సిన వాటాలు లెక్కలు కట్టుకుని కాళేశ్వరం, సీతారామ, పాలమూరు చేపట్టాం.. ఇవి పూర్తయితే తెలంగాణ వజ్రం తునకలా తయారై దేశానికే అన్నం పెడుతాం. ఎన్ని అడ్డంకులు వచ్చినా కాళేశ్వరం పూర్తి చేసుకున్నాం. సీతారామ పనులు చకచక జరుగుతున్నాయి. పాలమూరు ఎత్తిపోతల కూడా మూడు నాలుగేండ్ల కిందనే పూర్తయ్యేదన్నారు. 1975లో బచావత్ తీర్పు ఇచ్చే సమయంలో మహబూబ్‌నగర్ నీళ్ల ఏవని నాటి పాలమూరు పాలకులు అడగలేదని కేసీఆర్ గుర్తు చేశారు.

70 ఏండ్లు ఏడ్చింది...

'70 ఏండ్లు ఏడ్చినా పాలమూరును పట్టించుకోలేదే. తెలంగాణను ఊడగొట్టింది ఎవరు? ఇదే కాంగ్రెస్ కాదా? తెలంగాణను ఉద్ధరిస్తా.. నేను దత్తత తీసుకున్నానని చెప్పి.. పునాది రాళ్ల పాతింది తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు కాదా? ఎవరైనా సహాయం చేశారా? మనం ఏడ్చిన నాడు.. వలసపోయినాడు.. జిల్లా మొత్తం బొంబాయి బతుకులకు ఆలవాలమైన నాడు.. ఆగమాగమైననాడు ఎవరైనా పట్టించుకున్నారా ? మనం కొట్లాడి రాష్ట్రం తెచ్చుకొని ఇప్పుడిప్పుడే బాగుపడుతున్నామని' వివరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 50 ఏండ్ల కాంగ్రెస్, 16 ఏండ్ల తెలుగుదేశం పాలనలో మహబూబ్‌నగర్‌కు మెడికల్ కాలేజీ ఇచ్చారా? ఇవాళ ఎన్ని మెడికల్ కాలేజీలు ఉన్నయ్ ? ఐదు మెడికల్ కాలేజీలు ఉన్నయ్.

నిన్ననే తొమ్మిది కాలేజీలను ప్రారంభించాం. తెలంగాణ ఈ రోజు సంవత్సరానికి 10వేల మందిని ఉత్పత్తి చేసే మేధోరాష్ట్రంగా ఎదిగింది. దేశంలో ఏ రాష్ట్రంలో జిల్లాకో మెడికల్ కాలేజీ లేదు. మామూలు స్కూల్ ఫీజంతా చెల్లిస్తే ఎంబీబీఎస్ చదువుకునే పరిస్థితి బిడ్డలకు తీసుకువచ్చాం. పేదింటి పిల్లల కోసం బడుల్లో అల్పాహారం అందిస్తున్నాం. తమిళనాడులో అధ్యయనం చేయించి.. టిఫిన్, మధ్యాహ్న భోజనం బ్రహ్మాండంగా ఇవ్వాలని జీవో జారీ చేశాం. వైద్య, విద్య, పవర్ రంగంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ ముందుకెళ్తున్నామన్నారు.

కొల్లాపూర్‌కు వరాల జల్లు

కొల్లాపూర్ పట్టణానికి మంజూరు చేసిన ప్రత్యేక ఫండ్‌తో బ్రహ్మాండంగా మిగిలిన పనులన్నీ చేయాలని కోరుతున్నానని కేసీఆర్ తెలిపారు. కొల్లాపూర్‌కు ఒక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని కూడా మంజూరు చేస్తాన్నారు. రెండు, మూడు లిఫ్టులు అడిగారు. జిల్‌దార్ తిప్ప లిఫ్ట్, బాచారం హై లెవల్ కెనాల్, పసుపుల బ్రాంచ్ కెనాల్ వైడనింగ్, లైనింగ్, మల్లేశ్వరం మినీ లిఫ్ట్ కావాలని అడిగారు. అధికారుల చేత సర్వే చేయించి తప్పకుండా మంజూరు చేస్తానన్నారు. రూ. 10 కోట్లతో బోడగట్టు చెక్ డ్యామ్‌కు ఆదివారమే జీవో ఇస్తామన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీకి రూ. 15 లక్షల చొప్పున ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలో కూడా జేఎన్‌టీయూ ద్వారా ఇంజినీరింగ్ కాలేజీ మంజూరు చేస్తామంటూ వరాల జల్లు కురిపించారు. ఇప్పటికే ఆదేశాలిచ్చామని వివరించారు. ఆ రకంగా నన్ను ఎంపీగా చేసి, తెలంగాణ సాధించేంత యోధుడిగా నన్ను తయారు చేసినందుకు దన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఈ బహిరంగసభకు కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షత వహించగా మంత్రులు వి.శ్రీనివాస్‌గౌడ్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పి. సబితాఇంద్రారెడ్డి, డాక్టర్ పి.మహేందర్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సాగునీటి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ సి. మురళీధర్‌తోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన నేపథ్యంలో అక్రమ అరెస్టులు

పెంట్లవెల్లి పట్టణంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, రమాదేవి, సువర్ణ, గోవిందమ్మ, పద్మ, వెంకటమ్మ, నాగమణి, ఆశ వర్కర్స్ యూనియన్ సుకన్య, శారద, జ్యోతి, ప్రసన్నను అరెస్టు చేశారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం.శ్రీనివాసులు, కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివ వర్మ, పెద్దకొత్తపల్లి మండల కార్యదర్శి దశరథ నాయక్, సీపీఐ(ఎం) కొల్లాపూర్ టౌన్ కార్యదర్శి ఎండి సలీం, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీదేవి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్‌ను అర్ధరాత్రి అరెస్టు చేసి కొల్లాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగినేని జగదీశ్వరుడు, మేకల రాము యాదవ్ పలువురిని అరెస్టు చేశారు. కోడేరు మండల పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. వంగూరులో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఏపీ మల్లయ్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఇండ్లల్లో నిద్రిస్తుండగా లేపి లేపి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాలల చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దెల రామదాసును శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

రాష్ట్రాల హక్కులకు భంగం

- జమిలికి మేం వ్యతిరేకం
- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై బీజేపీ సర్కారు వివక్ష
- సర్వమత సమ్మేళనమే కాంగ్రెస్ వైఖరి
- 'ఇండియా' కూటమిని బలోపేతం చేయాలి
- 5 రాష్ట్రాల ఎన్నికల్లో వీలైనంత త్వరగా సీట్ల సర్దుబాటు
- సీడబ్ల్యూసీ సమావేశంపై కాంగ్రెస్ నేత చిదంబరం

నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

కాంగ్రెస్ పార్టీ జమిలి ఎన్నికల ప్రతిపాదనను తిరస్కరిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పీ చిదంబరం తెలిపారు. జమిలి ఎన్నికలు నిర్వహించడమంటే రాష్ట్రాల హక్కులను అణచివేయటమేనని అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికలు నిర్వహించాలంటే అనేక రాజ్యాంగ సవరణలు అవసరమనీ, దానికి తగిన సంఖ్యా బలం అధికార పక్షానికి లేదని చెప్పారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలు శుక్రవారంనాడిక్కడి ఓ ఐదు నక్షత్రాల హోటల్‌లో ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ప్రారంభమైన ఈ సమావేశంలో సోనియాగాంధీ, రాహూల్‌గాంధీ సహా పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో సీడబ్ల్యూసీ సభ్యులు జైరాంరమేష్, పవన్‌ఖేరాతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. త్వరలో జరిగే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పరిస్థితి అశాజనకంగా ఉందన్నారు. ఇండియా కూటమిని బలోపేతం చేయాలని సీడబ్ల్యూసీ సభ్యులు అభిప్రాయపడ్డారని చెప్పారు. వీలైనంత వేగంగా సీట్ల సర్దుబాటు ఖరారు కావాలని అభిప్రాయపడ్డారని వివరించారు. సనాతన ధర్మం కాదనీ, సర్వమత సమ్మేళనమే కాంగ్రెస్ కోరుకుంటోందని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సమావేశంలో రాజకీయ, ఆర్థిక, భద్రతా సవాళ్లకు సంబంధించి స్థూలంగా ముసాయిదా తీర్మానంలో ప్రస్తావించామని తెలిపారు. రాజ్యాంగం, ఫెడరల్ వ్యవస్థలు బలహీనపడుతున్నాయనీ, రాష్ట్రాల ఆదాయం గణనీయంగా తగ్గిపోయాయనీ, వాటి బాధ్యతల నిర్వహణలో అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన వివక్షను ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. కర్ణాటకలో బియ్యం పంపిణీకి సంబంధించిన హామీ నెరవేరకుండా కేంద్రం ఎఫ్‌సీఐకి ఆదేశాలు పంపిందని తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రకృతి వైపరీత్యం సంభవించినా కేంద్ర ప్రభుత్వం సహాయం చేయలేని దుస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. మణిపూర్‌లో పరిస్థితులు తీవ్రంగా, ఉద్రేకంగా ఉన్నా ప్రధాని నరేంద్ర మోడీ అక్కడ పర్యటించకపో వటం దురదృష్టకరమని అన్నారు. కాశ్మీర్‌లో సాధార ణ పరిస్థితులు లేవనీ, దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితులు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తర సరిహద్దుల్లో చైనా దళాలు ఒక్క అంగుళం కూడా వెనక్కు తగ్గటం లేదనీ, చొరబాటు కొనసాగుతూనే ఉందనీ, భారతదేశం తన భూభాగాన్ని కోల్పోతున్నదని చెప్పారు. దేశంలో ఆర్థిక, ఆహార ద్రవ్యోల్బణం పెరగటంపై కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వలేకపోతున్నదని విమర్శించారు. మరోవైపు దేశంలో నిరుద్యోగం పెరిగి, ఆర్థిక వృద్ధి తగ్గుతున్నదనీ, ఏడు నెలలుగా ఎగుమతులు తగ్గిపోయి, తీవ్రమైన ఆహార సంక్షోభం ఏర్పడుతున్నదని అన్నారు. మణిపూర్ అల్లర్ల విషయంలో ప్రధాని మోడీ తనకేమీ పట్టనట్టు వ్యవహరించారని విమర్శించారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో తొమ్మిది అంశాలపై చర్చించాలంటూ కేంద్రాన్ని కోరుతూ సోనియాగాంధీ లేఖ రాశారని తెలిపారు. ఆ లేఖకు ఇప్పటివరకు కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదని విమర్శించారు. కాంగ్రెస్ తలపెట్టిన భోపాల్ ప్రదర్శన ఎందుకు రద్దు చేశారో తమకు సమాచారం లేదని వివరించారు. జైరాం రమేష్ మాట్లాడుతూ సీడబ్ల్యూసీ సమావేశంలో కేరళ కాంగ్రెస్ నేత ఉమెన్ చాందీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ తీర్మానం చేసినట్టు తెలిపారు. అలాగే మణిపూర్ దుస్సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతూ మరో తీర్మానం కూడా ఆమోదించామన్నారు. హిమాచల్ ప్రదేశ్ ప్రకృతి వైపరీత్యాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరుతూ మరో తీర్మానాన్ని కూడా సీడబ్ల్యూసీ సమావేశం ఆమోదించిందని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన తుమ్మల

నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే...ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కర్నాటక సీఎం సిద్దరామయ్య, కేసీ.వేణుగోపాల్, రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో బీజేపీ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి చేరారు. హైదరాబాద్‌లో తన నివాసంలో ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం ఉదయం కార్యకర్తల సమావేశం... ఆ తర్వాత డోర్ టు డోర్ ఐదు హామీల కరపత్రాల పంపిణీ, దీంతోపాటు బీఆర్‌ఎస్ వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల చేస్తారు. మధ్యాహ్నం కార్యకర్తలతో కలిసి సామూహిక భోజనాలు, సాయంత్రం గాంధీ, అంబేద్కర్, కొమురంభీమ్ విగ్రహాల వద్ద భారత్ జోడో మార్చ్ నిర్వహిస్తారు.

బీసీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్

- మంచాలలో 50 మంది విద్యార్థినులకు అస్వస్థత
- మూడ్రోజులుగా అన్నంలో పురుగులు!



నవతెలంగాణ–రంగారెడ్డి ప్రతినిధి, మంచాల

బాలికల వసతి గృహంలో మూడ్రోజులుగా అన్నంలో పురుగులు వస్తున్నాయని చెప్పినా నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో విద్యార్థినులు ఒక్కొక్కరుగా అస్వస్థతకు గురయ్యారు. దాంతో వారిని పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో శనివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి..మంచాల మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 96మంది విద్యార్థులు ఉంటున్నారు. మూడ్రోజుల నుంచి అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థినులు హాస్టల్ ఇన్‌చార్జి వార్డెన్ సరిత, వర్కర్ల దృష్టికి తీసుకుపోయారు. అయినా వారు పట్టించుకోలేదు. శనివారం ఉదయం సైతం అదే విధంగా అన్నంలో పురుగులు రావడంతో ఆకలితో కొంతమంది విద్యార్థినులు తినగా, మరికొంత మంది భోజనాన్ని పక్కకు పడేశారు. పురుగుల అన్నం తిన్న విద్యార్థులు ఒక్కొక్కరుగా వాంతులు చేసుకున్నారు. అయితే, ప్రతిరోజూ పక్కనే ఉన్న పాఠశాలలో ప్రార్థన సమయానికి హాస్టల్ విద్యార్థులందరూ వెళ్తారు. శనివారం ఎవరూ వెళ్లకపోవడంతో ఉపాధ్యాయులు హాస్టల్ వద్దకు వెళ్లి పరిశీలించారు. గేటు బయట ఉన్న కొందరు విద్యార్థినులను ప్రశ్నించగా.. మూడ్రోజులుగా అన్నంలో పురుగులు వస్తున్నాయని, ఈ రోజు ఆ అన్నం తిన్న కొందరు వాంతులు చేసుకుంటున్నారని చెప్పారు. అందువల్ల హాస్టల్లోనే ఉండిపోయారన్నారు. దాంతో అస్వస్థతకు గురైన 25 మంది విద్యార్థినులను ఉపాధ్యాయులు తమ కార్లలో స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వారందరికీ చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వనస్థలిపురంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. మంచాల ప్రభుత్వాధికారులు హాస్టల్‌ను సందర్శించారు. హాస్టల్ విద్యార్థినులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. కాగా, విద్యార్థినుల అస్వస్థతకు కలుషిత ఆహారమే కారణం అని, ఇందుకు హాస్టల్ వార్డెనే బాధ్యురాలని, ఆమెపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

చెట్లపై ఉన్న పురుగులే కారణం : వార్డెన్ సరిత

హాస్టల్ విద్యార్థినులు ప్లేట్లో అన్నం పెట్టుకున్న తర్వాత చెట్ల కింద కూర్చొని తింటున్నారని, ఆ చెట్లపై ఉన్న పురుగులు పడటం వల్లే అస్వస్థతకు గురైనట్టు ఇన్‌చార్జి వార్డెన్ సరిత 'నవతెలంగాణ'తో చెప్పారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నామన్నారు.

మాజీ ఎంపీపీ పరామర్శ

మాజీ ఎంపీపీ జయమ్మ హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడారు. ఆహారం వివరాలను విద్యార్థినులు ఆమె దృష్టికి తెచ్చారు. విద్యార్థినులు ఫుడ్‌పాయిజన్‌తో అస్వస్థతకు గురైన ఉన్నతాధికారులు ఎందుకు సందర్శించడం లేదని మాజీ ఎంపీపీ ప్రశ్నించారు.

ఎనిమిది మెడికల్ కాలేజీలకు పాలనా అనుమతులు ప్రభుత్వ జీవో జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటులో భాగంగా మరో ఎనిమిది మెడికల్ కాలేజీలకు ప్రభుత్వం పాలనాపరమైన అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు శనివారం వైద్యారోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కాలేజీల నిర్మాణానికి రూ.1,447 కోట్లు ఖర్చు చేయనున్నది. ఈ నిధులతో నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా కాలేజీలు, ల్యాబులు, సెమినార్ హాళ్లు, అనుబంధ ఆస్పత్రి భవనాలు, హాస్టల్ భవనాల నిర్మాణం, ఇతర వసతులను కల్పించనున్నారు.

వరల్డ్‌కప్ తర్వాత అంతటి ప్రాధాన్యత కలిగిన టోర్నీ ఆసియా కప్. ఏడు సార్లు ఆసియా కప్ విజేతగా నిలిచిన టీమ్ ఇండియా... కాంటినెంటల్ టోర్నీపై తిరుగులేని ముద్ర వేసింది. కానీ 2018 ఆసియా కప్ అనంతరం భారత జట్టు మరో మల్టీ టీమ్ టోర్నీలో విజేతగా నిలువలేదు. ఆధునిక క్రికెట్ అగ్రజట్టుగా కొనసాగు తున్నా.. మల్టీ టీమ్ టోర్నీ టైటిల్ లోటు సుస్పష్టం. స్వదేశంలో ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ వేటకు సిద్ధమవుతున్న టీమ్ ఇండియా.. తొలుత ఆసియా కిరీటం దక్కించుకునేందుకు ఉవ్విళ్లూరుతోంది. మరోవైపు డిఫెండింగ్ చాంపియన్ శ్రీలంక సైతం సొంతగడ్డపై అద్భుతంతో మళ్లీ టైటిల్ పట్టేయాలనే పట్టుదల ప్రదర్శిస్తోంది. ఆసియా కప్ ఫైనల్లో భారత్, శ్రీలంక ఢీ నేడు.

ఆసియా కిరీటం ఎవరిదో?



ప్రేమదాసలో మళ్లీ పంజా విసిరేనా? : విరాట్ కోహ్లి



శ్రీలంక బ్యాటింగ్ వెన్నెముక : కుశాల్ మెండిస్

- ఆసియా కప్ టైటిల్ పోరు నేడు
- రికార్డు ఎనిమిదో టైటిల్ భారత్ గురి
- ఆత్మవిశ్వాసంతో డిఫెండింగ్ చాంప్ శ్రీలంక

మధ్యాహ్నం 3 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

నవతెలంగాణ-కొలంబో

కాంటినెంటల్ కిరీటం వేటకు భారత్, శ్రీలంక అంతిమ సమరానికి సిద్ధమయ్యాయి. రికార్డు స్థాయిలో ఎనిమిదో సారి ఆసియా కప్‌ను సొంతం చేసుకునేందుకు భారత్ ఎదురు చూస్తుండగా, ఏడో టైటిల్‌తో భారత్ సరసన నిలిచేందుకు శ్రీలంక తహతహ లాడుతోంది. ఆర్థిక సంక్షోభం నడుమ గత ఆసియా కప్‌ను గెలుపొందిన శ్రీలంక.. ద్వీప దేశంలో ప్రజలకు ఆనందం అందించింది. ఇప్పుడూ స్వదేశంలోనూ అదే ప్రదర్శన పునరావృతం చేయాలని శనక సేన భావి స్తోంది. కానీ, రోహిత్‌సేన ఆలోచనలు వేరుగా ఉన్నాయి. గత ఐదేండ్లలో తొలి మల్టీ టీమ్ ఈవెంట్ విజయంతో వన్డే వరల్డ్‌కప్ వేటకు సిద్ధ మవ్వాలని భారత్ ప్రణాళిక. బలాబలాల పరంగా భారత్ హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతున్న ప్పటికీ.. డిఫెండింగ్ చాంపియన్ శ్రీలంక అవకాశాలను తేలిగ్గా తీసుకునే పరిస్థితి లేదు.

గట్టిగా కొట్టాలని..!

జట్టుపై ఎన్నో ప్రశ్నలు, అనుమానాలతో ఆసియా కప్‌కు వచ్చిన భారత్.. ఫైనల్ పోరుకు ముందే డ్రెస్సింగ్‌రూమ్‌లో, విమర్శకులలో సానుకూల వాతావరణం తీసుకొచ్చింది. బ్యాటింగ్ లైనప్‌లో ప్రతి బ్యాటర్ ఏదో ఒక మ్యాచ్‌లో ఒక మంచి ఇన్నింగ్స్ ఆడారు. బౌలింగ్ విభాగంలోనూ ఇదే తీరు. కెప్టెన్ రోహిత్ శర్మ శుభ్‌మన్ గిల్‌లు మంచి ఆరంభాలు అందిస్తున్నారు. విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్ పాకిస్థాన్‌పై శతక మోత మోగించగా.. ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యలు గ్రూప్ దశ మ్యాచుల్లోనే సత్తా చాటి ఫామ్‌లోకి వచ్చారు. బౌలింగ్ విభాగంలో జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు కొత్త బంతితో బ్రేక్ అందిస్తున్నారు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ప్రత్యర్థులకు సింహస్వప్నంగా మారాడు. స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా బంతితో ఫర్వాలేదనిపించినా.. బ్యాట్‌తో తనదైన జోరు చూపించాల్సి ఉంది. నేడు శ్రీలంకతో ఆసియా కప్ ఫైనల్లో జడేజా మ్యాజిక్ చేస్తాడేమో చూడాలి.

నమ్మకమే జయం!

నమ్మకమే జయమని డిఫెండింగ్ చాంపి యన్ శ్రీలంక నమ్ముతుంది. అండర్‌డాగ్‌గా బరిలోకి దిగి గత ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఇప్పుడు టైటిల్ ఫేవరేట్ భారత్‌తో ఫైనల్లోనూ అదే నమ్మకంతో బరిలోకి దిగుతోంది. సూపర్ 4 మ్యాచ్‌లో టీమ్ ఇండియాపై ఓ దశలో తిరుగులేని పైచేయి సాధించిన లంకేయులు.. బ్యాటర్ల వైఫల్యంతో వెనక్కి తగ్గారు. టైటిల్ పోరులో అదే స్ఫూర్తితో పోరాడేందుకు శనక గ్యాంగ్ సిద్ధమైంది. నం.3 బ్యాటర్ కుశాల్ మెండిస్ శ్రీలంక బ్యాటింగ్ లైనప్ వెన్నుముక. ఐదు మ్యాచుల్లో అతడు 253 పరుగులు చేశాడు. పాక్‌పై 91, బంగ్లాపై 50, అఫ్గాన్‌పై 92 పరుగులు నమోదు చేశాడు. భారత్‌పై ఓ మంచి ఇన్నింగ్స్‌తో ఆసియా కప్‌ను దిగ్విజయంగా ముగించాలని మెండిస్ భావిస్తున్నాడు. మెండిస్‌కు పెరీరా, నిశాంక, అసలంకలు తోడైతే శ్రీలంక ఫైనల్లో గట్టి పోటీ ఇచ్చేందుకు అవకాశం ఉంది. పేసర్ మతీశ పతిరణ నేడు భారత బ్యాటర్లకు సవాల్ విసిరేందుకు సిద్ధంగా ఉన్నాడు. శనక, డిసిల్వ, వెల్లలాగే, హేమంత, రజితలు సైతం సత్తా చాటేందుకు ఎదురు చూస్తున్నారు.

గాయాల దెబ్బ

ఆసియా కప్ ఫైనల్స్ ముంగిట భారత్, శ్రీలంకకు గాయాల దెబ్బ. టీమ్ ఇండియా స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, శ్రీలంక స్టార్ స్పిన్నర్ మహీశ్ తీక్షణ నేడు టైటిల్ పోరుకు దూరమయ్యారు. తొడ కండరాల నొప్పితోనే బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో ఛేదనకు దిగిన అక్షర్ పటేల్..నేడు ఫైనల్‌కు అందుబాటులో లేడు. దీంతో మరో యువ స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ హుటాహుటిన బెంగళూర్ నుంచి కొలంబో చేరుకున్నాడు. పిచ్, పరిస్థితులను బేరీజు వేసి అనంతరం వాషింగ్టన్ సుందర్‌ను తుది జట్టులోకి తీసుకునే అవకాశం లేకపోలేదు. ఇక ఈ ఏడాది వన్డేల్లో అత్యంత విజయవంతమైన స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, మహీశ్ తీక్షణ. జనవరి నుంచి ఇద్దరూ వన్డేల్లో 31 వికెట్లు పడగొట్టారు. చైనామన్ స్పిన్నర్ ఫైనల్లో భారత్‌కు కీలకం కానుండగా.. స్పిన్‌కు అనుకూలించే పిచ్‌పై మహీశ్ తీక్షణ బెంచ్‌కు పరిమితం కానున్నాడు. దీంతో ఇటు భారత్‌కు, అటు శ్రీలంకకు గాయాల దెబ్బ సమంగా తగిలింది!.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, శార్దుల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, జశ్‌ప్రీత్ బుమ్రా.

శ్రీలంక : కుశాల్ పెరీరా, పథుం నిశాంక, కుశాల్ మెండిస్ (వికెట్ కీపర్), సదీర సమరవిక్రమ, చరిత్ అసలంక, ధనంజయ డిసిల్వ, దసున్ శనక (కెప్టెన్), దునిత్ వెల్లలాగే, దుశాన్ హేమంత, మతీశ పతిరణ, కసున్ రజిత.

వరుణ గండం?!

ఆసియా కప్‌ను వరుణుడు వీడటం లేదు. గ్రూప్ దశ నుంచీ మొదలైన వర్షం ఆటంకం సూపర్ 4 మ్యాచుల్లోనూ కొన సాగింది. చివరగా ఆసియా కప్ ఫైనల్స్‌లోనూ వర్షం ముప్పు పొంచి ఉంది. భారత్, శ్రీలంక టైటిల్ పోరులో ఢీకొట్ట నుండగా..ఆదివారం మ్యాచ్ సమయంలో 60-80 శాతం మేర వర్షం కురిసేందుకు అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు వాతావరణ శాఖ తెలిపింది. రిజర్వ్ డే (సోమవారం) సైతం వాతావరణం ఏమాత్రం ఆశాజనకంగా లేదు. సోమ వారం సైతం సుమారు 80 శాతం వరకు వర్షం కురువ నుందని తెలుస్తుంది. దీంతో ఆటగాళ్లు, అభిమానులు ఓ కన్ను ఆటపై.. మరో కన్ను ఆకాశంపై ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడింది!.

స్పిన్ సవాల్

ఆసియా కప్ ఫైనల్ స్పిన్ వార్‌గా మారింది!. కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియంలో తొమ్మిది రోజుల వ్యవధిలోనే ఆరు మ్యాచులు జరిగాయి. దీంతో పిచ్‌లు ఎంతగానో నెమ్మదించాయి. పేసర్లకు పెద్దగా సహకారం దక్కటం లేదు. కానీ వరుణుడు సైతం ప్రతి మ్యాచ్‌కు రావటంతో.. పిచ్ నుంచి పేసర్లకు కాసింత సహకారం అందింది. ఫైనల్లోనూ ఇదే పరిస్థితి కనిపించనుంది. భారత్, శ్రీలంక సూపర్4 మ్యాచ్‌లో రోహిత్‌సేన పది వికెట్లు స్పిన్నర్లకే కోల్పోయింది. అందులో పార్ట్‌టైమ్ ఆఫ్ స్పిన్నర్ ఏకంగా నాలుగు వికెట్లు పడగొట్టాడు. స్పిన్ వార్‌లో భారత్‌కు కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా ఉండగా.. శ్రీలంకకు ఇప్పుడు యువ మాయగాడు దునిత్ వెల్లలాగే ఒక్కడే ఉన్నాడు. ఆఫ్ స్పిన్నర్ ధనంజయ డిసిల్వ ఆశించిన ప్రభావం చూపించటం లేదు.

పతకాల పంట ఖాయం!

2023 ఆసియా క్రీడలపై పి.టి ఉష



న్యూఢిల్లీ : భారత ట్రాక్ అండ్ ఫీల్డ్ క్వీన్ పరుగుల రాణి పి.టి ఉష. ఆసియా క్రీడల్లో భారత్‌కు చిరస్మరణీయ విజయాలు అందించిన పి.టి ఉష.. కాంటినెంటల్ క్రీడా సంగ్రామంలో తిరుగులేని ప్రదర్శన చేసింది. 1982 న్యూఢిల్లీలో మొదలైన ఉష తుఫాన్.. 1986 హిరోషిమా వరకు కొనసాగింది. 1986 సియోల్ ఆసియా క్రీడల్లో భారత్ ఐదు పసిడి పతకాలు సాధించగా. అందులో నాలుగు స్వర్ణాలు పి.టి ఉష గెలుపొందినవే కావటం విశేషం. ఇక కోచ్‌గానూ ఆసియా క్రీడల్లో ఉషకు మంచి రికార్డుంది. 2014 ఇంచియోన్ ఆసియా క్రీడల్లో ఉష శిష్యులు పతకాలు దక్కించుకున్నారు. తాజాగా భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షురాలిగా మరో పాత్రలో ఆసియా క్రీడలకు సిద్ధమైన పి.టి ఉష.. హాంగ్జౌ ఆసియా క్రీడల్లో పతకాల పంట ఖాయమనే విశ్వాసం వెలుబుచ్చింది. '2023 హాంగ్జౌ ఆసియా క్రీడల్లో భారత పతక అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఆసియా క్రీడల చరిత్రలోనే రికార్డు పతకాలు సాధించేందుకు రంగం సిద్ధమైంది. పలు విభాగాల్లో పసిడి పతకాలే లక్ష్యంగా బరిలోకి దిగుతుంది. ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో సైతం మెడల్స్ గణనీయంగా పెరుగుతాయి. జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రాకు పసిడి ఖాయమని నమ్ముతున్నాను. పాక్ అథ్లెట్ అర్షద్ నుంచి పోటీ ఉన్నప్పటికీ.. నీరజ్‌కు పసిడి లాంఛనమే. కిశోర్ జెనా సైతం మెడల్ రేసులో ఉన్నాడు. ట్రాక్ ఈవెంట్స్‌లో మెన్స్ రిలే జట్టు పసిడి ఫేవరేట్. మహిళల విభాగంలో మారథాన్ ఈవెంట్లో మనకు పతక అవకాశాలు అధికంగా ఉన్నాయి. జంప్ ఈవెంట్స్‌లో శ్రీశంకర్, ప్రవీణ్, అబూబకర్, శాలిని సింగ్, ఆన్సీ సోజన్‌లకు మంచి అవకాశం ఉంది. హార్డిల్స్, షాట్‌పుట్, స్టీపుల్‌ఛేజ్‌లో మనకు పతక విజేతలు ఉన్నారు. ట్రాక్ అండ్ ఫీల్డ్ కాకుండా.. ఇతర విభాగాల్లో భారత్‌కు చాంపియన్లు ఉన్నారు. హాకీలో మెన్స్, ఉమెన్స్ జట్లకు పతకాలు ఖాయం. బ్యాడ్మింటన్‌లో సింధు, లక్ష్యసేన్, ప్రణయ్‌లు ఉన్నారు. వెయిట్‌లిఫ్టింగ్‌లో మీరాబాయి చాను సహా యువ లిఫ్టర్లు ఉన్నారు. సహజంగానే రెజ్లింగ్‌లో మనకు తిరుగు ఉండదు. ఆర్చరీ, వాటర్ స్పోర్ట్స్‌లో ఈసారి నాణ్యమైన అథ్లెట్లు బరిలో నిలిచారు. ఈస్పోర్ట్స్, క్రికెట్, చెస్ క్రీడాంశాలు భారత్ పతకాల సంఖ్యను మరింత పెంచనున్నాయి. ఇక నేను భారత ఒలింపిక్ సంఘం బాధ్యతలు అందుకున్న తర్వాత జరుగుతున్న తొలి మేజర్ టోర్నీ ఇది. ఆసియా క్రీడలకు ఐఓఏ సర్వ సన్నద్ధంగా ఉంది. అథ్లెట్లకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూసుకుంటూ పతక వేటలో దూసుకెళ్లేలా ఐఓఏ జట్టు పని చేస్తోందని' పి.టి ఉష తెలిపింది.



ముగిసిన జిమ్నాస్టిక్స్ పోటీలు

హైదరాబాద్ : ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ పోటీలు ముగిశాయి. శనివారం హైదరాబాద్‌లోని ఏబీ జిమ్నాస్టిక్స్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన పోటీల్లో రాకర్జ్ జిమ్నాస్టిక్స్ అకాడమీ అథ్లెట్లు సత్తా చాటారు. బాలురు, బాలికల విభాగంలో మెడల్స్ స్వీప్ చేసిన జిమ్నాస్ట్‌లను డైరెక్టర్లు డెవిడ్, దీపికలు అభినం దించారు. బాంద్ర ఆనంద్, ఆమర్త్య, సూర్యాంశు, నందన్, విదార్థి, అద్వైత, విదార్థి వర్మ, ఆర్జవ్, సమీక్ష వ్యాస్, సన్నిధి, నవీ సూర్యవంశిలు ఆయా విభాగాల్లో పసిడి పతకాలు దక్కించుకున్నారు. తెలంగాణ జిమ్నా స్టిక్స్ సంఘం కార్యదర్శి సోమేశ్వర్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ప్రశ్నించే పవర్‌ఫుల్ పాత్ర

విరాట్ కర్ణ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందుతున్న న్యూ ఏజ్ పొలిటికల్ థ్రిల్లర్ 'పెదకాపు-1'. ద్వారకా క్రియేషన్స్‌పై మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఈనెల 29న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇందులో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు తనికెళ్ళ భరణి మీడియాతో మాట్లాడుతూ, 'ఇందులో నా పాత్ర సమాజంపై విసిగిపోయిన ఓ మేధావి పాత్ర. స్కూల్ టీచర్‌కి సమాజంపై ఒక అవగాహన ఉంటుంది. నా పాత్ర దర్శకుడి వాయిస్‌ని రిప్రజంట్ చేస్తుంది. ప్రేక్షకుల తరపున ప్రశ్నించే పాత్ర. చాలా అద్భుతమైన వేషం. ఈ మధ్య కాలంలో నేను చేసిన ది బెస్ట్ క్యారెక్టర్ ఇది. ఈ చిత్రంలో దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ట్రాన్స్‌ఫర్మేషన్ చాలా భిన్నంగా ఉంటుంది. విరాట్ కర్ణ కొత్త హీరోగా కాకుండా ఒక పాత్రగా కనిపించి, నన్ను సర్‌ప్రైజ్ చేశాడు. నా 40 ఏళ్ల కెరీర్‌లో అంతర్జాతీయ స్థాయిలో ఒక సినిమా చేయాలనే కోరిక మాత్రం ఉంది' అని తెలిపారు.



తనికెళ్ళ భరణి



నూతనంగా ఎన్నికైన తెలుగు సినీ స్టిల్ ఫోటోగ్రాఫర్ల సంఘం సభ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. గత ఆదివారం నిర్వహించిన ఎన్నికలలో సంఘం అధ్యక్షుడిగా తాత మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా జి. వెంకట్‌రావు, కోశాధికారిగా సతీష్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా బి. కాంతారెడ్డి (శ్రీకాంత్), ఆర్గనైజింగ్ సెక్రటరీగా సురేష్ బాబు ఎన్నికయారు. హైదరాబాద్‌లోని జూబ్లిహిల్స్‌లోని సంఘం కార్యాలయంలో జరిగిన ఈ ప్రమాణ స్వీకార వేడుకకి ముఖ్య అతిథిగా తెలుగు సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.జి.విందా, ఫిల్మ్ ఫెడరేషన్ ట్రెజరర్ సురేష్ హాజరై నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించి, సభ్యులను ఘనంగా సన్మానించారు.

రాజ్యం కోసం పోరాడే ఓ మహిళ కథ



మోనిక రెడ్డి, భాస్కర్‌రెడ్డి

'భీమ్లానాయక్' చిత్రంతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మోనిక రెడ్డి ప్రధాన పాత్రలో సుధా క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం:1గా ఓ లేడీ ఓరియెంటెడ్ చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రం ద్వారా రాకేష్ రెడ్డి యాస దర్శకుడుగా పరిచయం అవుతున్నారు. దీనికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ భాస్కర్ రెడ్డి. శనివారం పూజా కార్యక్రమాలతో ఈ చిత్ర ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన షేడ్స్ స్టూడియో ఫౌండర్ దేవి ప్రసాద్ భలివాడ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. మరో అతిథి అంజిరెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ మోనిక రెడ్డి మాట్లాడుతూ,' ఈ సినిమా నాకు ఎంతో ప్రత్యేకం. స్టోరీ మొత్తం నా మీదే నడిచే లేడీ ఓరియెంటెడ్ సినిమాలో నటించడం చాలా సంతోషంగా ఉంది. నా పాత్రను దర్శకుడు చాలా డిఫరెంట్‌గా డిజైన్ చేశారు' అని తెలిపారు. 'ఇదొక పీరియాడిక్ మైథలాజికల్ ఫిల్మ్. ఒక మహిళ ధైర్య సాహసాలతో రాజ్యం కోసం పోరాడితే ఎలా ఉంటుందో తెలిపే చిత్రమిది' అని దర్శకుడు రాకేష్ రెడ్డి యాస చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, 'ఈ రోజు షూటింగ్ ప్రారంభమై, కంటిన్యూయస్‌గా షెడ్యూల్ జరుగుతుంది. త్వరలో టైటిల్‌తో పాటు మిగతా సాంకేతిక నిపుణుల వివరాలు వెల్లడిస్తాం' అని అన్నారు.

నవచిత్రం

డిఫరెంట్ కాన్సెప్ట్‌తో భ్రమయుగం



మమ్ముట్టి

పాలక్కాడ్ జిల్లా ఒట్టపాలెంలో 'భ్రమయుగం' చిత్రీకరణను శనివారంతో మమ్ముట్టి విజయవంతంగా పూర్తి చేసిన విషయాన్ని నైట్ షిఫ్ట్ స్టూడియోస్ ఎంతో సంతోషంగా పంచుకుంది. ఈ ఏడాది ఆగస్టు 17న ఈ చిత్రంలోని ప్రధాన సన్నివేశాల చిత్రీకరణ ప్రారంభమైంది. కొచ్చి, ఒట్టపాలెంలో భారీ స్థాయిలో చిత్రీకరణ జరిగింది. మిగిలిన షెడ్యూల్ నటులు అర్జున్ అశోకన్, సిద్ధార్థ్ భరతన్, అమల్దా లిజ్‌లతో కొనసాగు తుంది. చిత్రీకరణ అక్టోబర్ మధ్యలో పూర్తవుతుంది. చక్రవర్తి రామచంద్ర, ఎస్.శశికాంత్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఛాయా గ్రాహకుడిగా షెహనాద్ జలాల్, ప్రొడక్షన్ డిజైనర్‌గా జోతిష్ శంకర్, ఎడిటర్‌గా షఫీక్ మహమ్మద్ అలీ, సంగీత దర్శకుడిగా క్రిస్టో జేవియర్, మాటల రచయితగా టిడి రామకృష్ణన్ వ్యవహరిస్తున్నారు. మేకప్ బాధ్యతలు రోనెక్స్ జేవియర్, కాస్ట్యూమ్స్ బాధ్యతలు మెల్వీ జె నిర్వహిస్తున్నారు. హర్రర్-థ్రిల్లర్ జోనర్ చిత్రాలను నిర్మించడానికి ప్రత్యేకంగా స్థాపించిన నిర్మాణ సంస్థ నైట్ షిఫ్ట్ స్టూడియోస్ బ్యానర్‌పై రాహుల్ సదాశివన్ రచన-దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటున్న 'భ్రమయుగం' చిత్రంలో మమ్ముట్టి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. నైట్ షిఫ్ట్ స్టూడియోస్, వైనాట్ స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రారంభంలో మలయాళం, తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

7 భాషల్లో రిలీజ్



ప్రియాంక ఉపేంద్ర

ప్రియాంక ఉపేంద్ర నటిస్తున్న 50వ చిత్రం 'డిటెక్టివ్ తీక్షణ'. ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ వేడుక బెంగళూరులోని ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. పలు భాషల్లో ఈ చిత్ర ట్రైలర్‌ను హీరో ఉపేంద్ర రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'డిటెక్టివ్ పాత్రలను సరిగ్గా మలిచినప్పుడు అవి తెరమీద అద్భుతంగా వస్తాయి. ట్రైలర్‌లో మ్యూజిక్ రోమాంఛితంగా ఉంది. ప్రియాంక 50 చిత్రాలు పూర్తి చేశారు. నేను ఇంకా 46వ చిత్రం దగ్గరే ఉన్నాను. మా వందో చిత్రానికి మేమిద్దరం కలిసి పని చేస్తామని ఆశిస్తున్నాను' అని తెలిపారు. 'ప్రియాంక నా టాలెంట్‌ని గుర్తించి నాకు ఈ అవకాశం ఇచ్చారు. మరో రెండు నెలల్లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తాం' అని దర్శకుడు త్రివిక్రమ్ రఘు చెప్పారు.

నాయిక ప్రియాంక ఉపేంద్ర మాట్లాడుతూ, 'ఈ సినిమా కోసం ఆర్టిస్టులు, టెక్నీషియన్లు ఎంతో కష్టపడి పని చేశారు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ ఫిజికల్‌గా స్ట్రాంగ్‌గా లేకపోయినప్పటికీ మెంటల్‌గా మాత్రం ఎంతో షార్ప్. దర్శకుడు త్రివిక్రమ్ రఘుకు ఎంతో గొప్ప భవిష్యత్తు ఉంది' అని తెలిపారు. పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని కన్నడ, తెలుగు, హిందీ, తమిళ, మలయాళం, బెంగాలీ, ఒరియా ఇలా ఏడు భాషల్లో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

మరిన్ని సినిమా వార్తల కోసం

www.navatelangana.com

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot No. 8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Published At Navatelangana Printers Private Limited, Laxmidas Bhavan, Phase-2, Plot.8&9, Surana X Road, Near Mint Compound, Ida, Charlapally, Medchal-Malkajgiri District-500051, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2015/60815


నవతెలంగాణ
YOUTH N YOUTH
జోష్
11
హైదరాబాద్ ఆదివారం 17 సెప్టెంబర్ 2023



ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్... దీని గురించి పెద్దగా పరిచయం చేయాల్సిన పని లేదు. ఈ రోజుల్లో మనం ఉపయో గించే చాలా ఎలక్ట్రానిక్ పరికరాలు దీని ద్వారానే నడుస్తున్నాయి. మనం ఎక్కడ ఏది బ్రౌజ్ చేసినా అందుకు సంబంధించిన సమాచారం ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ద్వారానే మనకు అందుబాటులోకి వస్తుంది. ఇందులో నూతన ఒరవడి అయిన మెర్లిన్‌కు శ్రీకారం చుట్టారు ప్రత్యూష్ రాయ్. అతని స్నేహితుల కలిసి ప్రారంభించిన ఫోయర్ - మెర్లిన్ అలతి కాలంలో వినియోగదారులను పెంచుకుంది. ఈ మెర్లిన్ పని తీరు గురించి ఈ వారం జోష్...

రాయ్ మాటల్లో చెప్పాలంటే 'బీసీజీలో రాయ్ అనుభవంతో నేర్చుకున్న ఎన్నో పాఠాలు 'మెర్లిన్' ప్రయాణంలో ఉపయోగపడ్డాయి. ఆ అనుభవ పాఠాలు తన ప్రపంచాన్నే మార్చేసి కొత్త ప్రపంచాన్ని పరిచయం చేశాయి.

మెరిసిన మెర్లిన్...



ప్రత్యూష్ రాయ్ ఫోయర్–మెర్లిన్‌కి ఆద్యుడు. ఐఐటీ–కాన్పూర్ సివిల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్. గ్లోబల్ కన్సల్టెన్సీ బీసీజీతో కలిసి పని చేసేవాడు. అందులో భాగంగా ఒక పెద్ద వినియోగదారు ఉత్పత్తుల కంపెనీతో సంప్రదింపులు జరుపుతున్న బృందంలో ఉన్నాడు. అది చాలా పెద్ద ప్రాజెక్టు. అదే సమయంలో అతను కోవిడ్ బారిన పడ్డాడు. కోవిడ్ ప్రభావం ఉన్న సమయం కావడంతో కంపెనీకి నగదు కొరత ఏర్పడింది. దాని వల్ల కంపెనీ ఎదుర్కొనే సమస్యలు ఏ విధంగా ఉంటాయో ప్రత్యక్షంగా చూశాడు. అయినప్పటికీ అతని క్లయింట్ ఉద్యోగులను తొలగించాలని అనుకోలేదు. అయితే వీరి పోటీదారు మాత్రం చాలా మంది ఉద్యోగులను తొలగించాడు. అయితే తర్వాత వారి సంస్థలో కొన్ని వారాల్లోనే నగదు సంక్షోభం సమస్య తీరినప్పటికీ అది అతని మనసులో తీవ్ర ప్రభావం చూపించింది. బీపీజీ అనుభవాలు అతనిలో తీవ్ర అంతర్మథనాన్ని రేకెత్తించాయి. అందరికీ ఉపయోగపడేలా ఏదైనా చేయాలన్న ఆలోచనల నుంచి ఏర్పడిందే మెర్లిన్ ఏఐ.

స్నేహితులతో కలిసి...


ఇతనితో పాటు కాలేజ్ ఫ్రెండ్స్ అయిన సిద్ధార్థ సక్సేనా, సిరిసేందు సర్కార్ లతో కలిసి ఏదైనా తమ సొంతంగా చేయాలనే ఉత్సాహంతో ఉండేవారు. అనేక ఆలోచనల తర్వాత "అందరికీ ఉపయోగపడేలా, వ్యక్తి అవసరానికి అనుగుణంగా శోధిస్తే, దానికి దగ్గరి ఫలితాన్ని అందించేలా ఏదైనా చేయాలని" నిర్ణయానికి వచ్చారు. ఆ ఆలోచనల నుంచి మొదలైన ప్రయాణం 2021లో 'మెర్లిన్' గా ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఇది క్రోమ్‌కు ఎక్స్‌టెన్షన్‌గా, ఒక్క బటన్ క్లిక్‌తో చాట్ జీపీటీగా వినియోగదారుల మన్ననలను పొందుతోంది.



"మెర్లిన్ చాలా సులభమైన ఉత్పత్తి. ఇది అన్ని బ్రౌజర్‌లో పొందుపరచి ఉంటుంది. యూట్యూబ్, జీమెయిల్, లింక్‌డ్ ఇన్, ట్విట్టర్ వంటి రోజువారీ వినియోగాల్లో భాగాలైన సైట్‌లో ఉంటూ, క్లిష్టమైన సమస్యలను పరిష్కరిస్తుంది." అని రాయ్ వివరించాడు.

మెర్లిన్ ఏఐ అంటే ఏమిటి?

మెర్లిన్ అనేది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ చాట్‌బాట్. మనిషి కంప్యూటర్ కన్వర్జేషన్‌ను మనం చాట్‌బాట్ అంటాం. ఉదాహరణకు మనం ఏదైనా యాప్‌లో హెల్ప్ సపోర్ట్ కోసం చాట్ చేసినపుడు మొదట హాయ్ అని పెడతాం. అవతలి నుంచి కూడా మనకు రిప్లై వస్తుంది. కానీ అది మనిషి ఇచ్చే రిప్లయ్ కాదు. కంప్యూటర్ ఆధారిత చాటింగ్. అంటే కేవలం మనం అడిగే ప్రశ్నలకు కంప్యూటర్ సమాధానం ఇస్తుంది. ఈ ఉపయోగించే విధానాన్ని చాట్ బాట్ అంటాం. ఈ ఉపయోగించే విధానాన్ని చాట్ జీపీటీ అంటాం. చాట్ అంటే తెలుసు. మరి జీపీటీ అంటే... జనరేటివ్ ప్రీ ట్రెన్డ్ ట్రాన్స్‌ఫార్మర్. అంటే మనకు కావాల్సిన ఇన్ఫర్మేషన్ ముందుగానే కంప్యూటర్‌లో పొందుపరిచి ఉంటుంది. దీని ద్వారా వర్చువల్ సంభాషణలు కొనసాగించే వీలుంటుంది. మనకు అవసరమైన ఏ సమాచారాన్ని అయినా దీనిలో సెర్చ్ చేసుకోవచ్చు. ఉదాహరణకు ఏదైనా ఒక వస్తువు ఉపయోగం గురించి సెర్చ్ చేస్తే దానిని ఎలా ఉపయోగించాలనే అంశం టెక్స్ట్ రూపంలో డిస్‌ప్లే అవుతుంది. ఏదైనా ఒక పేరుగాంచిన వ్యక్తి గురించి సమాచారం కావాలంటే ఆ వ్యక్తి పూర్తి బయోడేటాను టెక్స్ట్ రూపంలో చూపిస్తుంది. దీనికి ఇంటర్నెట్ సహాయం అవసరం ఉండదు. అంతేకాదు దీనిని 2021 వరకు మాత్రమే అప్‌డేట్ చేసి ఉంచారు. ఆ లోపు జరిగిన సంఘటనలు, వ్యక్తుల వివరాలు, ప్రాజెక్టులు ఇలా ప్రతి అంశం ఇందులో నిక్షిప్తమై ఉంటుంది. ఆ తర్వాత జరిగిన సంఘటనల గురించి అడిగితే సారీ నో ఇన్ఫర్మేషన్ అని చూపిస్తుంది. అయితే దీనిని ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నారు. ఆ ప్రయోగం విజయవంతమైందంటే.. గూగుల్ వెనుకబడిపోతుంది.



గూగుల్ సెర్చ్‌కి చాట్ జీపీటీ మధ్య తేడాలు

మనం ఎవరైనా పేరుగాంచిన వ్యక్తి గురించి లేదా ఒక వస్తువు సమాచారం తెలుసుకోవాలంటే గూగుల్ సెర్చ్‌లో అందుకు సంబంధించిన వందలకొద్ది లింక్‌లు వస్తాయి. ఇందులో అలా ఉండదు. కేవలం మనం సెర్చ్ చేసిన అంశం గురించి ఒకటే సమాధానం మొత్తం టెక్స్ట్ రూపంలో చూపిస్తుంది. ఏదైనా ప్రోగ్రామ్స్ వంటివి కూడా ఇందులో అందుబాటులో ఉంటాయి. అందుకే లాంచ్ చేసిన ఐదు రోజుల్లోనే రికార్డు స్థాయిలో ఉపయోగించారు. దీని వల్ల విద్యార్థులకు అడ్వాంటేజ్, డిస్ అడ్వాంటేజ్ ఉన్నాయి. ఉదాహరణకు మాథ్స్‌కు సంబంధించిన ప్రాబ్లెమ్ ఏదైనా అడిగితే పాయింట్ టు పాయింట్ థియరీ ఉదహరించుకుంటూ వెళుతుంటుంది. దీని వల్ల ఎగ్జామ్స్‌లో మిస్ యూజ్ చేసుకునే అవకాశం ఉంటుంది.

ప్రపంచ వ్యాప్తంగా వినియోగం..

అమెరికా, తూర్పు ఆసియా, యూరోప్‌లతో పాటు ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారులున్నారు. ఫోయర్ – మెర్లిన్‌ను ప్రారంభించిన ఆరు నెలల్లోనే దాదాపు లక్షల్లో వినియోగదారులు 750,000 ఇన్‌స్టాల్‌లలో దూసుకుపోయింది. ఇందులో 85 నుంచి 90 శాతం మంది వినియోగదారుల వారి బ్రౌజర్‌లలో మెర్లిన్‌ను ఎనేబుల్ చేసిన వారేనని పేర్కొన్నారు.

YouTubeకు సంబంధించి 'మెర్లిన్'ను 'యూట్యూబ్ సమ్మరైజర్'గా ఉపయోగించుకుంటున్నారు వినియోగదారులు. ఉదాహరణకు, ఎవరైనా YouTubeలో వీడియోను చూస్తున్నట్లయితే లేదా పోడ్‌క్యాస్ట్ (కంప్యూటర్ లేదా మొబైల్ పరికరానికి సమాచారాన్ని బదిలీ చేయడానికి ఇంటర్నెట్లో అందుబాటులో ఉన్న ఒక అంకం కలిగిన ఆడియో ఫైల్)ని వింటున్న సమయంలో ఆడియో లేదా వీడియో నిడివి ఎక్కువగా ఉంటే, అందులో కంటెంట్ కోల్పోకుండా మెర్లిన్ ద్వారా వినియోగదారులు అందులోని సారాంశాన్ని పొందవచ్చు. అంటే వీడియోను పూర్తిగా చూడనవసరం లేకుండానే దానిలోని ముఖ్యమైన సెగ్మెంట్ల గురించి 'మెర్లిన్' చెబుతుంది. పర్సనలైజ్డ్ ప్రాంప్ట్ విషయంలోనూ 'మెర్లిన్' ఉపయోగపడుతుంది.

'మెర్లిన్ సక్సెస్‌కు కారణం దానిపై యూజర్లకు కుదిరిన నమ్మకమే'. "వాస్తవానికి, మా దృష్టి డెవలపర్‌లపై చాలా లోతుగా ఉంది, కానీ ప్రజలు మా ఉత్పత్తిని చాలా ఆసక్తికరమైన మార్గాల్లో ఉపయోగిస్తున్నారని మేం గ్రహించాం – మార్కెటర్లు మెర్లిన్‌ను కేవలం కమాండ్ బార్ ఇంటర్‌ఫేస్‌గా ఉన్నప్పటి నుండి ఉపయోగిస్తున్నారు" అని రాయ్ గుర్తు చేసుకున్నారు.

ఈ సక్సెస్‌తో వాళ్ళు ఆగిపోవాలనుకోవడం లేదు. ఇందులో ఇంకొన్ని సబ్ ఫీచర్లు తీసుకురావాలని కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఈ సంస్థ బెంగళూరు కేంద్రంగా పనిచేస్తోంది.

ప్రేమ మేఘం



ఒక మేఘంలా తాను నాపై
ప్రేమ వర్షాన్ని కురిపించినపుడు
నా పెదవంచుల తేనె చిగురు పూస్తుంది

నా గుండెకు దగ్గరగా చేరినపుడు
తన శ్వాసా రవళి చెవిని తాకుతుంటే
కొమ్మల్లో రక్తం నింపుకున్న గులాబీలా
హృదయం వికసిస్తుంది

నల్లని దెయ్యం లాంటి చీకటిలో
ఆమని లా విరబూసిన తన చూపులు
తీయని రాగాలు మోసుకొచ్చి
శ్వాసలో ఏకమైపోతాయి

ప్రతీ క్షణం నన్ను చీల్చి చెండాడే ఈ లోకం
నా దరికి రాదాక్షణం
మరో లోకం లో మమ్మల్ని ఒంటరిని చేస్తుంది
దారి తప్పుతూ తీరం వెతుక్కుంటాం ఆ క్షణం

- పి.సురేంద్ర, 9346704966

చెదరని గురుతులు



దినకరుడి కాళ్ళకి
నా కళ్ళనతికించుకుని మరీ
వెతుకుతాను నీ జాడ కోసం

నిశి రాత్రిలో
మిణుకు మిణుకు మిణుగురులు
తళుకు తళుకు చుక్కలు
తోడు నడుస్తాయి నా బాధ చూడలేక
అప్పుడప్పుడూ....
పున్నమి వెన్నెల నా చేతిలో
లాంతరై దారి చూపుతుంది

ఏ పొన్నపూలో వాసనలొదిలి
మనం ఏకాంతంగా కలుసుకునే చోట
నీవున్నవనే జాడ తెలుప చూస్తాయి
ఆ వాసనల దారం అంచుల పట్టుక
నేనొస్తుంటే
అకస్మాత్తుగా ఓ పాడు గాలి
దాన్ని మాయం చేసి
నన్ను దిక్కులేని దాన్ని చేస్తుంది సఖుడా...

అలసిపోయి
కొండ కొసల కూచుండి
దీర్ఘాలోచనలో ఉంటున్నపుడు
అక్కడే... అక్కడే...
మనం ఒకరి పాదాలతో
ఒకరం చేసుకున్న బాసలు గురుతోచ్చి
ఒళ్లు జలదరిస్తుంది

దూప చేసి కాసింత గొంతు
తడుపుదామని
గబగబా కిందకి దిగి
ఏటి ఒడ్డుకు చేరుతాన
ఇరువురమే కమలాల మధ్య
దోబూచులాడుకున్న
జ్ఞాపకమొకటి గురుతొచ్చేసరికి
దాహం మరింత పెరిగి
గొంతెండి పోతుంది

నీ జ్ఞాపకాల వడగాలి
నా ఒంటిలో రాజేసిన వేడికి
నా నోటిలో
లాలాజలం కూడా ఆవిరైపోతుంది

ఎటూ పాలుపోకా...
నీ జ్ఞాపకాల నుండి తప్పించుకోడానికి
ఓ కూని రాగం తీద్దామని గొంతెత్తితే
చివరికి నీతో కలిసి పాడుకున్న
ప్రణయ విరహ రాగమొకటి గురుతొచ్చి
గొంతు పెగలక
మౌన రాగమే నా తోడు నడుస్తుంది...

- దిలీప్.వి, 8464030808

దిగాలు



మనం బాటసారులమై
మన పనిమీద మనం నడిచెల్లిపోతుంటే
తెల్లబట్టగప్పుకొని సెండుపూల పరుపుపై
శవాన్ని నల్గురు మోసుకొస్తుంటే
ఓ కన్నీటి చుక్క రాల్చకపోతే
అప్పటికప్పుడే మనలో మనం శవమైనట్లే.

ఊరిలో చివరి గుడిసె కాలిపోతే
కొంగు అడ్డం పెట్టుకోకుండా
బాహాటంగా ఏడుస్తున్న ఆ అమ్మ దుఃఖానికి
నేను కూడా కారణమే కదా అనీ
తననీ తాను నిందితుడిగా ప్రకటించుకోనోడు
మనిషిగా ఎప్పటికీ మనిషి కాలేడు.

నువ్వు మూడు పూటల బువ్వతిని
మెతుకుల కోసం చేసే పోరులో
నీ పిడికిలొక్కటి లేయకపోతే
ఈ సమాజమంత గుర్తుపెట్టుకునే
ఉద్యమ ద్రోహివి నువ్వే.


రాత్రి కురిసిన వాన వరదగా మారి
ఊరు ఊరంత పీకలోతు మునిగిపోతే
నీవు దాసుకున్న బియ్యం గింజలను
ఓ మూటగట్టి శరణార్థుల శిబిరానికి
తీసుకెళ్లకపోతే
ఆ వరద నీటిలో మునిగిపోయే
రేపటి పక్షివి నువ్వే ఐతావు.

నడిరోడ్డు మీద
ప్రాణం గిలగిల కొట్టుకుంటుంటే
దోసిట్లో నీళ్ళుదెచ్చి నోట్లో పోయకుండా
రక్తం మరకలు బట్టలకు అంటుతాయని
చూస్తూ ఉండిపోయిన
మనిషిని మనిషిగా పిలవకూడదు.

అన్యాలమని తెలిసి కూడా
వందమందిలో నీ నోరు
బాధితుడి వైపు పెగలకపోతే
నీలోని గడ్డకట్టుకపోయిన పిరికితనం
ఒకనాడు పదిమంది చూస్తుండగా
నిన్ను కాల్చుక తింటది చూడు..

ఆపతొచ్చినప్పుడు
మనిషి గొప్ప మనిషిగా మారాలి
సమయం వచ్చినప్పుడు
మరొక మనిషిలోకి మనం జొరబడి
మానవత్వపు దన్నెడగట్టి
నీ దిగాలుతనాన్ని ఆరేసుకోవాలి.

- అవనిశ్రీ, 9985419424



మార్గదర్శకులు

జ్ఞాన ప్రధాత గురువు
విజ్ఞాన విధాత గురువు
గురువు లేని విద్య
గుర్తింపు లేని విద్య

సూచనలిస్తూ సన్మార్గం నడిపించే
ఒడవని విజ్ఞాన సూత్రదారి

ప్రశ్నకు జవాబులు ఇస్తూ
కాటిన్యాన్ని సులభతరం చేస్తూ
కొండ గుర్తులను అపాదించి
మెదడుకు మేత వేసే మ్యాతరి

అమ్మ నాన్నలు జన్మ కర్తలు
గురువు భవిష్యత్తు కర్త
సూక్ష్మ నుంచి మోక్షాన్ని ప్రసాదిస్తాడు
సోపాను క్రమ విద్యకు
గట్టి పునాది నిర్మిస్తాడు
కర్త కర్మ క్రియలకు మార్గదర్శి

- ఆర్కల రాజేష్, 9177909700

అలా

నవ్వునెత్తుకొని
కనిపిస్తాం కానీ
లోలోపల పగిలిపోయిన నదులు
చాలా ఉంటాయి.
వొదులు వొదులు బట్టలతో
బయటపడుతాం కానీ
లోపల బిగుసుగా
బరువుగా ముడేసుకొనే జీవిస్తాం.

కుండలు మోయాలి
జొన్నలు మోయాలి
మందు బస్తలు
నారు కట్టలు
నాలుగు గుండెల్ని
నలభై దుఃఖపు కుండల్ని
మోయాలి
ఒళ్ళు పూనమైనా
బతుకు
తాకుడు రాళ్ళ గాయాలైనా
సన్నని చీకటిలో
ఊపిరి దారి వెతకాలి.

వెనకొక ఆశ చిగురిస్తూ
ముందొక చీరికల భూమి కనిపిస్తూ
బురదలో నడుస్తూన్నట్లు
జీవితాన్ని వ్యవసాయం చేసే
రైతులు భలే ఉంటారయ్య!.



ఈ బరువైన గాలి
తేలికెలా అవ్వాలి
చినుకుపిట్టలు
నా గుండెపొలం మడిలో
రేపు వాలుతాయి కదా?.

- పేర్ల రాము